Rni Title Code No. TELTEL02115

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

సంపుటి : 1 సంచిక : 152 మేడ్చల్ మల్కాజ్‌గిరి 23 జూన్ 2023 శుక్రవారం పేజీలు : 4

### నివురుకప్పిన నిప్పులా చురాచాంద్‌పూర్.. సంపూర్ణ కర్ఫ్యూ

ఇంఫాల్: అల్లర్లతో అట్టుడికిన మణిపూర్‌లోని చురాచాంద్‌పూర్‌లో పరిస్థితి నివురుకప్పిన నిప్పులా ఉండటం, ఏ క్షణంలోనైనా మరిన్ని అల్లర్లకు అవకాశం ఉందనే సమాచారంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. చురాచాంద్‌పూర్‌లో సంపూర్ణ కర్ఫ్యూ విధిస్తున్నట్టు జిల్లా యంత్రాగం ప్రకటించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ సంపూర్ణ పబ్లిక్ కర్ఫ్యూ అమల్లో ఉంటుందని ఆదేశాలు జారీ చేసింది. చురాచాంద్‌పూర్ జిల్లా రెవెన్యూ పరిధిలో, ముఖ్యంగా కాంగ్వాల్, తయిబాంగ్, చురాచాంద్‌పూర్ సబ్ డివిజన్లలో కఠిన ఆంక్షలు అమల్లోకి తెచ్చింది. చురాచాంద్‌పూర్ జిల్లా రెవెన్యూ పరిధిలోని ఆస్తులు, ప్రాణాలకు ముప్పు ఉందని, శాంతికి విఘాతం కలిగే అవకాశం ఉందని సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ నుంచి సమాచారం అందిందని, శాంతి, ప్రజాభద్రతకు ముప్పుకలిగించే చర్యలను తక్షణం నిరోధించాలని ఆదేశించారని ఆ ప్రకటన పేర్కొంది.

# మోడీకి షాకేనా!?

## బిజెపికి వ్యతిరేకంగా 'దండు' కట్టిన ప్రతిపక్షాలు

## నితీష్ కుమార్ నేతృత్వంలో నేడే భేటీ!



ఈనెల 23వ తేదీన బీహార్ రాజధాని పాట్నాలో ప్రతిపక్షాల కీలక భేటీ జరగబోతోంది. ఈ భేటీలో పాల్గొనేందుకు 15 పార్టీల అధినేతలు మాటిచ్చారు. పార్టీల నుండి ప్రతినిధులను పంపటం కాకుండా డైరెక్టుగా తామే పాల్గొనబోతున్నట్లు పార్టీల అధినేతలు బీహార్ ముఖ్యమంత్రి జేడీయు అధినేత నితీష్ కుమార్ కు స్పష్టంగా చెప్పారు. ప్రతినిదులను కాకుండా స్వయంగా అధినేతలే హాజరుకావాలన్నది నితీష్ పెట్టిన నిబంధన. అందుకు 20 పార్టీలు అంగీకరించాయి. అయితే తాజా సమాచారం ప్రకారం 15 పార్టీల అధినేతలు అంటే మల్లికార్జున ఖర్గే రాహుల్ గాంధీతో పాటు మమతా బెనర్జీ శరద్ పవార్ అఖిలేష్ యాదవ్ అరవింద్ కేజ్రీవాల్ లాంటి వాళ్ళు నితీష్ తో మాట్లాడి చెప్పారు. వీళ్ళంతా కూడా 22 సాయంత్రానికే పాట్నాకు చేరుకోబోతున్నారు. వీళ్ళ బస వసతిని నితీష్ దగ్గరుండి చూసుకుంటున్నారు. ఎందుకంటే రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు పాట్నా ప్రతిపక్షాల సమావేశం మొదటి మెట్టవుతుంది. ఇక్కడ జరిగే చర్చలు కనుక మంచి వాతావరణంలో జరిగితే భవిష్యత్తులో మరిన్ని చర్చలు జరిగేందుకు నాందవుతుంది. అలాగే ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంది. మొదటి అడుగు వేయటం పడటమే కీలకమని అందరికీ తెలిసిందే. మొదటి అడుగు గనుక సరిగ్గా పడితే తర్వాత అడుగులు దానంతటి అవే పడతాయి. ఇపుడు నితీష్ చేస్తున్న ప్రయత్నాలు కూడా ఇందులో భాగమే. 23వ తేదీ ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సమావేశం జరగబోతోంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం నితీష్ ఖర్గే కేజ్రీవాల్ మాట్లాడుతారు. వీళ్ళ ప్రసంగాలపైన మిగిలిన వాళ్ళు తమ అభిప్రాయాలను చెబుతారు. ప్రతిపక్షాల ఐక్యత అన్నది రాజస్థాన్ ఛత్తీస్ ఘడ్ మధ్యప్రదేశ్ ఎన్నికల్లోనే బయటపడుతుంది. ఎందుకంటే పై రాష్ట్రాల్లో కాంగ్రెస్ కు తప్ప ఇతర పార్టీలకు చెప్పుకోదగ్గ బలంలేదు. అయితే ఎంతో కొంత ఓటింగ్ ఉంటే ఉండచ్చు. అందుకనే బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ కు మద్దతుగా ప్రతిపక్షాలన్నీ ఏకమై పోరాటం చేస్తే ఫలితం ఎలాగుంటుందో చూడాలి. అందుకనే 23 మీటింగ్ చాలా కీలకంగా మారింది.



## పటాన్‌చెరులో రూ.200 కోట్లతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్: మంత్రి హరీష్‌రావు

సంగారెడ్డి: పరిపాలన విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఆచరిస్తుంటే, దేశం అనుసరిస్తున్నదని మంత్రి హరీష్‌రావు అన్నారు. పటాన్‌చెరులో జరిగిన సీఎం కేసీఆర్ సభలో ఆయన మాట్లాడారు. దాదాపు రూ. 200 కోట్ల ఖర్చుతో పటాన్‌చెరులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నామని మంత్రి వెల్లడించారు. దాంతో గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులకు పోవాల్సిన అవసరం తప్పుతుందన్నారు. వచ్చే ఏడాదిలోగా ఆస్పత్రి నిర్మాణం చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. పటాన్ చెరులో గల్లీగల్లీ తిరిగిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్‌కు 56 ఇంచుల ఛాతీ లేదుగానీ, ఎక్కడ ఎవరితో ఎలా వ్యవహరించాలో తెలిసిన నాయకుడని కొనియాడారు. కేసీఆర్ పాలనలో తెలంగాణకు అవార్డుల పంట పండిందని చెప్పారు. అన్ని విభాగాల్లో మన రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారన్నారు. నాడు కాంగ్రెస్ హయాంలో పటాన్ చెరులోని పరిశ్రమల్లో పవర్ హాలిడేలు ఉండేవని, తెలంగాణ వచ్చిన తర్వాత కరెంట్ కోతలు లేవని తెలిపారు.

పదేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎందుకు కరెంట్ లేదని మంత్రి ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఇస్తామని మాట ఇచ్చి హామీని నెరవేర్చారన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలతో 4 లక్షల ఎకరాలకు నీరు వస్తుందన్నారు. NIMZ ప్రాజెక్టును త్వరలోనే పూర్తిచేసి జిల్లా యువతకు ఉపాధి కలిస్తామని చెప్పారు. సీఎం కేసీఆర్ చొరవతో 70 శాతం డెలివరీలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరుగుతున్నాయని పేర్కొన్నారు. సంగారెడ్డిలో 81 శాతం డెలివరీలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవుతున్నాయని చెప్పారు.



## అమరులను పూజిస్తాం.. అవమానించే సంస్కృతి మాది కాదు : ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ : తెలంగాణ అమరవీరులను అవమానించే సంస్కృతి మాది కాదు.. పూజించే సంస్కృతి మాది అని భారత్ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్‌లో భారత జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాహిత్య సభలో కవిత పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ చరిత్రలో ఇవాళ సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు అని కవిత అన్నారు. ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించుకుంటున్నామని చెప్పారు. ఇవాళ కొన్ని పత్రికలు సమైక్య రాష్ట్రంలో అవలంభించిన విధానాలనే నేడు పాటిస్తున్నాయని మండిపడ్డారు. అమరులను తప్పకుండా గౌరవించుకుంటామన్నారు. మన రాష్ట్రం గొప్ప రాష్ట్రం. మనసున్న రాష్ట్రం అని పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్న పత్రికల మనసు మారాలని కోరుకుంటున్నట్టు కవిత తెలిపారు. ప్రతి క్షణం ప్రతి రోజు విషం చిమ్ముతునే ఉన్నాయని ధ్వజమెత్తారు. కొన్ని పత్రికలు ఇక్కడ జ్యోతులు కావు అని కవిత విమర్శించారు. తెలంగాణ సాహిత్యం మీద గంభీరమైన చర్చ జరగాలన్న ఉద్దేశంతో తెలంగాణ సాహిత్య సభలు ఏర్పాటు చేయడం జరిగిందని కవిత తెలిపారు. పిల్లల్లో భాష మీద మక్కువ పెరగాలి. బాల సాహిత్యం ప్రచురణ చేసి స్కూల్ లైబ్రరీలో అందించే ప్రయత్నం చేస్తామన్నారు. తెలంగాణ చరిత్రను.. భారతదేశ వ్యాప్తంగా తెలియజేస్తాం. తెలంగాణలో బౌద్ధం, జైనం మీద బుక్స్ తీసుకువస్తామన్నారు. పాఠశాలల్లో పిల్లలకు సాహిత్య మీద పట్టు కోసం ప్రత్యేకంగా కార్యక్రమం తీసుకువస్తామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు.

## ప్రపంచంలోనే ఎక్కడాలేని విధంగా టీఎస్ ఐపాస్‌ను తీసుకువచ్చాం : సీఎం కేసీఆర్



ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా టీఎస్ ఐపాస్‌ను తీసుకువచ్చామని సీఎం కేసీఆర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కొండకల్‌లో మేథా రైల్వేకోచ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మేథా ఫ్యామిలీ మెంబర్స్‌కు శుభాకాంక్షలు. రైల్వే మ్యానుఫ్యాక్చర్ చేస్తారంటే ఊహించలేదు. విడివిడి భాగాలను ఎంత స్కిల్‌తో చేస్తున్నారో కశ్యప్‌రెడ్డి స్వయంగా చూపించారు. కశ్యప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మేథా కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. నిజంగా గర్వపడుతున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడమే కాదు. గతంలో ఉండే తెలంగాణలో ఒక వెలితి ఉండేది. తెలంగాణ బిడ్డలే ఈ రోజు దేశానికి, ప్రపంచానికి అవసరమైన రైళ్లు తయారుచేసే అద్భుతమైన ప్రాజెక్టును, రూ. 2500కోట్ల పెట్టుబడితో ఫేజ్-1ను పూర్తి చేసి, మ్యానుఫ్యాక్చరింగ్ పూర్తి చేసి ఈ రోజు నాతో ప్రారంభింపజేసుకున్నారు. ఈ ఫ్యాక్టరీ ఇంకా ముందుకెళ్లారు. హైదరాబాద్‌లో ఫార్మా, ఫౌల్ట్రీ ఇండస్ట్రీ బాగా పెరిగింది. జీనోమ్‌వ్యాలీలో వ్యాక్సిన్లు ఉత్పత్తి చేసి దాదాపు మూడింట ఒకటో వంతు ప్రపంచానికి సరఫరా చేస్తున్నాం. ఎక్కడ అభ్యుదయ పథంలో, ప్రగతి పథంలో గుభాళించాలన్న.. బ్రహ్మాండంగా రావాలన్న దానికి సంబంధించి ఎకో బిల్డ్ కావాలి. ఈ ఎకోలో భాగంగానే కఠినమైన నిర్ణయం తీసుకొని ప్రపంచంలోనే ఎక్కడాలేని విధంగా టీఎస్ ఐపాస్‌ను తీసుకువచ్చాం. టీ ఐపాస్ తీసుకువచ్చినప్పుడు నేను శ్రమపడ్డ.

తెలంగాణ ఏర్పడ్డ కొత్తలో బిజినెస్ మీటింగ్‌లో పాల్గొన్న సందర్భంలో చాలా గర్వంగా చెప్పేవాడిని. ప్రపంచంలో భారతదేశంతో పాటు చాలా చోట్ల సింగిల్‌విండోలున్నాయి. రియల్ సింగిల్ విండో విధానంతో లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. ఫార్స్, బోగస్ ఎంఓయూలు కాకుండా రియల్ స్పిరిట్‌లో చేస్తున్నాం. ఎంత కఠిన చట్టం తీసుకువచ్చామంటే.. 15రోజుల్లో అనుమతి ఇచ్చి క్లారిటీ ఇవ్వకపోతే ప్రాజెక్ట్ సాంక్షన్డ్ అని చెప్పినం.

ఏ ఆఫీసర్ టేబుల్‌పై ఫైల్ ఆగినా రోజుకు రూ. 1000 జరిమానా విధించేలా నిబంధనలు రూపొందించాం. ఇలాంటి చర్యలతో పారిశ్రామిక ప్రగతి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పెరుగుతున్నది. ఇవాళ నిజంగా ఆనందంగా ఉంది. వరంగల్ ముద్దుబిడ్డలు కశ్యప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి భారీ ప్రాజెక్టును తీసుకువచ్చి వందల మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఇంత గొప్ప ప్రాజెక్టు చేపట్టడమే కాదు.. పూర్తి రైలును



తయారు చేసేందుకు ముంబయి నుంచి మోనో రైలు తయారీకి ఆర్డర్ రావడం గొప్ప విషయం. భవిష్యత్‌లో పూర్తిస్థాయిలో రైలు తయారై పోయేలా ప్రణాళికలు రచిస్తున్నామని చెబుతున్నారు.

దేశంతో పాటు విదేశాలకు సైతం ఎగుమతి స్థాయికి ఎదుగుతున్నామని చెప్పడం అభినందనీయం. 24 గంటలు ఏ సమస్య వచ్చినా పరిష్కారించేందుకు సిద్ధంగా ఉన్నాం. పరిశ్రమ అభివృద్ధికి సంపూర్ణ సహకారం, సహాయం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది' అన్నారు.

# సంపాదకీయం

## షర్మిళ 'రాజన్న రాజ్యాన్ని' లైట్ తీసుకున్నట్లేనా?

అనేక పరిణామాల అనంతరం తెలంగాణ లో "వైఎస్సార్ తెలంగాణ పార్టీ" ని స్థాపించిన షర్మిళ... తాజాగా కాంగ్రెస్ పార్టీవైపు చూస్తున్నారనే కథనాలొస్తున్న సంగతి తెలిసిందే. దీంతో... "రాజన్న రాజ్యం" పరిస్థితి ఏమిటనే చర్చ తెరపైకి వచ్చింది. తెలంగాణ లో పార్టీ పెట్టిన అనంతరం వైఎస్ షర్మిళ మూడు వేల కిలోమీటర్ల కు పైగా పాదయాత్ర చేశారు. ఈ సమయం లో కేసీఆర్ ని గద్దెదించడానికి విపక్షాలన్నీ ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. అయితే తాజాగా ఆమె మనసు కాంగ్రెస్ పార్టీవైపు మళ్లిందని గతకొన్ని రోజులుగా కథనాలొస్తున్నాయి. ఈ కథనాలకు బలం చేకూర్చేలా ఆమె కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ని కలిశారు. ఈ సందర్భంలో తాజాగా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మాజీ ఎంపీ రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా షర్మిల శుభాకాంక్షలు కూడా తెలిపిన సంగతి తెలిసిందే. అయితే శుభాకాంక్షలు చెప్పడం కంటే.. ఆ చెప్పిన విధానాన్ని పరిశీలించిన విశ్లేషకులు.. ఆమె కాంగ్రెస్ తో చేతులు కలిపేందుకు పూర్తి సంసిద్ధతతో ఉన్నారని అంటున్నారు! "రాహుల్ గాంధీ గారు.. మీకు సంతోషకరమైన అద్భుతమైన పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు మీ పట్టుదల సహనంతో ప్రజలకు స్ఫూర్తినిస్తూ.. మీ హృదయపూర్వక ప్రయత్నాల ద్వారా వాళ్లకు సేవ చేస్తూ ఉండండి. గొప్ప ఆరోగ్యం ఆనందంతో సమృద్ధిగా మీరు విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అంటూ షర్మిళ చెప్పిన శుభాకాంక్షలే ఇందుకు నిదర్శనమని చెబుతున్నారు. అయితే ఈ మేరకు ఇప్పటికే సోనియా గాంధీ డీకే శివకుమార్ లతో షర్మిళ చర్చించినట్లు కథనాలొస్తున్నాయి. అయితే ఈ విషయం లో... కాంగ్రెస్ పార్టీతో పొత్తు కోసం షర్మిళ ప్రయత్నిస్తుండగా... షర్మిళ పార్టీని తమ లో విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పెద్దలు భావిస్తున్నారంట! ప్రస్తుతం ఈ రెండు అంశాల చుట్టూనే "కాంగ్రెస్ – వైఎస్సార్ టీపీ" ల మధ్య చర్చలు జరుగుతున్నాయని అంటున్నారు. ఆ పార్టీలో షర్మిళ తప్ప మరో పేరున్న నేత కూడా లేని సమయంలో... ఇంతోటి దానికి పొత్తు కంటే.. విలీనమే సరైన చర్య అని కాంగ్రెస్ నేతలు ప్రతిపాదిస్తున్నట్లు సమాచారం. అయితే పొత్తు పెట్టుకున్నా.. విలీనం చేసినా.. వైఎస్సార్టీపీ నుంచి పోటీ చేసేది మాత్రం షర్మిళ ఒక్కరే అని అంటున్నారు. ఖమ్మం లోని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి తెలంగాణ రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించాలని షర్మిళ ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయం లో ఇప్పటికే ఆమె పలుమార్లు స్పష్టత ఇచ్చారు కూడా. అయితే పోటీ సంగతి కాసేపు పక్కనపెడితే... పొత్తు – విలీనం విషయాల్లో ఈ నెల 30లోపు క్లారిటీ రావొచ్చని తెలుస్తోంది. దీంతో... మరి షర్మిళ చెప్పిన "రాజన్న రాజ్యం" టాపిక్ ఏమైంది? అనే ప్రశ్న ఆన్ లైన్ వేదికగా మొదలైపోయింది. అయితే... తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చివరి శ్వాస వరకు కాంగ్రెస్ వాది కాబట్టి... తాను కాంగ్రెస్ లో చేరడం ద్వారా మరింత తొందరగా ఈ కల సాకారం అవుతుందనేది షర్మిళ సమాధానం అవ్వొచ్చు అనేది పరిశీలకుల సమాధానం!

# జ్వరం గుప్పిట్లో జనం



నిర్మల్ : నిన్నటి వరకు వర్షాలు, వరదలతో ఉక్కిరిబిక్కిరైన జిల్లా జనం ప్రస్తుతం వైరల్ జ్వరాలతో తల్లడిల్లుతున్నారు. గత కొద్దిరోజుల నుంచి జిల్లాలోని అనేక గ్రామాల్లో దగ్గు, జలుబులు తీవ్రరూపం దాల్చడమే కాకుండా చాలా మంది జ్వరాల బారిన పడుతున్నారు. అధికారులు వైరల్ ఫీవర్‌లుగా అధికారికంగా పేర్కొంటున్నప్పటికీ లక్షణాలు మాత్రం మలేరియా, టైఫాయిడ్‌లను పోలినట్లుగానే ఉంటున్నాయి. ముఖ్యంగా కుభీ ర్, తానూర్, లోకేశ్వరం, మామడ, సారంగాపూర్, లక్ష్మణచాంద తదితర మండలాల్లో జ్వరాలు జనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. జ్వరాల తీవ్రత పెరుగుతుండడంతో వైద్య,ఆరోగ్యశాఖ అప్రమత్తమై ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా 516 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసింది. ఈ శిబిరాల ద్వారా నిర్వహించిన పరీక్షల్లో 2441 మంది వైరల్ జ్వరాల బారిన పడినట్లు నిర్ధారించారు. దీంతో పాటు 813 మంది డయేరియాతో అస్వస్థతకు గురైనట్లు పేర్కొంటున్నారు. వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నప్పటికి పారిశుధ్య సమస్య కారణంగా వైరల్ జ్వరాలు విభృంభిస్తున్నాయంటున్నారు. వాతావరణంలో వేడితీవ్రత తగ్గకపోవడం అలాగే వర్షాల కారణంగా నీరు నిలిచి ఉంటున్నందున ఈగలు, దోమలు వృద్ధి చెందిన వైరల్ జ్వరాలతో పాటు డయేరియా లాంటి రోగాలు విస్తరిస్తున్నాయంటున్నారు. అలాగే జ్వరాల

కు తోడుగా దగ్గు, జలుబు కూడా సాధారణ ప్రజానీకాన్ని సతమతం చేస్తోంది. గత 20 రోజుల నుంచి ఓ వైపు జ్వరాలు, మరోవైపు డయేరియా, దగ్గు, జలుబు లాంటివి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుండడంతో వారంతా ఆసుపత్రుల భాటపడుతున్నారు. జిల్లాలోని 17 పీహెచ్‌సీలతో పాటు ఇక్కడి ప్రధాన జిల్లా ఆసుపత్రికి జ్వర బాధితులు క్యూ కడుతున్నారు. అయితే జ్వర తీవ్రత తగ్గకపోవడంతో చాలా మంది ప్రైవేటు ఆసుపత్రుల బాటపడుతున్నారు. జ్వర పీడితులతో జిల్లా కేంద్రంతో పాటు బైంసా, ఖానాపూర్‌లలోని ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగ్ హోంలు కిటకిటలాడుతున్నాయి. నెలలో 2441మందికి జ్వరాల గుర్తింపుకాగా గత నెల రోజుల నుంచి వైద్య, ఆరోగ్యశాఖ జిల్లావ్యాప్తంగా 541 వైద్యశిబిరాలను నిర్వహించింది. ఈ శిబిరాల ద్వారా సేకరించిన రక్త నమూనాలను విశ్లేషించి 2441 మంది వైరల్ జ్వరాల బారిన పడినట్లు నిర్ధారించింది. అయితే వైద్య,ఆరోగ్యశాఖ నిర్దేశిత లక్ష్యం మేరకు రక్త పరీక్షల నమూనా శిబిరాలను సైతం చేపట్టింది. దీని కారణంగా జిల్లాలో మరింత మంది వైరల్ జ్వరాలతో సతమతమవుతున్నట్లు ఆ శాఖ స్పష్టం చేస్తోంది. అయితే వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్న లెక్కలకు, వాస్తవ పరిస్థితులకు పొంతన లేదన్న విమర్శలు సైతం ఉన్నాయి. ప్రస్తుతం జిల్లాకేంద్రంలోని చాలా ప్రైవేటు ఆసుపత్రులు జ్వర బాధితులతో కిటకిటలాడుతున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆశిం చిన మేరకు చికిత్సలు అందించడం లేదన్న ఆరోపణల నేపథ్యంలో జ్వర పీడితులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారంటున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల వద్ద క్యూఇదిలా ఉండగా జ్వరాల తీవ్రత తగ్గకపోతుండడంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలే కాకుండా పట్టణ వాసులు సైతం ప్రైవేటు ఆసుపత్రుల బాట పడుతున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రులు జ్వర పీడితులతో కిటకిటలాడుతున్నాయి. అయితే ప్రైవేటు ఆసుపత్రుల ల్యాబోరేటరీల్లో మాత్రం టైఫాయిడ్, మలేరియాలు కూడా నిర్ధారణ అవుతున్నట్లు చెబుతున్నారు. ఈ లెక్కలను మాత్రం వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు ?ధృవీకరించడం లేదు. ఇప్పటి వరకు 24,416 మంది ఔట్‌పేషంట్‌లకు రక్తపరీక్షలను నిర్వహించామని, ఇందులో ఏ ఒక్కరికి కూడా టైఫాయిడ్ గాని మలేరియా గాని పాజిటివ్‌గా నిర్ధారణ కాలేదని పేర్కొంటున్నారు. ఇందులో నుంచి కేవలం 2441 మందికి మాత్రం వైరల్ ఫీవర్ నిర్ధారణ అయ్యాయంటున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో మాత్రం జ్వరాల తీవ్రతతో రోగులు పెరిగిపోతుండడం అధికారుల లెక్కలకు పొంతనివ్వడం లేదు. ప్రైవేటు హాస్పిటల్స్, నర్సింగ్ హోంలే కాకుండా ప్రైవేటు డయాగ్నోస్టిక్ సెంటర్‌లు సైతం జ్వర బాధితులతో నిండిపోతున్నాయి. పారిశుధ్యమే అసలు సమస్యపల్లెల్లో ఇప్పటికే పలుసార్లు ఫాగింగ్‌తో పాటు దోమల మందులను పిచ్‌కారి చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం లాంటి చర్యలను చేపడుతున్నప్పటికి పారిశుధ్య సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు. మురికి కాలువలతో పాటు గుంతల్లో నిలిచిపోయిన నీటికారణంగా ఈగలు, దోమలు తీవ్రంగా ప్రబలుతున్నాయంటున్నారు. అలాగే పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత లోపంతో కూడా జ్వరాలు తీవ్రంగా విస్తరించడానికి కారణమవున్నాయని పేర్కొంటున్నారు. మరో రెండు నెలల పాటు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోనట్లయితే ఈ జ్వరాలు మరింత తీవ్రరూపం దాల్చే ప్రమాదం లేకపోలేదంటున్నారు. వైద్య,ఆరోగ్యశాఖ, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపాలిటీలు సమిష్టిగా జ్వరాలను నిరోధించే కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# మెడికల్ కల సాకారం



నిర్మల్ : ఎట్టకేలకు నిర్మల్ జిల్లాకు మెడికల్ కాలేజీని మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చే సింది. ఏళ్ల నుంచి జిల్లా ప్రజలు మెడికల్ కాలేజీ కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత ను సంతరించుకుంటోంది. గతంలో సీఎం కేసీఆర్, జిల్లా మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డిలు ఇచ్చిన హామీ మేరకు మెడికల్ కాలేజీ మంజూరు కావడం అంతటా హర్షాతిరేకాలకు కారణమవుతోంది. మెడికల్ కాలేజీ ఏర్పాటుతో జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇక్కడి జిల్లా కేంద్ర ఆసుపత్రిని మెడికల్ కాలేజీ పరిధిలోకి చేర్చనున్నారు. ఇందులో భాగంగానే ఈ ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్ నుంచి తప్పించి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోకి తీసుకువచ్చారు. గతంలో సీఎం మెడికల్ కాలేజీ ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకరించడంతో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చొరవ మేరకు జిల్లా యంత్రాంగం 22 ఎకరాలకు పైగా స్థలాన్ని మెడికల్ కా లేజీ ఏర్పాటు కోసం సేకరించింది. జిల్లాకేంద్రంలో అన్ని రకాల సౌకర్యా లు అందుబాటులో ఉన్న విషయాన్ని పరిగణలోకి తీసుకున్న ప్రభు త్వం మెడికల్ కాలేజీ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ జారీ చేసింది. ప్రస్తుతం జిల్లా ఆసుపత్రిలో డయాలసిస్ సేవలు, డయాగ్నోస్టిక్ హబ్‌తో పాటు సాధారణ వైద్య సేవలు మాత్రమే అందుబాటులో ఉన్న కారణంగా అ త్యవసర పరిస్థితుల్లోనూ సూపర్ స్పె షాలిటీ వైద్యం అవసరమయ్యే సమయంలోనూ జిల్లా వాసులు నిజామాబాద్, హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా నిర్మల్ జి ల్లాకేంద్రం నేషనల్ హైవేపై ఉన్న కారణంగా ప్రతిరోజూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో గాయపడ్డ వారికి అత్యవసర చికిత్సలు అందడం లేదు. దీని కారణంగా ప్రజలు గాయాలతో ప్రాణాలు సైతం కోల్పోతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. ఇ క్కడి ప్రజలకు ఉన్నతస్థాయి వైద్యం అందుబాటులో లేని కారణంగా తరుచూ సమస్యలు ఏర్పడడం, ప్రజలు నిరసనలు వ్యక్తం చేయడం సాధారణమై పోయింది. ఇలా ఉన్నతస్థాయి వైద్యం జిల్లాకు అత్యవసరమైన కారణంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. గత సంవత్సరమే మెడికల్ కాలేజీకి మంజూరు లభిస్తుందని ఆశించిన స్థా నికులు అప్పటి ప్రయత్నాలు ఫలించకపోవడంతో నిరాశకు గురయ్యా రు. ఎట్టకేలకు ప్రభుత్వం ఈ సారి మెడికల్ కాలేజీని మంజూరు చే యడమే కాకుండా వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించేందుకు నిర్ణయించింది. మూడు సంవత్సరాల పాటు ఎలాంటి అ భ్యంతరాలు లేకుండా తరగతులను నిర్వహణకు అనుమతినిచ్చింది. మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం రూ.166 కోట్లను కూడా ప్రభుత్వం మంజూరు చేస్తూ ఉత్తర్వులు వెలువరించింది.

అందుబాటులోకి సూపర్ స్పెషాలిటీ వైద్యంజిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు కారణంగా ఇక పేద ప్రజలందరికీ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తు తం నిర్మల్ జిల్లాకేంద్రంలోని జాతీయ రహదారిపైనే కాకుండా భైంసా వైపు, మంచిర్యాల వైపు వెళ్లే ప్రధాన రోడ్లపై రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ఈ రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడ్డ వారికి ఇక్కడ అత్యవసర చికిత్సలు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మెడికల్ కాలేజీ ఏర్పాటైనట్లయితే అత్యవసర చికిత్సలు ఇక అందుబాటులోకి రానున్నాయి. అలాగే కార్డియాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రోఎట్రాలజీ, గైనకాలజీ లాంటి వైద్య సేవలు మెడికల్ కాలేజీ ద్వా రా పేద ప్రజలకు చేరువకానున్నాయి. అన్ని వ్యాధులకు స్పెషలిస్టు వై ద్యులు అందుబాటులో ఉండనున్నారు. ప్రజలందరికీ రౌండ్ ద క్లాక్ ప ద్ధతిలో వైద్య సేవలు అందుతాయంటున్నారు.వచ్చే విద్యాసంవత్సరం నుంచి తరగతులు ప్రారంభం..2023 సంవత్సరం నుంచి మెడికల్ కాలేజీకి సంబంధించిన తరగతులు ప్రారంభంకానున్నాయి. ఇక్కడి జిల్లా ఆసుపత్రిని మెడికల్ కాలేజీకి అటాచ్ చేస్తూ దాని పరిధిని వైద్య విధాన పరిషత్ నుంచి తప్పిం చి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోకి తీసుకువస్తున్నట్లు ప్రభుత్వం ఆదేశాల్లో పేర్కొంది. 100 సీట్లకు ప్రభుత్వం అనుమతిచ్చిం ది. వరుసగా ప్రతి ఏటా వందమంది విద్యార్థులకు ఇక్కడి మెడికల్ కాలేజీలో సీట్లను కేటాయించనున్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్‌లో మెడికల్ కాలేజీ కొనసాగుతుండగా ఇటీవల ఆసిఫాబాద్‌లో కూడా మెడికల్ కాలేజీ ఏర్పాటయ్యింది. రూ.166 కోట్ల మంజూరు..ప్రభుత్వం మెడికల్ కాలేజీ కోసం రూ.166 కోట్లను మంజూరు చే సింది. భవన నిర్మాణ పనులను ఆర్‌అండ్‌బీ శాఖకు అప్పగించింది. దీనికి తోడుగా ఫర్నీచర్, ఇతర మెడికల్ ఎక్విఫ్‌మెంట్ సౌకర్యాలను స మకూర్చే బాధ్యత టీఎస్‌ఎంఐడీసీ పరిధిలోకి చేర్చారు. ఇప్పుడు ప్రస్తు తం ఒకేచోట జిల్లా ఆసుపత్రితో పాటు మెడికల్ కాలేజీ కొనసాగే విధంగా ప్రణాళికలు రూపొందించారు.

# కాలువలు మాయం!

మహబూబాబాద్ : పట్టణంలోని మహబూబాబాద్ నుంచి తొర్రూరు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న స్థిరాస్తి వెంచర్‌లోని మైనర్ కాలువ. పూడ్చి నాలుగేళ్లు గడిచినా అధికారులు పట్టించుకోవడం లేదు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోతే కాలువ అనవాళ్లు కూడా కనిపించడం కష్టమేనంటూ చివరి ఆయకట్టు రైతులు అంటున్నారు.ఈ చిత్రంలో కనిపిస్తున్న ఎస్సారెస్పీ కాలువ కురవి మండలం నేరడ సమీపంలోనిది. దాని సమీపంలోని రైతులు కాలువ అంచు వరకు చదును చేసి ఆ భూమిని సాగు చేసుకుంటున్నారు. ఫుట్‌వేగా రెండు వైపుల ఉన్న స్థలాన్ని కలిపేసుకున్నారు. భూ సేకరణ సమయంలో పరిహారం ఇచ్చినప్పటికీ రూ.లక్షలు విలువ చేసే స్థలాన్ని అక్రమించుకుంటున్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సాగు భూములకు గోదావరి జలాలను అందించేందుకు నిర్మించిన ఎస్సారెస్పీ మైనర్ కాలువలు మాయమవుతున్నాయి. సుమారు లక్ష ఎకరాలకు పైగా భూములకు సాగునీటిని సరఫరా చేసేందుకు ఎస్సారెస్పీ మొదటి, రెండు దశల్లో కాలువలు నిర్మించారు. తొలిదశలో వరంగల్ జిల్లా తీగరాజుపల్లి నుంచి మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ వెన్నారం వరకు డీబీఎం–48 మొదటి దశ కాలువలను నిర్మించారు. తొర్రూరు నుంచి మరిపెడ వరకు రెండో దశలో డీబీఎం–60 కాలువను నిర్మించారు. వీటి ప్రధాన కాల్వ పరిధిలోని మైనర్ కాలువలను తమ పంట పొలాలతో కలిపి పూడ్చి వేసి ఇళ్ల స్థలాకు విక్రయిస్తున్నారు. మహబూబాబాద్ పట్టణంలోని ఈదులపూసపల్లి వెళ్లే రోడ్‌లో అంబేడ్కర్ కాలనీ సమీపంలోనిది, శనగపురం శివారు, బీసీ కాలనీ సమీప ప్రాంతాల్లో కబ్జా చేశారు. మంగళి కాలనీ– మల్యాల వెళ్లే రోడ్‌లో కాలువలను పూడ్చి వేశారు.మరిపెడ వెళ్లే రోడ్ నుంచి అనంతాద్రి ఆలయం వెళ్లే రోడ్‌లో వ్యవసాయ భూములు ఇళ్ల స్థలాలుగా మారడంతో ఎస్సారెస్పీ మైనర్ కాలువలు కనిపించడం లేదు.

మహబూబాబాద్ పట్టణంలోని సబ్‌జైల్‌కు వెళ్లే రహదారి పక్కనే ఉన్న మైనర్ కాలువ. దీనిని సమీప ప్రాంత రైతులు పూడ్చేశారు. పక్కనే భూమిని స్థిరాస్తి వ్యాపారులు ఇళ్ల స్థలాలుగా మార్చారు. కాలువ పొడువునా కాలిబాట కోసం సేకరించిన స్థలాన్ని కూడా కలిపివేశారు. కాలువ స్థలాన్నే దారిగా చూపించేలా ఏర్పాట్లు చేశారు. ఈ ప్రాంతంలో గజం స్థలం విలువ రూ. 10 నుంచి రూ. 15 వేల వరకు ఉంటుంది. ఒక్కో ప్లాట్‌లో పది గజాల స్థలం కలిసినా రూ. లక్ష విలువైన భూమిని ఎస్సారెస్పీ కాలువ కోల్పోతోంది.

ఫిర్యాదు చేసినా ఫలితం లేదు – ఆవుల సాయిమల్లు, నైనాల, నెల్లికుదురు మండలం

మాకు డీబీఎం 48 కాలువ పరిధిలో వ్యవసాయ భూమి ఉంది. ఈ కాలువకు రెండు వైపులా ఉన్న కాలినడక భూమిని కొందరు రైతులు తమ సాగు భూమిలో కలిపి పంటలను సాగు చేసుకుంటున్నారు. దాంతో 50 మంది రైతులు తమ సాగు భూముల వద్దకు వెళ్లడానికి సరైన బాట సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై జలవనరులశాఖ అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేదు. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకు దారి సౌకర్యం కల్పించాలని సాయిమల్లు కోరుతున్నారు.

నోటీసులు ఇస్తున్నాం– వెంకటేశ్వర్లు, ఎస్ఈ, జలవనరులశాఖ, మహబూబాబాద్

కాలువ భూములను స్తిరాస్థి వెంచర్లల్లో కలుపుకున్న వాటిని గుర్తిస్తున్నాం. అలా చేసిన వారికి నోటీసులు జారీ చేస్తున్నాం. కాలువ భూముల్లో నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటున్నాం.

# ఖాళీస్థలమే భవనం.. మాయ చేస్తున్న భువన్

మంచిర్యాల :ఈ ఖాళీ స్థలం జీఎస్ ఎస్టేట్ కాలనీ పరిధిలోకి వస్తుంది. ఇప్పటిదాకా ఇక్కడ ఇల్లే నిర్మించలేదు. కానీ ఇల్లున్నట్లుగా అది కూలినట్లుగా భువన్ సర్వేలో నమోదు చేశారు. ఖాళీ స్థలానికి ఏడాదికి రూ.12,00 ఆస్తి పన్ను చెల్లిస్తున్నారు. అదే వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ విధిస్తే మార్కెట్ వాల్యూ ప్రకారం దాదాపు రూ.20 వేలకు పైగానే బల్దియాకు పన్ను కట్టాల్సి ఉంటుంది. కాలనీలో ఇలాంటివి పదుల సంఖ్యలో నమోదై ఉన్నాయి.

బల్దియాలో నిర్మించి ఉన్న ఇళ్లకే కొందరు ఆస్తి పన్నులు చెల్లించకుండా బకాయిలు పడుతున్నారు. కొందరు అక్రమార్కులు మాత్రం లేని ఇళ్లకు ఇంటి నెంబర్లు తీసుకుని ఆస్తి పన్ను చెల్లిస్తున్నారు. ఇల్లు లేకపోతేనేం.. పన్ను చెల్లిస్తున్నారు కదా బల్దియాకు ఆదాయం కూడా వస్తుంది మంచిదేగా అనుకుంటే పొరపాటు. ఆస్తి పన్ను ఇంటి నిర్మాణాన్ని బట్టి నామమాత్రంగా ఉంటుంది. ఏడాదికోసారి చెల్లిస్తే సరిపోతుంది. అదే వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ (ఖాళీస్థలం పన్ను)కట్టాలంటే పదింతలవుతుంది. మార్కెట్ విలువలో ఒకశాతం డబ్బులను ఒకేసారి చెల్లించాలి. అంటే ఒక ప్లాటు ధర రూ.20 లక్షలుంటే అందులో రూ.20 వేలు కట్టాలి. వాస్తవానికి ఇల్లు లేని అసెస్‌మెంట్లను, ఇంటి నెంబర్లను ఆస్తుల జాబితా నుంచి తొలగించాలి. ఖాళీ స్థలాలకు వీఎల్‌టీ విధించాలి. సిబ్బంది నిర్లక్ష్యంతో పట్టణంలో ఖాళీ స్థలాల్లో ఇంకా ఇళ్లు ఉన్నట్లుగానే చెలామణి అవుతున్నాయి.

సర్వేలో తప్పులు

రాష్ట్ర ప్రభుత్వం పురపాలకాల్లో ఆస్తుల లెక్కను తేల్చేందుకు 2017లో తొలివిడత భువన్ సర్వే నిర్వహించింది. నివాస, వ్యాపార, వాణిజ్య భవన సముదాయాల కొలతలు తీసుకుని, ట్యాబ్‌లో చిత్రాలను తీసి జియోట్యాగింగ్ చేశారు. మొదటి విడతలో అనేక అక్రమాలు జరిగాయి. ఇల్లు, ఇంటి నెంబర్లు లేకున్నా ఉన్నట్లుగా వివరాలను నమోదు చేశారు. 2020లో మళ్లీ రెండో విడత భువన్ సర్వే ప్రారంభమైంది. కరోనా వ్యాప్తి, లాక్‌డౌన్ కారణంగా నత్తనడకన సాగింది. రెండో విడతలో కొంతమంది ప్రైవేటు సిబ్బందికి ట్యాబ్‌లు ఇచ్చి భువన్ సర్వే చేయించారు. దీంతో కొన్నిచోట్ల లేని ఇళ్లను ఉన్నట్లుగా చూపారు. ఇప్పటిదాకా ఇల్లే కట్టని ప్రాంతాల్లో ఇల్లు నిర్మించినట్లుగా అది కూలిపోయిందన్నట్లుగా వివరాలను పొందుపరిచారు. ఇపుడు అవన్నీ అసెస్‌వెంట్, ఇంటి నెంబర్లతో ఆస్తుల జాబితాలోనే కొనసాగుతున్నాయి.ఇక్కడ కనిపిస్తున్న ఇల్లు వాస్తవానికి బల్దియా పరిధిలోనిదే కాదు. పట్టణానికి సమీపంలో ఉన్న కచ్‌కంటి గ్రామ పంచాయతీలోకి వస్తుంది. కానీ కేఆర్కే కాలనీలో ఉన్నట్లుగా భువన్ సర్వేలో వివరాలను నమోదు చేశారు. ఇలా ఎనిమిది ఇళ్లను అక్కడి నుంచే జియోట్యాగింగ్ చేశారు. భువన్ సర్వేలో తప్పిదాలు చోటు చేసుకున్నాయనేందుకు ఈ చిత్రమే నిదర్శనం.అక్రమ రిజిస్ట్రేషన్లకు అవకాశంబల్దియా నుంచి అసెస్‌మెంట్, ఇంటి నెంబరు ఉన్నట్లు, ఆస్తి పన్ను చెల్లిస్తున్నట్లు రసీదులుండటంతో అక్రమ రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమమవుతోంది. ఇటీవల రిమ్స్ వెనుకాల, కొత్త హౌజింగ్‌బోర్డు కాలనీలో ఇలాంటివి బయటపడ్డాయి. ఖాళీ స్థలాలకు లింకు డాక్యుమెంట్లను పొంది దర్జాగా రిజిస్ట్రేషన్లు చేసుకున్న విషయం వెలుగుచూసింది. ఇందుకు బల్దియా అధికారులు సహకరించారనే ఆరోపణలు వచ్చాయి.

# నిధులు దోచేసి.. లెక్కలు దాచేసి

ఆదిలాబాద్: బాసర ఆర్జీయూకేటీలో రూ. కోట్లాది ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై అడిగేవారేలేరు. జిల్లా ప్రజాప్రతినిధులు పట్టింపులేని తనం, అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థుల భవిష్యత్తుకు వెచ్చించాల్సిన ప్రభుత్వ సొమ్ము కొంతమంది అధికారులు, మరికొంత మంది గుత్తేదారులకు ఫలహారంగా మారుతోంది.బాసర ఆర్జీయూకేటీ విద్యాలయానికి 2014 నుంచి 2019 వరకు రూ.160 కోట్ల నిధులు వెచ్చించగా ఇందులో దాదాపుగా రూ. 60 కోట్లు వృథా చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీటికి సంబంధించిన లెక్కలు బయటకు రాలేదు. అవసరం లేని వస్తువుల కొనుగోళ్ల పేరిట ఒకరిద్దరు అధికారులు కొంతమంది గుత్తేదారులు కలిసి నిధులు దుర్వినియోగం చేసినట్లు ఆ శాఖకు చెందిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దృష్టికి వెళ్లింది. అవసరం లేకపోయినా వంటపాత్రలు, ఇతర సామగ్రి కొనుగోలుకు దాదాపుగా రూ.8 కోట్లు, సోలార్ విద్యుత్ ప్లాంట్ పేరిట మరో రూ. 8 కోట్లు, సెంట్రల్ ఏసీ పేరిట 200 గదుల్లో ఏర్పాటు చేసే ఏసీ పరికరాలను కొనుగోలుకు రూ. కోట్లలో నిధులు వెచ్చించినప్పటికీ సరైన లెక్కాపత్రం లేదు. వంటపాత్రల కొనుగోళ్లలో ఓ అధికారికి రూ. 5 కోట్లు ముట్టాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సోలార్ విద్యుత్ ప్లాంట్ ప్రారంభమే కాలేదు. ఇదిలా ఉండగానే క్యాంపస్‌లో హైమాస్ లైట్ల పేరిట భారీస్థాయిలో నిధులు



వెచ్చించినట్లు తెలిసింది. ఇందులో కొంతమంది అధికారులతో కలిసి ఒకరిద్దరు గుత్తేదారులే చక్రం తిప్పడంతో నిధుల దుర్వినియోగం ఇన్నిరోజులు బయటకు పొక్కలేదు. విద్యాలయంలో దాదాపుగా 300 గదుల్లో ఏర్పాటు పేరిట ఏసీలు కొనుగోలు చేశారు. వీటిని వినియోగించకపోవడంతో వృథాగా ఉన్నాయి. నిబంధనల ప్రకారమైతే ఆర్జీయూకేటీకి 2014లో అప్పటి ప్రభుత్వం కేటాయించిన కార్పస్ ఫండ్ నుంచి అత్యవసరమైతే తప్పితే నిధులు డ్రా చేయడానికి వీల్లేదు. కానీ లేని అవసరాలు ఉన్నట్లు చూపించి రూ.60 కోట్ల వరకు వెచ్చించి నిధులన్నీ అన్‌ప్రొడక్ట్ ఇన్వెస్టిమెంట్ కింద కేటాయించినట్లు ఇటీవల అధికారులు అంతర్గతంగా నిర్వహించి ప్రాథమిక పరిశీలనలోనే తేలింది.

బూట్లు పంపిణీ చేయలేదు?

విద్యార్థుల పేరిట కొనుగోలు చేసిన 15 వేల సాక్స్ జతలు-వెయ్యిబూట్ల జతలతోపాటు ఏసీలు పక్కన పడేసినట్లు ఇటీవల వెలుగు చూసింది. దాదాపుగా 8500 మంది విద్యార్థులకు సాక్స్‌లు, బూట్లు ఎందుకు పంపిణీ చేయలేదు.? ఎప్పుడు కొనుగోళ్లు జరిపారనేదానికి లెక్కాపత్రం లభించలేదు. పైగా అవన్నీ నాణ్యత లేనివిగా ఉన్నట్లు తెలిసింది. ఏసీలు పరిశీలిస్తే పాడైపోయిన పరికరాలకు పై కవర్లు ప్రధాన కంపెనీలవి అతికించి ఉన్నట్లు చూపించి పక్కన పడేసినట్లు తేలింది. ఏసీల పేరిట రూ. 1.20 కోట్లు, సాక్స్‌లు, బూట్ల కోసం దాదాపుగా రూ. 5 లక్షల వరకు డబ్బులు పక్కదారి పట్టినట్లు తాజాగా అధికారుల దృష్టికి వచ్చింది.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా- వెంకటరమణ, ఇన్‌ఛార్జి వీసీ

ఆర్జీయూకేటీలో అనవసరమైన పనుల పేరిట రూ. కోట్లలో నిధులు ఖర్చయిన మాట వాస్తవమే. వాటికి సంబంధించిన పత్రాలేవీ అందుబాటులో లేవు. ఏడాది కాలంగా ఒక్కో అంశం వెలుగు చూస్తోంది. సోలార్ వ్యవస్థ, వంటపాత్రలు, ఏసీల వినియోగానికి వెచ్చించిన నిధులతో ప్రయోజనమైతే కలగలేదు. విజిలెన్స్ దృష్టికి తీసుకెళ్లగా విచారణ చేసింది. నివేదిక రాగానే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా.

# ప్రకృతి సేద్యం.. ఆరోగ్య పంటకు ఊతం!

ఉట్నూరు : వ్యవసాయంలో రసాయన ఎరువులు, మందుల వాడకం అధికమవడంతో వాటి ధరలు పెరిగిపోతున్నాయి. భూమి నిస్సారమవుతూ ఏటా దిగుబడులు తగ్గిపోతున్నాయి. పంట ఉత్పత్తుల్లో రసాయనాలు, క్రిమిసంహారకాల అవశేషాలు వెలుగుచూస్తున్నాయి. అవి ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న పరిస్థితుల్లో ప్రకృతి సేద్యం చేస్తూ తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన పంటల దిగుబడిని సాధిస్తున్న ఏజెన్సీ కర్షకుల విజయగాథపై స్ఫూర్తిదాయక కథనం.

జీఎంఆర్ సాయంతో..ఆదిలాబాద్, కుమురం భీం జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు చెందిన వందలాది మంది రైతులు సేంద్రియ సాగుకు ముందుకు వచ్చినా.. చేతిలో డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీరి సమస్యలను ఏకలవ్య ఫౌండేషన్ గమనించింది.



కర్షకుల సమస్యలను జీఎంఆర్ సంస్థ దృష్టికి తీసుకెళ్లడంతో ఆ సంస్థ స్పందించింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) కింద రూ.కోటి నిధులను ఇచ్చి సేంద్రియ సాగు చేసే రైతులకు ఆర్థికంగా సహాయపడింది.గుర్తించిన కేంద్రం..

సేంద్రియ సాగు అభివృద్ధికి ఏకలవ్య ఫౌండేషన్ చేస్తున్న కృషిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి పార్టీసిపేటరీ గ్యారంటీ సిస్టమ్(పీజీఎస్)ను ఆమోదించింది. వీటి ద్వారా ఇక్కడ రైతులు పండించే సేంద్రియ పంటలు నాణ్యమైనవని, ప్రజారోగ్యానికి ఉపయోగకరమైనవని ధ్రువీకరణ పొందడంతో విపణిలో పంటలకు గిట్టుబాటు ధర లభిస్తోంది.

# దేవుడి భూములకే శఠగోపం

జనగామ : దేవాల యాల భూములపై కబ్జా కన్ను పడుతోంది. జాగా కనిపిస్తే చాలు.. అప్పనంగా ఆక్రమించుకుం టున్నారు. అడిగేవారు లేరనుకొని ఇష్టారాజ్యంగా కాజేస్తున్నారు. ఈ భూములు నగరం నడిబొడ్డున ఉండడం.. వాటి విలువ రూ.కోట్లలో ఉండడంతో అక్రమార్కులు చెలరేగిపోతు న్నారు. హనుమకొండలోని చారిత్రకంగా సుప్రసిద్ధమైన పద్మాక్షి గుడి, రాగన్నదర్వాజలోని రంగనాయకస్వామి దేవాలయం, వరంగల్‌లోని గోపాలస్వామి గుడి, మట్టెవాడలోని బోగేశ్వరాలయంతో పాటు పలు దేవాల యాల కింద ఉన్న విలువైన భూములన్నీ ఇలాగే కబ్జాలకు గురవుతున్నాయి. అనువంశిక అర్చకత్వం పేరుతో ఆలయాలకు చెందిన భూములను అర్చకులే అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.

సర్వేతో వెలుగులోకి...లోకాయుక్త ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ అధికారులు రంగనాయకస్వామి, పద్మాక్షి గుడి, వేణుగోపాల స్వామి ఆలయం మాతామునుపాటి వీరపిచ్చమాంబకు చెందిన భూములపై సమగ్రంగా సర్వే జరిపారు. ఈ ఆలయాల కింద ఉన్న భూములను సమగ్రంగా సర్వే జరిపి అక్రమణదారులను గుర్తించారు. ఎవరు ఎంత ఆక్రమించింది హద్దులతో సహా నిర్ధారించి మ్యాప్‌లను తయారు చేశారు. వారిపై చర్యలు నడుం బిగించారు. భూములు ఎంత మేరకు ఆక్రమణకు గురైంది? ఎవరు ఎంతెంత ఆక్రమించింది? అందులో అధికారులు స్పష్టంగా పేర్కొన్నారు. ఆక్రమణదారులపై తీసుకున్న, తీసుకోబోతున్న చర్యలను వివరించారు. అయితే దేవాదాయ శాఖ భూముల సర్వేలో కళ్లు బైర్లు కమ్మే నిజాలు బయట పడ్డాయి. కబ్జాదారుల్లో బడాబాబులు కూడా ఉండడం గమనార్హం.

22.13 ఎకరాలు కబ్జా

ఈ నాలుగు దేవాలయాల కింద మొత్తం 115. 80 ఎకరాల భూమి ఉంది. ఇందులో 22.13 ఎకరాల భూమి అన్యాక్రాంతమైంది. 48 మంది ఈ స్థలాలను ఆక్రమించుకున్నారు. సిద్ధేశ్వరాలయం కింద 24.03 ఎకరాల మాన్యం ఉండగా, ఇందుల్లో ఇద్దరు బడాబా బులు 2.24 ఎకరాలను కబ్జా చేసి బహుళ అంతస్థు ల భవనాలను నిర్మించారు. మాతామునులపాటి వీరపిచ్చమాంబ మఠం కింద 1.14 ఎకరాలు ఉండ గా, దీనిని ఆరుగురు వ్యక్తులు ఆక్రమించుకున్నారు. హన్మద్గిరి రంగనాయక స్వామి (పెద్దకోవెల) కింద 14.19 ఎకరాల దేవుడి భూములు ఉండగా, 34 మంది 9.32 ఎకరాలు కబ్జా చేశారు. పద్మాక్షి దేవా లయం కింద మొత్తం 72.23 ఎకరాల మాన్యం ఉండగా ఆరుగురు 6.22 ఎకరాలు, వరంగల్‌లోని వేణుగోపాల స్వామి దేవాలయానికి చెందిన 4.21 ఎకరాల్లో 1.11 ఎకరాలు కబ్జాకు గురైంది.

నోటీసులు, కేసులు ఆలయ భూములను అన్యాక్రాంతం చేసినవారిపై చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు దేవాదాయ శాఖ నడుం బిగించింది. 48 మంది కబ్జాదారులకు దేవాదాయ శాఖ 30/1987 అండర్ సెక్షన్ 83 కింద నోటీసులు జారీ చేసింది. అంతేకాకుండా ఆక్రమిం చిన స్థలాను ఖాళీ చేయాలని కోరుతూ దేవాదాయ శాఖ ట్రిబ్యునల్‌లో వారిపై కేసులు నమోదు చేసింది. పక్కా ఇళ్లు నిర్మించుకున్నవారికి నోటీసులు జారీ చేయడంతో పాటు ఆ ఇళ్ల నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను, ఇంటి నెంబర్లను రద్దు చేయాలని కోరుతూ వరంగల్ మహానగర పాలక సంస్థకు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ లేఖలు రాసారు. కొందరు స్థలాలను ఆక్రమించి కాంపౌండ్‌వాల్స్ కట్టుకున్నారు. అటువంటి వాటిని వెంటనే తొలగించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

ఆలయ భూముల ఆక్రమణలు ఇలా..

సిద్ధేశ్వరాలయం : ఈ ఆలయానికి చెందిన సర్వే నెంబరు 882లోని 6.04 భూమిలో ఒక పేరున్న విద్యాసంస్థల అధిపతి 2.15 ఎకరాలు ఆక్రమించుకున్నాడు. ఇందులో పక్కా భవనాలు, షెడ్లను నిర్మించాడు. మాతామునులపాటి వీరపిచ్చమాంబ పీఠం : సర్వే నెంబరు 879లో 1.14 ఎకరాల భూమిని సురేష్ ఎం.రాజ్‌సింగ్, ఎం.బాబు, బీఆర్ రాధాక్రిష్ణ, ఎన్.అజయ్ కుమార్, బి.సదానందం ఆక్రమించుకున్నట్లు దేవాదాయ శాఖ నిర్ధారించింది. మరో 20 గుంటల స్థలంపై ఒక అధికార పార్టీ కార్పొరేటర్ కన్నుపడింది. కారుచౌకగా కొనుగోలు చేసి పద్మాక్షి అపార్టుమెంట్ నిర్మించాడు. 8 గుంటల భూమి రోడ్డు నిర్మాణం కింద పోయింది.

హన్మద్గిరి రంగనాయకస్వామి ఆలయం (పెద్ద కోవెల) : దీనికి కింద ఉన్న సర్వే నెంబరు 552, 592/1. 807తో పాటు మరికొందరు 13 సర్వే నెంబర్లలోని 14.19 ఎకరాల భూమిలో 9.32 ఎకరాలను 34 మంది ఆక్రమించుకున్నారు. సర్వే నెంబరు 552లోని 2.17 ఎకరాల భూమిలో 11 మంది, సీహెచ్ రమేష్, టి.వెంకన్న, డిమనోరంజన్, పి.శ్రీకాంత్, కె.శ్రీలత, జి.శివకుమార్, కె.మహేష్, వి.సాంబయ్య, శ్రీని వాస్, ఎం.పూర్ణాచారి, 591/1లోని 2.28 ఎకరాల భూమిలో ఎం.డి. భాష, చారుమతి నిలయం, చారుమతి నిలయం పేరుతో ఒకరు,అలాగే ఎ.శ్రీనివాసరెడ్డి, డి.సతీష్ కుమార్, జి.వీరయ్య, నీలాబాయి, ఎ.ప్రభాకర్, కుమారస్వామి, మల్లయ్య, ఎన్.భాస్కర్, పి.రజిత, జనర బీ, పి.వివేకానంద స్వామి, ఎం.డి. ఖాజామోయినోద్దీన్ కబ్జాచేశాడు. మరికొన్ని సర్వే నెంబర్లలోని భూమిని కె.కట్టయ్య, కె.మల్లయ్య, కె.వీర య్య, పి.వెంకట్ రెడ్డి, పి.మల్లారెడ్డి, బి.కాంతమ్మ, ప్రకాశ్‌రెడ్డి, బి.కాం తమ్మ, పి.మల్లారెడ్డితో సహా 34 మంది మొత్తం 9.32 ఎకరాలను ఆక్ర మించారు. ఇందులో చాలామంది పక్కా ఇళ్లను, భవనాలను నిర్మిం చుకున్నారు. కొందరు కాంపౌండ్‌వాల్స్ కట్టారు. షెడ్లు వేసుకున్నారు. రంగనాయక స్వామి దేవాలయానికి ఇతర పలుచోట్ల కూడా కోట్లాది రూపాయల విలువైన మాన్యాలు ఉన్నాయి. అవి కూడా క్రమంగా అన్యాక్రాంతం అవుతున్నాయి. ఈ ఆలయానికి హనుమకొండ కాపువాడలో ఒక ఎకరం, కాకతీయ కాలువ కట్ట పక్కన 1.14 ఎకరాలు, వంగపహాడ్ సమీపంలో రెండు సర్వే నెంబర్లలో కొంత భూమి, రేగొండ మండలంలో 2 ఎకరాల భూమి ఉంది.

పద్మాక్షి దేవాలయం : సర్వే నెంబర్లు 901 నుంచి 906, 903, 535, 890/బి, 880లోని మొత్తం 72.23 ఎకరాల్లో 6.22 ఎకరాలను ఆరుగురు ఆక్రమించుకున్నారు. ఒక ఐటీఐ కాలేజీ యజమానితోపాటు, సీహెచ్ నాగేశ్వర్ రావు, సీహెచ్ క్రిష్ణ, ఎస్.భీంసింగ్ వీరిలో ఉన్నారు. శ్మశానవాటిక కింద 10 గుంటల స్థలం పోవడంతో ఆ మేరకు పరిహారం చెల్లించాలని నగర పాలక సంస్థకు లేఖ రాశారు. ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చారు. ఆలయ అర్చకుడు 61 గజాల స్థలంలో ఇళ్లు, మరో మూడు గుంటల భూమిలో షెడ్డు, భవనం నిర్మించుకున్నట్టు దేవాదాయశాఖ లోకాయుక్తకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నది. ఈ ఇళ్లకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని కోరుతూ కార్పొరేషన్‌కు లేఖ రాసింది.

వేణుగోపాలస్వామి గుడి: వరంగల్‌లోని వేణుగోపాలస్వామి గుడి కింద తొమ్మిది సర్వే నెంబర్లలో మొత్తం 4.21 ఎకరాల భూమి ఉండగా, ఇందులో 1.11 ఎకరాలను 12 మంది కబ్జా చేశారు. సర్వేనెంబరు 396 అమృతమ్మ, హనుమంతరావు, మధుకర్‌లు కొంత ఆక్రమించుకున్నారు. ప్రగతి హైస్కూల్ యాజమాన్యం 4 గుంటలు, శ్రీ లక్ష్మిగార్డెన్ 4 గుంటలు ఆక్రమించుకున్నది. కొంత రోడ్డు కిందకు పోయింది. సర్వే నెంబరు 499లో మరో నలుగురు కొంత కబ్జా చేసినట్టు సర్వే నివేదికలో దేవాదాయశాఖ అధికారులు పేర్కొన్నారు

భోగేశ్వరాలయం : వరంగల్ మట్టెవాడలోని అత్యంత పురాతనమైన భోగేశ్వరాలయం భూమి కూడా హాంఫట్ అయింది. ఈ ఆలయానికి చెందిన 860 స్థలాన్ని పూజారి ఇతరులకు అమ్మిసొమ్ము చేసుకున్నాడనీ భోగేశ్వరస్వామి దేవాలయ పరిరక్షణ సమితి సభ్యులు ఆరోపిస్తున్నారు. మొదట 400 గజాల స్థలాన్ని, ఇటీవల మిగతా స్థలాన్ని ఇటీవల విక్రయించాడని వారు

దేవాదాయశాఖకు ఫిర్యాదు చేశారు. నగరం నడిబొడ్డున ఉన్న స్థలం విలువ సుమారు రూ. 5 కోట్ల వరకు ఉంటుందని వారు పేర్కొన్నారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత ఆలయ భూమిని సందర్శించారు. విచారణ జరిపారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆలయ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని దేవాలయ పరిరక్షణ సమితి సభ్యులు ఏసీని అభ్యర్థించారు. ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు.

# ఆరోగ్యశాఖకు డబ్బుజబ్బు..

మంచిర్యాల : డబ్బు ఆశ చూపిస్తే .. ఆరోగ్యశాఖలో కిందిస్థాయినుంచి ఉన్నతాధికారి వరకు నిబంధనలకు విరుద్ధంగా ఏ పనిచేసేందుకైనా సిద్ధంగా ఉంటారని అనేకసార్లు నిరూపితమైంది. వైద్యారోగ్యశాఖలోని మూడు విభాగాల్లో(డీఎంఈ, టీవీవీపీ, డీహెచ్)నూ ఇదే తంతు. ఆయా కార్యాలయాల్లో పనిచేసే చాలామంది ఇతర ప్రాంతాల్లో ఉంటూ వారంలో రెండు, మూడురోజులు హాజరవుతారు. అడిగితే ఉన్నతాధికారుల చేతులు తడుపుతారు. వీరుసైతం ఇదే తీరుగా చేస్తుండటంతో ఒకరికొకరు సర్దుకుపోతుంటారు. కార్యకలాపాలు వాయిదా వేస్తూ బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తుంటారు.

పట్టిపీడిస్తున్నారు..ఆరోగ్యశాఖలో అద్దె ప్రాతిపదికన వాహనాల కేటాయింపు దగ్గర నుంచి బిల్లుల చెల్లింపు వరకు లంచం ఇవ్వకుంటే యజమానుల పనులు కావడం లేదు. ఉద్యోగ ప్రకటనల అనంతరం ఎంపికైన అభ్యర్థుల నుంచి డబ్బులు తీసుకుంటున్నారు. లేదంటే సరైన పత్రాలు సమర్పించలేదంటూ పక్కన పెడుతున్నారు. గతంలో వైద్యకళాశాలకు సంబంధించిన నియామకాల్లో జీజీహెచ్‌లోని ఓ ఉద్యోగి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు రావడంతో పాలనాధికారి ప్రక్రియ నిలిపివేసి చివరకు ఓ ఏజెన్సీకి అప్పగించారు. ఇలాంటి ఉదాహరణలు ప్రస్తుత డీఎంఈ, డీహెచ్ జిల్లా కార్యాలయాల్లో అనేకం ఉన్నాయి. బాధితులు ముందుకురావడంతోపాటు ఏసీబీ నిఘా పెడితే మరింత మంది బయటపడే అవకాశముంది.

నిర్మల్‌లో రూ. 8 వేలు లంచం తీసుకుంటూ..

ఆరోగ్యశాఖ అధికారులు విశ్రాంత ఉద్యోగులను సైతం వదలడం లేదు. గతేడాది నిర్మల్ జిల్లాలో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌కు చెందిన ఓ ఉద్యోగి.. మెడికల్ రియంబర్స్‌మెంట్ మంజూరుకు డబ్బులు డిమాండ్ చేశారు. బాధిత వ్యక్తి ఏసీబీని సంప్రదించారు. చివరకు రూ.8 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుపడ్డారు.

నిధుల దుర్వినియోగంపై..

ఆరోగ్యశాఖ అధికారులు.. ఇతరుల దగ్గర నుంచి లంచం తీసుకోవడమే కాకుండా శాఖ నిధులు దుర్వినియోగం చేయడంలోనూ ముందుంటున్నారు. గతంలో మంచిర్యాల జిల్లా శాఖకు చెందిన ఓ ఇద్దరు అధికారులు.. ఆరోగ్య సిబ్బందికి ఇచ్చే శిక్షణలో భాగంగా భోజన ఖర్చులు చూపెట్టి సుమారు రూ.లక్షన్నర స్వాహా చేశారు. కానీ ఈ ఘటనలో బలైంది ఓ స్టాఫ్‌నర్సు అని ఇటీవలే తేలింది. సొమ్మును హోటల్ నిర్వాహకుల నుంచి ఆమె ఖాతాలో జమ చేయించి నగదు రూపంలో తీసుకోగా చివరకు ఆమె మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఈనెల మొదటి వారంలో ఆ ఉద్యోగిని సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు కూడా వచ్చాయి.

రూ.10 వేలకు ముగ్గురి పోటీ.. ఏసీబీకి చిక్కి..

నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన బిల్లుల్లోనూ అవినీతికి పాల్పడుతున్నారు. డబ్బుకోసం ఒత్తిడి తెస్తూ చివరకు ఏసీబీకి చిక్కుతున్నారు. ఇటీవల మంచిర్యాల వైద్యారోగ్యశాఖలో రూ.10 వేలకు కక్కుర్తితో ముగ్గురు పోటీపడి బలయ్యారు. ఇందులో ఇద్దరు పొరుగుసేవల ద్వారా విధులు నిర్వహిస్తుండగా మరొకరు శాశ్వత ఉద్యోగి.

అవినీతిమయంగా జిల్లా వైద్యారోగ్యశాఖ..

జిల్లా కార్యాలయంలోని శాశ్వత ఉద్యోగులతో పాటు ఎన్‌హెచ్ఎం కింద పనిచేస్తున్న సిబ్బందిలో చాలామంది అవినీతిపరులనే ఆరోపణలు వస్తున్నాయి. కిందిస్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు లంచాలకు కక్కుర్తి పడుతున్నారని శాఖలోని పలువురు ఉద్యోగులు చెబుతున్నారు. పనికోసం వస్తే శాఖకు సంబంధించిన ఉద్యోగిని సైతం వదలలేదంటున్నారు. వేతనాల చెల్లింపులు, శాఖాపరమైన ఖర్చులు ఇచ్చేందుకు సైతం ఇక్కడి సిబ్బంది చేతులు చాస్తున్నారు. ఇటీవల ఏసీబీకి పట్టుబడ్డ ముగ్గురితోపాటు మరో ఇద్దరిది నిత్యం ఇదే పని అంటూ లావాదేవి విషయంలో అనేకసార్లు కార్యాలయంలోనే గొడవపడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా జిల్లా అధికారి పట్టించుకోకపోవడం, పర్యవేక్షణ అంతంత మాత్రమే చేస్తుండటంతో ఆయా వ్యక్తులను ప్రోత్సహిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# సమస్యల వలయం

భూపాలపల్లి : ఆడపిల్లల చదువు ఎంతో ప్రధానమైంది. పురుషులకు సమానంగా అన్ని రంగాల్లో రాణించాలంటే అమ్మాయిలు విద్యావంతులు కావడంతో ఎంతో ముఖ్యం. సమాజిక అసమానతలను రూపుమాపేందుకు ఇదెంతో దోహపడుతుంది. ఇదే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం కస్తూర్బాగాంధీ విద్యాల యాలను నిర్వహిస్తోంది. అయితే... ఆ పాఠశాలల్లో సౌకర్యాలకంటే సమస్యలే అధికంగా ఉంటున్నాయి. జిల్లాలోని కస్తూర్బా పాఠశాలల పరిస్థితి దయనీయంగా ఉంది. ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థినులను పట్టించు కొనే నాథుడే కరువయ్యాడు. తమ బాధలను చెప్పుకోవ డానికి కనీసం జిల్లాకు ఒక మహిళా అధికారి (జీసీడీవో%--%గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి) లేకపోవ డంతో బాలికలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ పాఠశాలల్లో సరైన పౌష్టికాహారం అందదు. మెస్‌చార్జీలు పెరగకవు. మూడు నెలలకోసారి ఇచ్చే కాస్మొటిక్ కిట్లు కూడా అందవు. ఇన్ని అసౌకర్యాల మధ్య చదువు కొనేందుకు విద్యార్థినులు తీవ్ర అవస్థ పడుతున్నారు.

ఐదేళ్లుగా పెరగని మెస్‌చార్జీలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా 11 మండలాలు ఉన్నాయి. అన్ని మండలాల్లో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలను ప్రభుత్వం నెలకొల్పింది. వీటిలో 2414 మంది బాలికలు విద్యనభ్యసి స్తున్నారు. 10 విద్యాలయాల్లో ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉండగా మిగతా వాటిలో ఆరు నుంచి పదో తరగతి వరకు నడుస్తున్నాయి. 2017లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెస్‌చార్జీలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఐదేళ్ల గడిచినా మెస్ చార్జీలు మాత్రం పెరగలేదు. నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయి. ఒక్కో విద్యా ర్థినికి రోజుకు రూ.34.60 ఖర్చు అవుతుండగా నెలకు రూ.1,040 వెచ్చించాల్సి ఉండగా అదనంగా మరో రూ. 200 ఖర్చు అవుతోందని పలువురు ప్రత్యేక అధికారులు అంటున్నారు. దీంతో బాలికలకు పౌష్టికాహారం అందని ద్రాక్షలా మారింది. రోజువారీ మెను ప్రకారం టిఫిన్స్, కోడిగుడ్లు, చికెన్, మటన్, స్నాక్స్ ఇవ్వాల్సి ఉంది. కానీ వాటిలో నాణ్యత కొరవడుతోందని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు.. ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడితే వైద్యం కోసం పిల్లలను బయటికి తీసుకెళ్తే మెడికల్ చార్జీలు కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదని చెబుతున్నారు.

కాస్మొటిక్ కిట్ల జాడేది..?

కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో బాలికలకు కాస్మొటిక్ కిట్ల పంపిణీకి ప్రభుత్వం 2017లో శ్రీకారం చుట్టింది. మూడేళ్లుగా వాటి జాడలేదని విద్యార్థినులు అంటున్నారు. బాలికలకు తప్పని సరిగా కాస్మొటిక్ కిట్లు అవసరమని భావించిన రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లకు చేతులు ఎత్తేసిందని




తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలకోసారి ఈ కిట్లు పంపిణీ చేయాల్సి ఉండగా వాటిని పూర్తిగా నిలిపివేశారని చెబుతున్నారు. రిబ్బన్స్, టిక్లీ, సోప్స్, నాప్‌కిన్స్, దువ్వెన, కొబ్బరినూనె, పౌడర్, పేస్ట్, టంగ్‌క్లీనర్, బట్టల సబ్బులు తదితర సరుకులు ఒక బాక్స్‌లో పెట్టి వచ్చేవి. 2020 నుంచి ఆ ఊసే లేదని చెబుతున్నారు. ఈ కాస్మొటిక్స్ ఖర్చును బాలికలే భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేక అధికారి లేక..

కస్తూర్బా విద్యాలయాల పర్యవేక్షణ కోసం జిల్లాకు ప్రత్యేక మహిళా అధికారిని నియ మించాల్సి ఉంది. గతంలో జిల్లాకు ఒకరు ఉండగా ఆమె జీవో 317ప్రకారం ఇతర ప్రాం తానికి బదిలీపై వెళ్లారు. ఏడాదిన్నర కావస్తు న్నా మరో అధికారిణిని నియమించలేదు. పైగా ప్రస్తుతం సీఎంవోగా పనిచేస్తున్న కిషన్‌రావు అనే అధికారికి ఇన్‌చార్జి బాధ్యత లు అప్పగించారు. ఈ క్రమంలో ఆయన విద్యాలయాలకు పర్యవేక్షణ కోసం వెళ్తున్నప్ప టికీ ఆయనకు తమ సమస్యలను కులంకుశంగా చెప్పుకోలేక పోతున్నామని బాలికలు, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్ప టికైనా జీసీడీవోను నియమించాలని ఉపా ధ్యాయులు, విద్యార్థినులు కోరుతున్నారు.

ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది..

%--% కిషన్‌రావు, ఇన్‌చార్జి అధికారి

కాస్మొటిక్ కిట్లు మూడేళ్లుగా రావడం లేదనే విషయం వాస్తవమే. ఈ క్రమంలో విద్యార్థినులతో అకౌంట్లు ఓపెన్‌చేసి వారి ఖాతాలో డబ్బులు జమ చేయడానికి ప్రయత్నం చేశాం. కానీ ఈ ప్రక్రియలో జాప్యమవుతోంది. అలాగే పిల్లలకు కావాల్సిన నాప్‌కిన్స్ కోసం కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని రూ.40 లక్షలు వెచ్చించారు. ఈ క్రమంలో విద్యాలయాల్లో ప్రత్యేక మిషన్లను ఏర్పాటు చేశాం. పిల్లలకు మరో ఏడాది వరకు నాప్‌కిన్స్‌కు ఇబ్బంది లేదు. ఇంటర్మీడియట్ విద్యార్థినులకు ప్రత్యేక అధ్యాపకుల నియామకం కోసం సర్క్యులర్ వచ్చింది. త్వరలో పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తాం.

## చిరిగిన సంచి.. తూకం పేచీ

మంచిర్యాల : పౌరసరఫరాల శాఖ అధికారుల నిర్లక్ష్యంతో పేదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేసే రాయితీ బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఇప్పటికే చౌకధరల దుకాణాల వద్దనే దళారులు లబ్ధిదారుల నుంచి నేరుగా కొని మహారాష్ట్రకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా నాసిరకం గోనె సంచులు వాడటంతో అవి చిరిగి సగం బియ్యం నేలపాలవుతున్నాయి. ఆ చిరిగిన సంచులను తూకం వేయకుండానే డీలర్లకు సరఫరా చేస్తున్నారు. ఒక్కో బస్తాకు ఒకటి నుంచి అయిదు కిలోల వరకు బియ్యం తగ్గుతుందని డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో ఆరు మండల గిడ్డంగులు ఉన్నాయి. వీటిలో డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులను ఇన్‌ఛార్జిగా నియమించాల్సి ఉంది. నస్పూరులోని మంచిర్యాల గిడ్డంగిలో ఎనిమిది నెలలుగా ఇన్‌ఛార్జి పోస్టు ఖాళీగా ఉండటంతో అవుట్ సోర్సింగ్ ఉద్యోగితో కొనసాగిస్తున్నారు. ఆ గోదాంలో ఇప్పుడే విద్యుత్తు వైరింగ్ చేస్తున్నారు. కరెంటు లేక తూకం వేసే కాంటా నిరుపయోగంగా ఉంది. తూకం వేయకుండాఏ సంచుల్లో సరఫరా చేయడంతో డీలర్లు నష్టపోతున్నారు. చర్యలేవి?నస్పూరులోని మండల గిడ్డంగి నుంచి మంచిర్యాల, మందమర్రి, జైపూర్, హాజీపూర్, నస్పూరు మండలాల్లోని చౌకధరల దుకాణాలకు రాయితీ బియ్యం సరఫరా చేస్తారు. ఈ గిడ్డంగి ద్వారా నెలకు దాదాపు 1,260 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రతి నెలా 20 నుంచి మరుసటి నెల 5వ తేదీలోపు లారీల ద్వారా రేషన్ దుకాణాలకు సరఫరా చేస్తారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 5 కిలోలు, రాష్ట్రం ఇచ్చే ఒక కిలో బియ్యం కలిపి మొత్తం ఆరు కిలోలు ఉచితంగా ఒక్కో లబ్ధిదారునికి పంపిణీ చేస్తున్నారు. ప్రధాన గిడ్డంగుల నుంచి బియ్యం ఆలస్యంగా వచ్చినప్పుడు, వాటిని రేషన్ దుకాణాలకు తరలించడానికి అవసరమైన లారీల కొరతతో అప్పుడప్పుడు పంపిణీలో జాప్యమవుతోందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. బియ్యం తీసుకున్న లబ్ధిదారులు, కొన్ని దుకాణాల్లో అక్కడే సిద్ధంగా ఉన్న దళారులకు కిలోకు రూ.15 చొప్పున అమ్ముతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ అధికారులు మామూళ్లు తీసుకుని వదిలేస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

ఎస్‌డబ్ల్యూసీ (స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్) గోదాం నుంచి వచ్చిన బియ్యం బస్తాలను నిబంధనల ప్రకారం.. ముందుగా నస్పూరులోని మండల గిడ్డంగిలో తూకం వేసి భద్రపర్చాలి. ఆ తర్వాత మళ్లీ రేషన్ దుకాణాలకు తూకం వేసి పంపించాలి. ఇందుకోసం ఒక క్వింటాలుకు రూ.26 చొప్పున హమాలీ ఛార్జీ చెల్లిస్తారు. నస్పూరులో ప్రధాన గోదాం నుంచి వచ్చిన బియ్యం తూకం వేయకుండానే ఆ లారీలో నుంచి నేరుగా మరోదానిలో లోడింగ్ చేసి ఒకేసారి రెండు మూడు రేషన్ దుకాణాలకు పంపిస్తున్నారు. తూకం వేయకుండానే చిరిగిన సంచుల్లో బియ్యం సరఫరా చేయడంతో డీలర్లకు నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది.

రేషన్ దుకాణాలకు సరఫరా చేయడానికి నస్పూరులోని మండల గిడ్డంగిలో నిలువ ఉంచిన బియ్యం బస్తాలివీ. కొన్ని చిరిగినవి ఉండటంతో మధ్య మధ్యలో ఇలా బియ్యం పడిపోతున్నాయి. బస్తాలు మళ్లీ లోడింగ్ అన్‌లోడింగ్ చేసేటప్పుడు మరింత చినిగి నేలపాలవుతున్నాయి.గతేడాది పాత మంచిర్యాలలో మండల గిడ్డంగి ఏర్పాటు చేసినప్పుడు దాదాపు 600 టన్నుల రేషన్ బియ్యాన్ని, అందులో పనిచేసే ఇన్‌ఛార్జి గోల్‌మాల్ చేసినట్టు టాస్క్‌ఫోర్స్ అధికారులు గుర్తించారు. ఆ గోదాం ఇన్‌ఛార్జిని సస్పెండ్ చేశారు. గోదాంలో తగ్గిన బియ్యంపై ఇప్పటి వరకు పౌర సరఫరాల శాఖ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేసి మిగతా బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

# చదువు కొనలేం.!!

మెదక్ : విద్యా వ్యాపారం జోరుగా సాగుతున్నది. ప్రైవేటు స్కూల్ దోపిడీ మితిమీరుతున్నది. అధికారులు నియంత్రణ కొరవడడం తో ఇష్టారాజ్యంగా మారింది. జూన్ వచ్చిందంటే తల్లిదండ్రుల గుండెల్లో దడ మొదలవుతున్నది. డొనేషన్లు.. ఫీజులే కాదు.. పాఠ్యపుస్తకాలు, బెల్టులు, టైలు, బ్యాడ్జీలన్నీ తమవద్దే కొనాలనడంతో తల్లిదండ్రులపై అదనపు భారం పడుతున్నది. గతేడాది కంటే ఈ ఏడాది 10 నుంచి 30 శాతం వరకు ఫీజులను ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లు పెంచడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు వడరని పాట్లు పడుతున్నారు.

జీవో 91 కాగితాలకే పరిమితం

ప్రైవేటు స్కూళ్లలో ఫీజులను నియంత్రించేందుకు సర్కారు జీవో నెం 91ని జారీ చేసి ఏళ్లు గడుస్తున్నా.. జిల్లాలో నియంత్రణ కొరవడింది. దీని ప్రకారం రెండు కేటగిరీల్లో గ్రామీణ పట్టణ ప్రాంతాలను వేరుచేస్తూ రూ. 8వేలు, రూ.12 వేలు ఫీజులుగా నిర్ణయించారు. కానీ ఈ ఫీజులను జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పట్టించుకో వడం లేదు. రోజు కూలీ నుంచి ఉన్నత ఉద్యోగాలు దాకా తమ పిల్లలను పేరున్న ప్రైవేటు స్కూల్‌లో చదివించాలి, తపనపడడం సహజం. తల్లిదండ్రుల ఆరాటాన్ని యాజమాన్యాలు సొమ్ము చేసుకోవ డానికి ప్రయత్నిస్తున్నాయి. గడిచిన ఐదేళ్లలో ఫీజుల మోత పది రేట్లు పెరిగింది. గతేడాదితో పోలిస్తే 20 శాతం నుంచి 30 శాతం వరకు పెంచేశారు. దాంతో ఆదాయంలో 40 శాతం పిల్లల చదువులకే ఖర్చు చేస్తున్నామని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

# హరితార్పణం !

ఖమ్మం :'విరివిగా మొక్కలు నాటి.. హరిత తెలంగాణ నిర్మిద్దాం.. కోతులను అడవుల్లోకి వాపసు పంపుదాం, వెనక్కుపోయిన వానలను తిరిగి రప్పిద్దాం' అని తొమ్మిదేళ్ల క్రితం హరితహారం ప్రారం భం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన మాటలివీ.. కానీ తొమ్మిదేళ్లుగా ఏటా మొక్కలు నాటుతున్నారే తప్ప అవి పెరుగుతున్నా యాలేదా అన్న విషయాన్ని పట్టించుకునే నాధుడే లేడు. దాంతో ఏటా 'హరితహారం' పేరుతో మొక్కలు నాటడం ఓ ప్రహసనంగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అంతరిస్తున్న అడవులను పునరుద్ధరి ంచడంతో పాటు నివాస ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు దశాబ్దాలుగా అనేక ప్రభుత్వాలు ఏటా వర్షాకాలంలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నాయి. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అధికారాన్ని చేపట్టిన సీఎం కేసీఆర్ 'తెలంగాణకు హరితహారం' పేరుతో అటవీ, మైదానం అనే బేధం లేకుండా ఆకు పచ్చని తెలంగాణ నినాదంతో 2015లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒక ఉద్యమంలా ఏటా మొక్కలు నాటేందుకు కార్యక్రమాలు రూపొందించారు. మొక్కను నాటటమే కాకుండా వాటికి జీయో ట్యాగింగ్ చేస్తామన్నారు. నాటిన మొక్కను కాపాడేందుకు ప్రోత్సహకాలను అందించారు. కానీ తొమ్మిదేళ్లు గడిచినా హరిత లక్ష్యం మాత్రం నెరవేరలేదు. గుంత తీసినప్పటినుంచి మొక్కపెంచే వరకు డబ్బులే.. హరితహారం పథకంలో మొక్కలు నాటేందుకు తీసిన గుంతల నుంచి మొక్కలు పెంపు వరకు ప్రభుత్వం నిర్ణీత మొత్తంలో డబ్బు చెల్లిస్తోంది. మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం రెండు విభాగాలుగా చేశారు. రహదారుల పక్కన నాటే మొక్కలకు ఎవెన్యూ ప్లాంటేషన, నిర్ణీత ప్రాంతంలో మొక్కలు సమూహంతో నాటే వాటిని బృహత పల్లే లేదా పట్టణ ప్రకృతి వనాలుగా హరితహారం పథకాన్ని రూపొందించారు. కానీ అన్ని పథకాల మాదిరిగా ఇది కూడా ఆరంభశూరత్వంగానే మిగిలిందన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయి నిర్లక్ష్యం కారణంగా కోట్ల రూపాయలు మట్టిపాలవుతున్నాయి. కేవలం లెక్కల కోసమే మొక్కలు అన్నట్లు పరిస్థితి తయారైందన్నా విమర్శలున్నాయి. నర్సరీల్లో ఒక మొక్క పెంపకానికి ప్రభుత్వం రూ.100 నుంచి రూ.150వరకు ఖర్చు చేస్తోంది. ఇక మొక్క నాటేందుకు తీసిన గుంతకు రూ.8, మొక్కను నాటినందుకు రూ.4, ఏడాదిలో పది నెలల పాటు మొక్కలకు నీళ్లు పోసినందుకు ఒక్కో మొక్కకు ఎత్తు,వయస్సును బట్టి రూ.8 నుంచి రూ.10వరకు వ్యయం చేస్తున్నారు. ఇందుకోసం ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు ఎనిమిది విడతల్లో 10కోట్ల మొక్కలు నాటగా ప్రభుత్వం రూ.200కోట్లకు పైగా వ్యయం చేసింది. భద్రాద్రి జిల్లాలో ఎనిమిదేళ్లలో మొత్తం 10.94కోట్ల మొక్కలు నాటగా ఈ జిల్లాలోనూ సుమారు రూ.200కోట్లు ఖర్చు చేశారు. నాటిన మొక్కల్లో వాటిలో 76శాతం మాత్రమే బతికాయని అధికారులు చెబుతున్నారు. కానీ వాస్తవంగా 50లోపే మొక్కలు బతికి ఉన్నాయన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. 9వ విడత హరితహారంలో జిల్లాలో 65లక్షల మొక్కలు నాటాలనే లక్ష్యంతో సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. కోనోకార్పస్ మొక్కలతో పర్యావరణానికి హాని కొనోకార్పస్ మొక్కలు ఏపుగా ఎదుగుతాయని, నీరు లేకుండా బతుకుతాయని, జంతువులు సైతం తినవనే ఉద్దేశ్యంలో హరితహారం 5, 6, 7వ విడత కార్యక్రమాల్లో జిల్లాలో విరివిగా కొనొకార్పాస్ మొక్కలు నాటారు. ఆంధ్రప్రదేశ నుంచి ప్రత్యేకంగా పోటీపడి మరీ లారీలకు లారీలు ఈ మొక్కలను ఉమ్మడి జిల్లాలో దింపారు. ఐఏఎస్ అధికారులు సైతం ఇటువంటి మొక్కలనే తెప్పించారు.. నాటారు. ఖమ్మంనగరంలోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాల నుంచి జనసామర్థ్యం అధికంగా ఉండే కూడళ్లు, ఎన్నెస్పీ వాకింగ్ ట్రాక్‌లలోనూ ఈ కోనోకార్పస్ మొక్కలనే అధికంగా నాటారు. ఇక గ్రామ పంచాయతీల్లో ప్రతి వీధితో పాటు పంచాయతీకార్యాలయాల చుట్టూ ఈ మొక్కలనే నాటారు. కానీ పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రకృతి ప్రేమికులు మాత్రం కోనోకార్పస్ మొక్కలు ప్రకృతికి హానికరమని నెత్తినోరు కొట్టుకొని చెబుతున్నా అధికారులు మాత్రం ఏమాత్రం పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు సైతం తమ ఫోన్ల ద్వారా కోనోకార్పస్ మొక్కల వల్ల కలిగే నష్టాలను తెలుచుకొని వాటిని తొలగించాలని పంచాయతీ పాలకవర్గాలతో గొడవలు పడుతున్నారు. కానీ సర్పంచలు మాత్రం వాటిని తొలగించటానికి ముందుకు రావటం



లేదు. ఈ మొక్కలు నాటిన చోట్ల వీటి వేర్లు భూమిలోని పైప్‌లైన్లను దెబ్బతీయడంతో పాటు భూమిలోని నీటి నిల్వను అధికంగా తీసుకోవడంతో పాటు క్యాన్సర్, శ్వాసకోశ సంబంధ వ్యాధులకు ఈ మొక్కలు కారణమవు తున్నాయని ప్రకృతి ప్రేమికులు వాపోతున్నారు. ప్రతి ఏటా నాటిన చోటే మళ్లీ మళీ.. హరితహారం పథకంలో ఒకచోట మొక్క నాటిన తర్వాత ఆ మొక్కను జీయో ట్యాగింగ్ చేసి ఆ ప్రాంతాన్ని, మొక్కనీ నమోదు చేయాలి. కానీ జిల్లాలో ఒక మొక్క నాటిన ప్రాంతంలోనే ప్రతీ ఏటా మొక్కలను నాటుతున్నారు. 'గతంలో నాటిని మొక్కల స్థానంలో చెట్లు ఉండాలి కదా' అనే ఆలోచన కూడా జిల్లా అధికారులకు ఎందుకు రావడం లేదో అర్థం కావడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తు న్నారు. రెండేళ్ల వరకు డబ్బులు పొందుతున్న ప్రభుత్వ శాఖలు సైతం ఒకసారి మొక్కలు నాటిన కాల్వలు, ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీలు, పల్లె, పట్టణ బృహత వనాల్లోనే మళ్లీ మొక్కలు నాటుతుండడం కొసమెరుపు.

# పెండింగ్‌లో రూ. 221.28 కోట్లు

సిద్దిపేట : జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సంబం ధించి ప్రభుత్వం రైతులకు ఇంకా రూ. 221.28 కోట్లు చెల్లించాల్సి ఉంది. జిల్లా వ్యాప్తంగా 418 కొనుగోలు కేంద్రాల్లో 75,328 మంది రైతులు 3.39 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయించగా రైతులకు మొత్తం రూ. 698 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ. 476.72 కోట్లు మాత్రమే చెల్లించింది. అకాల వర్షాలకు నష్టపోగా మిగిలిన పంటను విక్రయిస్తే, నెలరోజులు దాటినా ఖాతాల్లో డబ్బులు జమకాకపోవడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు.

తప్పని అధిక వడ్డీ అప్పులు...

డబ్బులు రాకపోవడంతో ఖరీఫ్ పెట్టుబడిపై కోసం రైతులు దిగులు పడుతున్నారు. ధాన్యం అమ్మిన సొమ్ము రాక, ప్రభుత్వం ఇస్తానన్న పెట్టుబడి సాయం అందక అవస్థలు ఎదుర్కొంటున్నారు. పెట్టుబడి కోసం అధిక వడ్డీకి అప్పు చేయక తప్పడం లేదు. వందకు రూ. 2 నుంచి రూ.3 వరకు వడ్డీ చెల్లించేందుకు వ్యాపారులకు అగ్రిమెంటు రాసి ఇవ్వాల్సి వస్తోంది. కొన్నిచోట్ల రూ. 5 నుంచి రూ. 10 వరకు వడ్డీలకు రుణాలు తీసుకుంటున్నారు.

స్కూల్ ఫీజులు, పుస్తకాలకు డబ్బులేక...

ఏటా ధాన్యం అమ్మిన డబ్బులు మే రెండో వారంలోగానే రైతుల ఖాతాల్లో జమ అయ్యేవి. ఈ ఏడాది జాప్యం కావడంతో అన్నదాతకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. ఓవైపు వానాకాలం ముంచుకొస్తుండగా, మరోవైపు పిల్లల స్కూల్ ఫీజులు, పుస్తకాలకు చేతిలో డబ్బుల్లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డబ్బులు ఎప్పటివరకు వస్తాయనే విషయాన్ని అధికారులు కూడా స్పష్టంగా చెప్పడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ధాన్యం డబ్బులను వెంటనే ఖాతాల్లో జమ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

విత్తనాలు కొందామంటే చిల్లిగవ్వలేదు...

– శ్రీనివాస్ రెడ్డి, రైతు, పుల్లూరు

మా ఊర్లోని కొనుగోలు కేంద్రంలోనే నెల కిందట 55 క్వింటాళ్ల ధాన్యం అమ్మిన. మొత్తం రూ. 1.13 లక్షలు రావాలె. ఇప్పటివరకు రాలేదు. వానాకాలం సీజన్ మొదలై అందరూ విత్తనాలను కొంటున్నరు. నా దగ్గర డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నా. ఇప్పటికైనా అధికారులు కరుణించి డబ్బులను వెంటనే జమ చేయాలి.

రెండు రోజుల్లో డబ్బులు జమ చేస్తాం...–హరీశ్ డీఎం, పౌర సరఫరాల శాఖ

జిల్లాలో 418 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా యాసంగి సీజన్‌లో 75,328 మంది రైతుల నుంచి 3.39 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ఒక్కరోజే రూ. 210 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశాం. ఇప్పటి వరకు రూ.476.72 కోట్లు చెల్లించాం. మరో రూ.221.28 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు జమ చేస్తాం.

# బడి బస్సులు భద్రమేనా?




జనగామ : మండుతున్న ఎండల్లో బడులు ప్రారంభం కావడంతో బడి బస్సులకు ఫిట్‌నెస్ ఓకేనా అని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఎండల మూలంగా సెలవులు పొడిగిస్తారనుకుంటే దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో ప్రభుత్వం మండుటెండల్లో బడులు నడుపుతోంది. దీంతో విద్యార్థులకు స్కూల్ బస్సులు తప్పితే మరో మార్గం లేకుండా పోయింది. చాలా ప్రైవేటు పాఠశాలలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి విద్యార్థులు బస్సులోనే వస్తుంటారు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులు తిప్పితే ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని వాపోతు న్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 203 ప్రైవేటు పాఠశాలలకు సంబంధిం చిన బడి బస్సులుండగా కేవలం 120 బస్సులకు మాత్రమే ఫిట్‌నెస్ జరిగింది. ఇంకా 83 బస్సుల ఫిట్‌నెస్ పెండింగ్ లో ఉంది.

బస్సులు జాగ్రత్తగా నడపాలి ...

ప్రైవేటు పాఠశాలలు ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు విద్యార్థుల కోసం బస్సులు నడుపుతున్నాయి. ఏ చిన్న ప్రమాదం సంభవించినా జరిగే నష్టాన్ని ఎవ్వరూ ఊహించలేరు. స్కూలు బస్సులు లేకపోతే బయట తిరిగే బస్సులు, వ్యాన్లు, ఆటోలను ఆశ్రయిస్తారు. ప్రైవేటు బస్సుల్లో విద్యార్థుల ప్రయాణం అంతా సేఫ్ కాకపోయినా చాలా మంది తల్లిదండ్రులు తప్పనిసరి పరిస్థితుల్లో పంపుతున్నారు. యేటా జూన్‌లో పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి ప్రైవేటు పాఠశాలల బస్సులు ఫిట్‌నెస్ టెస్టు చేయించుకోవాలి. బస్సులు, వ్యాన్ల స్థితి సజావుగా ఉంటేనే విద్యార్థుల తరలింపునకు రవాణాశాఖ అధికారులు అనుమతించాల్సి ఉంటుంది.స్కూల్ బస్సుల నిబంధనలు ఇలా..స్కూల్ బస్సుకు పాఠశాల పేరు, ఫోన్ నెంబర్, చిరునామా, బస్సు ఎడమ వైపు పూర్తిగా కనిపించేలా ఉండాలి.బస్సు, వ్యాన్‌కు రెండు వైపులా మిర్రర్స్ ఉండాలి.డ్రైవర్ వయస్సు 60 ఏళ్లకు మించరాదు.డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.డ్రైవర్ కూర్చునే సీటు ముందు కాన్‌కేవ్ మిర్రర్ ఉండాలి. ఆ మిర్రర్‌లో బస్సులో ఉన్న వారందరూ కనిపిస్తారు.డ్రైవర్లు మూడు నెలలకోసారి షుగర్, బీపీ, గుండె పరీక్షలు చేయించుకోవాలి.ప్రతీ బస్సుకు ఒక అటెండర్ ఉ ండాలి..బస్సులో అగ్నిప్రమాద నివారణ పరికరాలు అందుబాటులో ఉండాలి. బస్సులకు విధిగా తలుపులు ఉండాలి.కిటికీలకు మధ్య రెండు లోహపు కడ్డీలు ఉండాలి.విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడూ, దిగేటప్పుడూ అటెండెన్స్ తీసుకోవాలి.స్కూల్ బ్యాగులు పెట్టుకునేందుకు సీటు కింద బుక్స్, ర్యాక్స్ ఏర్పాటు చేయాలి.ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలి.అగ్నిమాపక యంత్రం తప్పనిసరిగా ఉండాలి.సీట్లు అద్దాలు, టైర్లు తదితర సామాగ్రి అన్ని సక్రమంగా ఉన్నాయా? లేదా అనేది సరిచూసుకోవాలి.స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం : సింగం శ్రీనివా సరావు, డీటీవో స్కూల్ బస్సుల పట్ల స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తాం. ఫిట్‌నెస్ లేకుండా తిరిగే స్కూల్ బస్సుల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రైవేటు పాఠశాలల బస్సులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి. భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పాఠశాలల బస్సులు నడపాలి. అనుభవం ఉన్న డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి. తల్లిదండ్రులు కూడా బస్సుల స్థితిపై ఫీడ్‌బ్యాక్ తీసుకొని పాఠశాలల యాజమాన్యాలకు రిమార్కులు తెలియజేయాలి. ప్రమాదాలు జరుగకుండా పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు, తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.విద్యార్థుల భద్రత ప్రధానం : కె.రాము, డీఈవో విద్యార్థులకు చదువు ఎంత అవసరమో అంతకన్నా స్కూల్ బస్సుల భద్రత ముఖ్యం. విద్యార్థులు స్కూల్‌కు వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు యాజమాన్యాలు బాధ్యత వహిం చాల్సి ఉంటుంది. బస్సులకు ఫిట్‌నెస్ చేయించు కుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. జిల్లాలో 586 ప్రభుత్వ పాఠశాలలుండగా 110 ప్రైవేటు పాఠశాల లు ఉన్నాయి. తల్లిదండ్రులు బస్సుల భద్రతపై అవగాహన కలిగి ఉండాలి.

# తెరిస్తే తెర.. మూస్తే బోర్డు

బేల : సర్కారు పాఠశాలల్లో కార్పొరేట్ తరహాలో సౌకర్యాలు మెరుగుపడుతున్నాయి. 'మన ఊరు – మన బడి' పథకంలో భాగంగా పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి రాగా తాజాగా దృశ్య బోధనకు సన్నాహాలు చేస్తున్నారు. ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ టచ్‌స్క్రీన్ టీవీల ద్వారా దృశ్య బోధన అందించేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలకు డిజిటల్ టీవీలు, విద్యుత్తు సదుపాయం కోసం సౌర పలకలు అమర్చుతున్నారు. ఈ నెల 20 నుంచి డిజిటల్ బోధన అమల్లోకి రానుంది. జిల్లాలో తొలివిడత లో 'మన ఊరు – మన బడి' కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నారు. పనులు పూర్తి చేసి ఆధునిక సదుపాయాలను విద్యార్థులకు అందుబాటులో తీసుకురావాలని అధికారులు యోచిస్తున్నారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ బోధన అమలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. దీనికి తెలంగాణ స్టేట్ టెక్నోలాజికల్ సర్వీసెస్(టీఎస్‌టీఎస్) సాయాన్ని తీసుకుంది. 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఐఎఫ్‌ఎస్(ఇంటరాక్టివ్ ఫ్లాట్ స్క్రీన్) టీవీల ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పద్ధతిలో బోధనకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మొదటి దశలో 56 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ పరికరాలు అందజేశారు.

ఒక్కో బడికి రూ.10.59 లక్షల పరికరాలు

డిజిటల్ బోధనలో భాగంగా ఎంపిక చేసిన పాఠశాలలకు పరికరాలు చేరాయి. తరగతి గదుల మరమ్మతులు, రక్షణ వసతులతో సిద్ధంగా ఉన్న 8, 9, 10 తరగతి గదుల్లో వీటి బిగింపు ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే జిల్లాలో 56 పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేసినట్లు విద్యాశాఖ అధికారులు ధ్రువీకరించారు. కొన్ని చోట్ల సాంకేతిక కారణాలతో ప్రారంభం కావాల్సి ఉంది. ప్రతి పాఠశాలకు రూ.10.58 లక్షల విలువైన 75 అంగుళాల ఇంటరాక్టివ్ ఫ్లాట్ స్క్రీన్, ఒపీఎస్ మెటల్ ఫ్రేమ్, 2 కేవీఏ ఆన్‌లైన్ యూపీఎస్ ఆరు బ్యాటరీలు, ఇతర పరికరాలు పాఠశాలలకు పంపిణీ చేశారు. దాదాపు



అన్నీ పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేశారు. విద్యుత్తు సరఫరా లేకున్నా ఆరుగంటల పాటు బ్యాక్‌అప్‌తో బ్యాటరీలు పని చేస్తాయి. టీవీకి ఇరువైపులా గ్రీన్ చాక్‌బోర్డు ఏర్పాటు చేశారు. ఇది బోధనకు ఉపయోగపడటంతో పాటు టచ్‌స్క్రీన్ టీవీకి రక్షణగా ఉండేటట్లు బిగించారు. యూట్యూబ్, యాప్‌ల సాయంతో పాఠాలు బోధించేందుకు వైఫై(ఇంటర్‌నెట్) వ్యవస్థ అందుబాటులో ఉంచనున్నారు. స్క్రీన్‌పై బోధన చేసే విధంగా ఇటీవల కొన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్లు విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. ఇలాంటి వ్యవస్థ కలిగిన ప్రైవేట్ పాఠశాలలు జిల్లాలో లేవు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరిగే అవకాశముందని జిల్లా అధికారులు భావిస్తున్నారు.

డిజిటల్ బోధనకు ఏర్పాట్లు పూర్తి – సుజాత్‌ఖాన్, సెక్టోరియల్ అధికారి, ఆదిలాబాద్

జిల్లాలో 56 ఉన్నత పాఠశాలలను ఎంపిక చేయగా ఒక్కో దాంట్లో మూడు గదుల చొప్పున 56 డిజిటల్ టచ్‌స్క్రీన్ టీవీలు, గ్రీన్ బోర్డులు బిగించే ప్రక్రియ పూర్తయింది. సాంకేతిక కారణాలతో కొన్ని చోట్ల పూర్తికావాల్సి ఉంది. తొలి విడతలో 22 ఉన్నత పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయుల చొప్పున ఇటీవల శిక్షణ ఇచ్చాం. మిగతా వారికి త్వరలో ఇస్తాం. ఈ నెల 20న విద్యా దినోత్సవం సందర్భంగా డిజిటల్ బోధనను ప్రారంభిస్తాం.

# అద్దాలు సరే.. ఆపరేషన్లు ఎప్పుడు?

రంగారెడ్డి : ప్రజల్లో కంటిచూపు సమస్యను నివారించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం జిల్లాలో ముగిసింది. ప్రతీ నలుగురిలో ఒకరికి కంటి సమస్య ఉన్నట్లు తమ పరీక్షల్లో వైద్య బృందాలు గుర్తించాయి. దగ్గరి చూపు సమస్య ఉన్నవారికి రీడింగ్ అద్దాలు ఇవ్వగా దూరపు చూపు, ఇతర దృష్టి సమస్య అధికంగా ఉన్నవారికి ప్రిస్క్రిప్షన్ అద్దాలకు రెఫర్ చేసి ఆర్డర్ అనంతరం వచ్చిన వాటిని పంపిణీ చేస్తున్నారు. దృష్టి లోపం తీవ్రంగా ఉన్న వారికి ఆపరేషన్లు చేయాల్సి ఉన్నా.. నగరంలోని సరోజినిదేవి కంటి ఆస్పత్రికి వెళ్లి ఆపరేషన్ చేయించుకోవాలని చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. మొత్తానికి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని కేవలం అద్దాల పంపిణీకే పరిమితం చేశారు. ఆపరేషన్లు అవసరమైన వారికి వైద్య శిబిరాలు నిర్వహించకపోవడం, వారిని ఆస్పత్రులకు తరలించకపోవడంతో అలాంటి సమస్యలున్న వారు కంటి వెలుగు క్యాంపులకు రావడం లేదు. 18ఏళ్ల పైబడిన వారికే నేత్ర పరీక్షలు నిర్వహించగా ఎక్కువగా 40ఏళ్ల పైబడిన వారిలో దూరపు, దగ్గరి చూపు సమస్యలున్నట్లు గుర్తించారు. 50ఏళ్ల పైబడి వారిలో చాలా మందికి ఆపరేషన్లు అవసరం ఉన్నట్లు నిర్ధారించారు.

కళ్లద్దాల పంపిణీతో సరి!

జిల్లాలో 558గ్రామ పంచాయతీల్లో 80 బృందాలు 640 వైద్య సిబ్బంది వంద రోజుల పాటు గ్రామాల్లో క్యాంపులు నిర్వహించారు. 8,50,879మందికి కంటి పరీక్షలు చేసిన దగ్గరి చూపు సమస్యన్న 1,05,379 మందికి రీడింగ్ అద్దాలు అందజేశారు. 95,057మందికి ఇతరత్రా కంటి సమస్యలున్నట్లు గుర్తించారు. వారిలో 60,731మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఇవ్వగా మరో 34,326 మందికి కళ్లద్దాలివ్వడం పెంగింగ్ పెట్టారు.

పరీక్షలకే పరిమితం అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో ఆపరేషన్ల ఊసే లేదు. కంటి పరీక్షలు చేసిన తర్వాత ఆపరేషన్లు అవసరం అనైనా చెప్పలేదు. కండి ఆపరేషన్లు అసవరమున్న వారికి ఎలాంటి ప్రత్యేక క్యాంపులూ నిర్వహించలేదు. దీంతో చాలా మంది ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ తీసుకొని ఊరుకున్నారు. కంటి చూపు, ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరకుతుందనే ఆశతో కంటి వెలుగు శిబిరాలకు వెళ్లిన ప్రజలకు నిరాశే మిగిలింది. తీవ్ర కంటి సమస్యలున్నా టాబ్లెట్లు, డ్రాప్స్‌తో సరిపెట్టారు. ఎలాగూ ఆపరేషన్లు చేయడం లేకుకాదని అలాంటి వారి వివరాలనూ వైద్యాధికారులు రికార్డు చేయలే దు. ఆపరేషన్లు ఎప్పుడు చేస్తారని రోగులు అగిగితే ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదంటూ మొహంమీదే చెప్పేస్తున్నారు.

ఆపరేషన్ల కోసం నిరీక్షణ

మొదటి విడత కంటి వెలుగులో ఆపరేషన్లకు గుర్తించిన పేదలు ఇంకా ఎదురు చూస్తున్నారు. కంటి శుక్లం, బిందు, పొర, మెల్లకన్ను తదితర లోపాలున్న వారిని పుష్పగిరి, సరోజిన తదితర కంటి ఆస్పత్రులకు రెఫర్ చేసి ఊరుకున్నారు. ఆపరేషన్లు మాత్రం చేయించలేదు. కంటి వైద్య చికిత్సలకు జిల్లాలో 25 నోడల్ అసుపత్రులను ప్రభుత్వం గుర్తించింది. వాటిలో ఒకటి రెండు మినహా అన్నీ ప్రవేట్ ఆసుపత్రులే. మొదటి విడత కంటి వెలుగు కార్యక్రమంలో 8,60,898 మంది పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 58,230 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. 8 వేల మందికి శస్త్ర చికిత్స చేయించారు. 50,230 మందికి శస్త్రచికిత్సలు చేయాల్సి ఉంది. వీరు రెండేళ్లుగా ఎదురు చూస్తున్నారు. బాధ పడలేక కొందరు ప్రైవేట్ ఆస్పత్రులో చికిత్సలు చేయించుకున్నారు. ఆపరేషన్ల కోసం అందుబాటులో ఉన్న వైద్యులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు.

కంటిలో పొర వచ్చింది : కట్ట వెంకటమ్మ, నల్లచెరువు, మాడ్గుల మండలంకళ్లు సరిగ్గా కన్పిస్తలేవని కంటి వెలుగులో కంటి పరీక్ష చేయించుకున్నా. కంటిలో పొర వచ్చిందని డాక్టర్లు చెప్పారు. మందులిచ్చి వేసుకోమన్నారు. కంటి పొర పోవాలంటే సరోజినిదేవి కంటి ఆస్పత్రికి వెళ్లి ఆపరేషన్ చేసుకోవాలని సూచించారు. డాక్టర్లు పట్టించుకొని ఆపరేషన్ చేయిస్తే బాగుండు.

ఆపరేషన్ చేయించుకొమ్మన్నారు : కుమ్మరి చంద్రయ్య, హిమాయత్‌నగర్, మొయినాబాద్ మండలం

కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకున్నా. అక్కడ డాక్టర్లు చుక్కల మందు ఇచ్చారు. అద్దాలైనా ఇవ్వలేదు. కండ్లలో పొర వచ్చిందని, ఆపరేషన్ చేయించుకోవాలని తెలిపారు. డబ్బులుంటే ఆపరేషన్ చేయించుకునేవాళ్లం. మేం పేదలం. మాలాంటి వారికి ప్రభుత్వమే ఆపరేషన్ చేయించాలి.

విజయవంతంగా పూర్తి చేశాం : వెంకటేశ్వర్‌రావు, జిల్లా వైద్యాధికారి

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా పూర్తిచేశాం. వంద రోజుల పాటు జిల్లాలో కంటి వెలుగు క్యాంపులను నిర్వహించాం. వైద్య, ఆరోగ్యశాఖతో పాటు వివిధ శాఖల ఉద్యోగుల సహకారంతో కంటి సమస్యలతో బాధపడే వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు పంపిణీ చేశాం. కంటి వెలుగు కార్యక్రమా నికి జిల్లాలో మంచి స్పందన వచ్చింది. ఆపరేషన్ల విషయంలో ప్రభుత్వం సూచించిన మేరకు కార్యాచరణ అమలు చేస్తాం.

# మూగవేదన పట్టించుకోరేం?

ఉట్నూరు : మూగజీవాల బాధ పట్టించుకునే వారే కరవయ్యారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధులకు చికిత్స అందించే వైద్యశాలల పరిస్థితి దయనీయంగా మారింది. చిన్నపాటి వర్షం కురిసినా కూలిపోయే దుస్థితి దాపురించింది. వెరసి మందులు ఎక్కడ నిల్వ ఉంచాలో తెలియని పరిస్థితి ఏర్పడింది. అడవుల జిల్లాగా పేరుగాంచిన ఆదిలాబాద్‌లో పశువైద్యం గాలిలో దీపంగా మారింది. జిల్లాలోని 9 ఆసుపత్రుల పరిస్థితి పూర్తి అధ్వాన ంగా మారింది. భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. మరికొన్ని ఇలాంటి పరిస్థితిలో ఉండగా అందులో విధులు నిర్వర్తించడం సిబ్బందికి ఇబ్బంది కరంగా మారింది. మందులు నిల్వ చేసుకునే పరిస్థితి లేదు. నూతన భవ నాలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపిస్తున్నా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. వెరసి మూగజీవులకు నాణ్యమైన వైద్య సేవలు అందడం లేదు.

గదుల్లోకి వర్షపు నీరు..

ఇది బోథ్ మండలంలోని సొనాల పశువైద్యశాల. భవనం పూర్తిగా శిథిలావ స్థకు చేరి ప్రమాదకరంగా మారింది. వర్షపు నీరు గదుల్లోకి రావడంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మందులను నిల్వ చేసే పరిస్థితి లేదు. విధులు నిర్వర్తించే సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు.

ప్రమాదకరంగా మారి..ఇది ఉట్నూరు మండల కేంద్రంలోని పశువైద్యశాల. శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. చిన్నపాటి వర్షం కురిసినా మందులను నిల్వ చేయడం కష్టమే. వర్షాకాలంలో సిబ్బంది ఉండేందుకు జంకుతున్నారు. ఏజెన్సీ ప్రాంతం కావడంతో గిరిజన ప్రాంతాలకు చెందిన ఆదివాసీ, గిరిజనులు తమ పశువులకు వైద్య సేవలు అందించాలంటే ఇక్కడికే తీసుకురావాలి. అలాంటి పరిస్థితిలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలంటే నూతన భవనం మంజూరు చేయాలని స్థానికులు కోరుతు న్నారు.ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాం – కిషన్, జిల్లా పశు వైద్యాధికారిజిల్లాలో శిథిలావస్థకు చేరిన భవనాల వివరాలను ప్రభుత్వానికి నివేదించాం. నూతన భవనాలు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటాం.

# పూర్తయిన ఇళ్లు.. అనుమానాలు కోకొల్లలు

నిర్మల్ : పేదలు వారి కలల సౌధమైన రెండు పడకగదుల ఇళ్ల కోసం లబ్ధిదారులు నానా పాట్లు పడాల్సి వస్తోంది. ప్రభుత్వం ప్రకటించిన తొలి జాబితాలో పేరున్నా.. సర్వేకోసం వచ్చిన అధికారుల దగ్గరున్న జాబితాలో అవి లేకపోవడం.. కొందరి దరఖాస్తు పత్రాలు మాయమవడం విస్మయాన్ని కలిగిస్తున్నాయి. దీనిపై లబ్ధిదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయం సమీపంలోని రెండు ప్రాంతాల్లో 1,380 రెండు పడక గదుల ఇళ్లు (జీ ప్లస్ 2) నిర్మాణాలు పూర్తి చేశారు. వీటిని పట్టణంలోని 42 వార్డుల్లో నివసిస్తున్న పేద లబ్ధిదారులకు వచ్చే దసరా పండగ రోజు ఇళ్లు కేటాయించాలని అధికారులు నిర్ణయించారు. ఏడాది క్రితం అన్ని వార్డుల్లోని పేదల నుంచి దరఖాస్తులు స్వీకరించి విచారణ చేసి తుది జాబితాను వెల్లడించారు. ఆ జాబితాపై అభ్యంతరాలు రావడంతో మళ్లీ రీ సర్వే ప్రక్రియను కొనసాగిస్తున్నారు. ఈ అవకాశాన్ని తమకు అనుకూలంగా మలుచుకునేందుకు కొంతమంది ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఆయా వార్డుల జాబితాను తీసుకుని పేర్లున్న వారి వద్దకు వెళ్లి మీకు ఇల్లు మంజూరు కావాలంటే కొంత ముట్ట జెప్పాల్సిందేనని, జాబితాలో పేరు లేకపోతే మీ పేరు ఉండేలా చూస్తాం. ఇల్లు ఇప్పిస్తాం.. డబ్బులు ఇవ్వాలని నమ్మిస్తున్నారు. వారి మాటలు నమ్ముతున్న కొంతమంది అమాయక డబ్బులు ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చుకుంటున్నారు.

"మీకు ఉండటానికి ఇల్లు ఉంది. అయినా రెండు పడక గదుల ఇల్లు అవసరం ఉంటే చెప్పండి.. మీ పేరు జాబితాలో ఉండేట్లు చేస్తాం.. ఇల్లు ఇప్పించే బాధ్యత మాది.. ఇందుకు రూ. లక్ష అవసరం.. ఇప్పుడు రూ.50 వేలు.. ఇంట్లోకి వెళ్లిన తర్వాత మరో రూ.50 వేలు ఇవ్వాల్సి ఉంటుంది." అంటూ పట్టణంలోని కొన్ని వార్డుల్లో లబ్ధిదారులను నచ్చజెప్పు డబ్బులు అడుగుతున్నారు. కొంతమంది స్థానిక రాజకీయాలతో సంబంధం ఉన్న వ్యక్తులు. మరికొన్ని చోట్ల ప్రత్యక్షంగా స్థానిక ప్రజాప్రతినిధులే డబ్బులు అడుగుతుండటం గమనార్హం.

పట్టణంలోని 39 వార్డుకు చెందిన 210 మంది రెండు పడక గదుల కోసం గతంలోనే దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 55 మంది అర్హులు ఉన్నట్లు అధికారుల విచారణలో తేలింది. అన్ని వార్డుల్లోనూ జాబితాపై అభ్యంతరాలు రావడంతో మళ్లీ సర్వే చేయించాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఈ రెండు వార్డుల్లో జాబితాలో ఉన్న వారిలో అందరినీ సర్వే చేయకుండా కొందరిని చేసి.. మరికొందరిని చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో విచారణ చేసిన సమయంలో అద్దె ఇంట్లో ఉన్నా.. ఇల్లు ఉందని రాసుకుని వెళ్లిపోయారని కొంతమంది లబ్ధిదారులకు ఉన్నతాధికారులకు విన్నవించారు. తమకు రెండు పడక గదుల ఇళ్లు మంజూరు చేయించాలని కోరారు.ఈ చిత్రంలో ఉన్న మహిళ పేరు వొల్లెపు సుజాత. పట్టణంలోని భాగ్యనగర్ ప్రాంతం. రెండు పడక గదుల ఇళ్ల మంజూరు జాబితాలో 136 సీరియల్ నెంబరుతో ఈమె పేరుండటంతో ఎంతో సంతోషించింది. రోజూ కూలి పనులు చేసుకునే తమకు సొంతింటి 'కల' నెరవేరుతుందని ఆ కుటుంబం ఆనంద పడింది. ఇంతలోనే సర్వే చేపట్టడానికి వచ్చిన అధికారి తీసుకొచ్చిన జాబితాలో పేరున్నా.. దరఖాస్తు లేదని చెప్పడంతో ఒక్కసారిగా విస్తుపోయింది. ఏం చేయాలో తెలియక ఉన్నతాధికారులకు విన్నవించింది. తమకు డబ్బులు ఇచ్చేంత స్తోమత లేదని, కొంతమంది వ్యక్తులు తన దరఖాస్తును కావాలనే తొలగించాలని ఆవేదన వ్యక్తం చేసింది. సదరు అధికారి సర్వే చేయకుండానే తిరిగి వెళ్లిపోయాడని, పేదమైన తమకు ఇల్లు ఇప్పించాలని వేడుకుంది.

మా పేర్లు కంశెట్టి లక్ష్మి, గోరె లక్ష్మి. పట్టణంలోని వొడ్డెర కాలనీలో ఉంటున్నాం. రోజూ కూలీ పనులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నాం. ఉండటానికి ఇల్లు లేవు. రెండు పడక గదుల ఇల్లు కోసం గతంలో దరఖాస్తు చేసుకున్నాం. సర్వే చేశామని చెబుతున్నా.. జాబితాలో పేర్లు లేవు. మా ప్రాంతంలోనే ఓ ఇంట్లో ముగ్గురి పేర్లు జాబితాలో ఉన్నాయి. సర్వే కోసం వచ్చిన అధికారులను అడిగితే తమకేం తెలియదని, ఇక్కడున్న వారు ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా సర్వే చేస్తున్నామని వెళ్లిపోయారు. మాలాంటి పేదలకు న్యాయం చేయాలి.

## సర్కారు వైద్యమే దిక్కు.. పట్టించుకుంటే ఒట్టు

నిర్మల్ : జిల్లాలో ఎక్కువ మంది గిరిజనులే. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే కావడంతో అడవి బిడ్డలకు సర్కారు వైద్యమే దిక్కు. ఎంత పెద్ద సమస్య అయినా ప్రభుత్వ ఆసుపత్రికే వెళతారు. అక్కడ కాదంటే దేవుడిపై భారం వేస్తారు తప్ప ప్రైవేటుకు వెళ్లే సాహసం ఎవరూ చేయరు. కానీ ఇక్కడి ఆసుపత్రుల్లో సరిపడా వైద్య సిబ్బంది లేక గిరిపుత్రులకు ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా ఏజెన్సీ మండలాల్లో సమస్య తీవ్రంగా ఉంది. ఐటీడీఏ ఉట్నూర్ పరిధిలోని ఆసుపత్రులను పటిష్ఠం చేయాల్సిన పాలకులు పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో ఆదివాసీలకు మెరుగైన వైద్యం అందడం లేదు.

ఏజెన్సీ మండలాలైన జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, కెరమెరి, తిర్యాణిలో ఏటా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇక్కడి మండలాల్లో వైద్యులు, నర్సులు, ఏఎన్ఎం, పర్యవేక్షకులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర సిబ్బంది కలిపి 60కు పైగా ఖాళీలున్నాయి. దీంతో అత్యవసర వేళల్లో దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది.

అన్నిచోట్లా అరకొర సిబ్బంది..

జైనూర్, సిర్పూర్(యు), లింగాపూర్, కెరమెరి, తిర్యాణి మండలాల్లో రెండు ఉన్నత శ్రేణి ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ప్రాథమిక కేంద్రాలు ఆరు ఉండగా.. వాటిలో 24 గంటలు పనిచేసే పీహెచ్‌సీలు నాలుగు ఉన్నాయి. దీంతోపాటు 29 ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా సేవలందిస్తున్నారు. ఆయాచోట్ల 18 మంది వరకు వైద్యాధికారులు ఉండాల్సింది.. కేవలం ఎనిమిది మందితో నెట్టుకొస్తున్నారు. 10 మంది వైద్యాధికారుల పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. 16 మంది రెండో ఏఎన్‌ఎంలు ఖాళీలు ఉండగా.. ఇందులో తిర్యాణి మండలంలో 10 ఖాళీలు ఉన్నాయి. ఏఎన్‌ఎం, సూపర్ వైజర్, హెల్త్ అసిస్టెంట్, ఫార్మాసిస్టులు, ల్యాబ్ అసిస్టెంట్ ఇలా మొత్తం 36 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. లింగాపూర్ ఆసుపత్రిలో అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో మండల ప్రజలకు అత్యవసర పరిస్థితిలో రోగులను జైనూర్, ఉట్నూర్, ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించడానికి జైనూర్ లేదా సిర్పూర్(యు) నుంచి 108 వాహనం వచ్చే వరకు వేచి చూడాల్సిన పరిస్థితి.

ప్రభుత్వానికి నివేదించాం..– ప్రభాకర్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి, కుమురం భీం జిల్లాఆసుప్రతుల్లో ఖాళీల వివరాలను ప్రభుత్వానికి నివేదించాం. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో నాణ్యమైన సేవలు అందజేస్తున్నాం. సిబ్బంది లేనిచోట అదనపు బాధ్యతలు అప్పగించి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. గిరిజన గ్రామాల్లో ఇప్పటికే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నాం.ప్రభుత్వానికి నివేదించాం..– ప్రభాకర్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి, కుమురం భీం జిల్లాఆసుప్రతుల్లో ఖాళీల వివరాలను ప్రభుత్వానికి నివేదించాం. ప్రస్తుతం ఉన్న సిబ్బందితో నాణ్యమైన సేవలు అందజేస్తున్నాం. సిబ్బంది లేనిచోట అదనపు బాధ్యతలు అప్పగించి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నాం. గిరిజన గ్రామాల్లో ఇప్పటికే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్నాం.

# చిగురిస్తున్న ఆశలు




నిర్మల్ :యాభై ఏడేళ్లు నిండినవారికి ఆసరా పథకం కింద పింఛన్ అందిస్తాం అని సీఎం కేసీఆర్ 2018లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఇన్నాళ్లుగా ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోక పోవడంతో పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న వారు నిరాశకు లోనయ్యారు. కాగా ఇటీవల ముఖ్యమం త్రి స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లోనే, అదీ ఆగస్టు 15నే రాష్ట్రంలో 10 లక్షల మంది కొత్త లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లు అందజేస్తామని ప్రకటించడం దరఖాస్తుదారులకు ఊరట కలిగిస్తోంది. 57 ఏళ్లు నిండిన వాళ్లు పెన్షన్ కోసం ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకొన్నారని, ఆ దరఖాస్తులు 10 లక్షలకు పైనే ఉంటాయని, వారందరికీ పెన్షన్లు ఇస్తామని చెప్పారు. ఈ ప్రతిపాదనకు గురువారం రాష్ట్ర క్యాబినెట్ కూడా ఆమోదం తెలిపింది. కేసీఆర్ ప్రకటించిన గడువు ఇంకా మూడు రోజులే ఉండడంతో దరఖా స్తుదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 12: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆగస్టు15 నుంచి పింఛన్లు మంజూరు చేస్తామని ప్రకటించడంతో దరఖాస్తుదారులకు ఆశలు రేకెస్తున్నాయి. పింఛన్లు ఎప్పుడొస్తాయా అని ఎదురుచూస్తున్న వారికి ముఖ్య మంత్రి ప్రకటన ఒకింత ఊరట కలిగిస్తోంది. 57ఏళ్లు నిండిన వారికి ఆసరా పింఛన్లు ఇస్తామని గతేడాది జూలైలో కేసీఆర్ ప్రకటించారు. ఈ మేరకు ఆగస్టులో వృద్ధాప్య పింఛన్ల అర్హత వయస్సు 57ఏళ్లకు తగ్గిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీంతో వెంటనే అదేనెల15నుంచి 31వరకు మీసేవా కేంద్రాల ద్వారా అర్హుల నుంచి దరఖాస్తులను తీసుకున్నారు. సెప్టెంబరులో దరఖాస్తుల పరిశీలన పూర్తయిన వెంటనే కొత్త పింఛన్ల మంజూరు జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అమలు కాలేదు. ఏడాది గడిచినా ఎవరికీ రాక పోవడంతో దరఖాస్తుదారులు నిరాశకు లోనయ్యారు. పాతపింఛన్ల పంపిణీకి ప్రభుత్వం పెద్దమొత్తంలో నిధులు వెచ్చిస్తున్నం దువల్ల కొత్తవి మరింత భారం అయ్యే పరిస్థితి ఉండడంతో ఇప్పట్లో ఇవ్వకపోవచ్చని దరఖాస్తుదారులు నిరాశకు లోనయ్యారు. ఈ తరుణంలో ముఖ్యమంత్రి ప్రకటన వారిలో ఆశలను చిగురింపజేసింది. నాలుగేళ్లుగా ఆగిన కొత్త పింఛన్లు..నాలుగేళ్లుగా ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేయడం లేదు. 57ఏళ్లు నిండిన వారి పింఛన్ల సంగతి పక్కన పెడితే వితంతువులు, దివ్యాంగులు, గీత, చేనేత కార్మికులు, బోదకాల బాధితులు, ఒంటరి మహిళలకు కూడా కొత్తవి మంజూరు కాలేదు. జిల్లాలో 57ఏళ్లు నిండిన వారు 16,518 దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 12,341మంది, వితం తువులు 3,120 మంది, దివ్యాంగులు 690మంది, గీతకార్మికులు 14మం ది, చేనేత కార్మికులు 24 మంది, బీడీ కార్మికులు ఐదుగురు, ఒంటరి మహిళలు 195మంది, ఫైలేరియా 129 మంది ఉన్నారు. కాగా ఇప్పటికే జిల్లాలో 45,337మంది ఆసరా పింఛన్ పొందుతున్నారు. వీటిలో వృద్ధు లు 16,397మంది, వితంతువులు 19,747మంది, దివ్యాంగులు 5,54 2మంది, గీత కార్మికులు 127మంది, చేనేత కార్మికులు 484మంది, ఫైలేరి యా బాధితులు 477మంది, ఒంటరి మహిళలు 2481మంది, బీడి కార్మికులు 82మంది ఉన్నారు.ప్రభుత్వానికి జాబితా పంపించాం..– సురేందర్, డీఆర్డీవో, ఆసిఫాబాద్‌జిల్లాలో తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారి జాబి తాను ప్రభుత్వానికి పంపించాం. జిల్లాలో 16,518మందిని అర్హులుగా గుర్తించాం. ప్రభుత్వం నుంచి జాబితా వచ్చిన వెంటనే పింఛన్లను మం జూరు చేస్తాం. కొత్త పింఛన్ల పంపిణీ విషయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నడుచుకుంటాం.

# రహస్య సర్వే



నిర్మల్ : గత కొన్నేళ్ల నుంచి రాజకీయ పైరవీలతో పాటు ఆర్థిక పరమైన, పరిపాలన పరమైన ఇబ్బందులతో అటకెక్కిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ ప్రక్రియకు ఎట్టకేలకు మోక్షం లభించబోతోంది. ఇప్పటికే జిల్లా కేంద్రమైన నిర్మల్‌లో పూర్తయిన దాదాపు 1400 ఇళ్లను పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇళ్లులేని నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఆలీ ఫారూఖీ తీసుకున్న నిర్ణయంతో రాజకీయ పైరవీలకు ఇక అడ్డుకట్ట పడబోతోంది. ఇందులో భాగంగానే అధికారులు సీరియస్‌గా కసరత్తు మొదలుపెట్టారు. ఇప్పటికే ఈ ఇళ్ల పంపిణీకి సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక పలుసార్లు వాయిదా పడింది. అడుగడుగునా రాజకీయ ఒత్తిళ్లు పెరిగిపోవడంతో డబుల్ బెడ్‌రూం ఇళ్ల ఎంపికతో పాటు పంపిణీ వ్యవహారం ఇటు ప్రజా ప్రతినిధులకు అటు అధికారులకు తీవ్రమైన ఇబ్బందులు సృష్టించింది. మొత్తం జిల్లాలో 2450 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కాగా.. మరో 2029 ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇందులో నుంచి ఒక్క నిర్మల్‌టౌన్‌లోనే 1460 ఇళ్లు పూర్తయ్యి రెండు..మూడేళ్లు కావస్తోంది. ఎలాగైనా వీటిని పంపిణీ చేయాలని అధికారులు సిద్ధమవుతున్నారు. రాబోయే దసరాపండుగ వరకు లబ్దిదారుల ఎంపికను పూర్తిచేసి ఎంపికైన వారికి ఆ ఇళ్లను అందజేయాలని నిర్ణయించారు. అయితే మొదటి నుంచి డబుల్ బెడ్‌రూం ఇళ్లపై ఆశలు పెట్టుకున్న స్థానిక మున్సిపల్ కౌన్సిలర్‌లకు షాక్ ఇచ్చే విధంగా జిల్లా కలెక్టర్ సరికొత్త నిర్ణయాన్ని తీసుకున్నారు. తమ వద్ద ఉన్న దరఖాస్తులను ఇప్పటికే స్క్రూటినీ చేసిన కలెక్టర్ 5248 దరఖాస్తులు అర్హతగా ఉన్నవి గుర్తించారు. ఇందులో నుంచి మరోసారి రీ వేరిఫికేషన్ చేసి ఏళ్ల నుంచి ఇళ్లు లేకుండా అద్దె ఇళ్లల్లో గడుపుతున్న వారికి గుర్తించాలని నిర్ణయించారు. దీనికోసంగానూ జిల్లా కలెక్టర్ మున్సిపల్ కౌన్సిలర్లు, అధికార పార్టీ నేతల ప్రమేయం లేకుండా చేసేందుకు రెవెన్యూ, మున్సిపల్, కో ఆపరేటివ్ శాఖలకు సంబంధించిన సిబ్బందితో వార్డుల వారిగా టీంలను ఏర్పాటు చేశారు. ఈ టీంలు రహస్యంగా దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి సర్వే జరుపుతున్నారు. వీరు ఆకస్మాత్తుగా తమ వద్ద ఉన్న దరఖాస్తుదారుల ఫోన్‌నంబర్‌లకు ఫోన్ చేసి మొదట వివరాలను తెలుసుకుంటున్నారు. ఆ తరువాత నేరుగా దరఖాస్తుదారుల ఇంటికి వచ్చి ఇంటి వివరాలను ఆరా తీస్తున్నారు. సొంతఇల్లా లేక... కిరాయిఇల్లా... అనే అంశాన్ని తెలుసుకుంటున్నారు. సర్వే ఆధారంగా కౌన్సిలర్‌లతో గాని, ఇతర టీఆర్ఎస్ నాయకులను దగ్గరికి రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మూడుశాఖల సిబ్బంది సర్వేటీంలో ఉన్న ఈ ఇంటింటా రహస్య సర్వే పూర్తి కానుందని చెబుతున్నారు. సర్వేపూర్తి కాగానే అర్హులైన లబ్దిదారుల జాబితాను సిద్ధం చేసి ఈ జాబితా వివరాలను సైతం రహస్యంగా ఉంచాలని నిర్ణయించినట్లు సమాచారం. దసరాపండుగకు వారం రోజుల ముందుగా లబ్ధిదారులకు డబుల్‌బెడ్ రూం ఇళ్లను పంపిణీ చేయనున్నట్లు తెలిసింది. పైరవీల అడ్డుకట్ట కోసమేకాగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన నాటి నుంచి అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు, మరికొంతమంది ప్రజా ప్రతినిధులు, నాయకులు డబుల్ బెడ్‌రూం ఇళ్లను తమ అనుచరులకు ఇప్పించుకునేందు కోసం పెద్దఎత్తున పైరవీలు మొదలుపెట్టారన్న ఆరోపణలు వచ్చాయి. రోజు రోజుకు ఒత్తిళ్లు పెరిగిపోవడంతో జిల్లా కలెక్టర్ ఈ రాజకీయ పైరవీలకు చెక్ పెట్టే దిశగా యాక్షన్‌ప్లాన్ రూపొందించారు. గతంలో వచ్చిన ఈ ఆరోపణలపై మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కూడా సీరియస్ అయ్యారు. ఈ నేపథ్యంలో నిర్మల్‌టౌన్ పరిధిలోని నిర్మాణం పూర్తి చేసుకున్న 1460 డబుల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులైన వారికే పంపిణీ చేయాలని నిర్ణయించారు. బంగల్‌పేట్‌లో 444 ఇళ్లు, నాగనాయిపేట్‌లో 1016 ఇళ్లను పంపిణీ చేయాలని భావిస్తున్నారు. మొత్తం ఇళ్లనిర్మాణం కోసం రూ.144 ఇప్పటి వరకు ఖర్చు చేయగా... మరో రూ.24 కోట్లను సంబంధిత కాంట్రాక్టర్‌లకు చెల్లించాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. డబుల్ బెడ్‌రూం ఇళ్లల్లో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ఇటీవల ప్రభుత్వం రూ.7.70 కోట్లను కూడా మంజూరు చేయడంతో గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలపై ఆర్థికభారం తప్పింది. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లురాబోయే దసరా పండుగలోగా పూర్తయిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను అర్హులైన వారికి అందజేస్తాం. ఇప్పటికే అర్హులైన వారికి ఎంపి క ప్రక్రియ కొనసాగుతోంది. ఇళ్లు లేని నిరుపేదలకు కేటాయింపుల్లో ప్రాధాన్యతనిస్తాం. దీని కోసం పకడ్బందీగా సర్వే చేపట్టాం. ఎలాంటి పైరవీలకు తావు లేకుండా అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లోనూ డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించలేదు. – ముషారఫ్ ఆలీ ఫారూఖీ, కలెక్టర్

# ఆశే పట్టాలెక్కేనా..!

నిర్మల్ : బెల్లంపల్లి ప్రజలు దశాబ్దాలుగా ఇళ్ల పట్టాల కోసం ఎదురుచూస్తున్నారు. 75 ఏళ్ల కింద బొగ్గు గనుల ప్రారంభం కోసం సింగరేణి సంస్థ వందలాది ఎకరాలను లీజుకు తీసుకుంది. గనులు మూతపడ్డ కొద్దీ జీఎం కార్యాలయంతో సహ వివిధ విభాగాల కార్యాలయాలను గోలేటికి తరలించారు. అప్పటినుంచి పట్టణంలో జనాభా తగ్గుతూ వచ్చింది. సింగరేణి సంస్థ 150 ఎకరాల భూమిని ప్రభుత్వానికి రెండేళ్ల క్రితం అప్పగించింది. ఈ క్రమంలో పట్టాలు ఇస్తారన్న ప్రచారంతో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇటీవల ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సీఎం కేసీఆర్‌ను కలిసి పట్టాల సమస్యపై మరోసారి వినతిపత్రం అందజేశారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. దీంతో పట్టణ ప్రజల చిరకాల కోరిక తీరుతుందనే ఆశతో ఎదురుచూస్తున్నారు.

ఇదీ పరిస్థితి

2014 ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. గెలిచిన తర్వాత ప్రక్రియ ప్రారంభించేలా చర్యలు తీసుకున్నారు. అప్పటి నుంచి పట్టాల పంపిణీ కోసం ప్రజలు ఎదురుచూస్తునే ఉన్నారు. అర్హులను గుర్తించే విషయంలో రెవెన్యూ అధికారులకు చిక్కులు ఎదురయ్యాయి. సింగరేణి క్వార్టర్లను సంస్థ ప్రభుత్వానికి అప్పగించింది. ఈ క్రమంలో సింగరేణిలో పనిచేస్తున్న వారి పేర్ల మీద ఇంటి నంబర్లు ఉన్నాయి. ఇదే ఇంటిని మరొకరికి అద్దెకు ఇవ్వడం.. వారు ప్రస్తుతం ఇంట్లో నుంచి వెళ్లడానికి నిరాకరించడంతో సమస్యలు తలెత్తాయి. అయినప్పటికీ అధికారులు



అన్ని పత్రాలు ఉన్న ప్రజల వద్ద నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు తీసుకున్నారు. సీఎంను కలిసిన తర్వాత ఎమ్మెల్యే చిన్నయ్య సింగరేణి ప్రాంతాల్లో కాకుండా ఇతర వార్డుల ప్రజలంతా జీఓ నంబరు 76 కింద అందుబాటులో ఉన్న పత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పట్టణంలోని ప్రజలంతా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ ప్రక్రియ ముగియడంతో రెవెన్యూ అధికారులు సర్వే చేసిన తర్వాత పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టే అవకాశం ఉంది.

85 మందికి రిజిస్ట్రేషన్ పూర్తి

పట్టణంలో పట్టాల మంజూరు కోసం అర్హులైన ప్రజల వద్ద నుంచి రెవెన్యూ అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. 2722 మంది దరఖాస్తు చేసుకున్నారు. పలు దఫాలుగా సర్వే చేసి అర్హులను గుర్తించడానికి చర్యలు తీసుకున్నారు. ఇప్పటివరకు 85 మందికి మాత్రమే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయింది. ప్రభుత్వ, సింగరేణి భూముల్లో రిజిస్ట్రేషన్ ప్రారంభం కావడంతో ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి. మరోవైపు పట్టాల పంపిణీలో జాప్యం కొనసాగుతుండడంతో ఆందోళన వ్యక్తమవుతుంది. ప్రభుత్వ భూములు, సింగరేణి స్థలాల్లో ఇళ్లను నిర్మించుకున్న వారే అధికంగా ఉన్నారు. పట్టణంలో పట్టాల పంపిణీ ప్రధాన సమస్యగా మారింది. రిజిస్ట్రేషన్ కోసం అర్హులైన ప్రజలు ఎదురుచూస్తున్నారు.

సింగరేణి ఎస్ఆర్‌టీ క్వార్టర్లపై తర్జనభర్జన

బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తీ, కన్నాలబస్తీ, హన్మాన్‌బస్తీ, 24 డీప్ ఏరియా, శాంతిఖని, సుభాష్‌నగర్, ఇంక్లైన్‌బస్తీల్లో సింగరేణి ఎస్ఆర్‌టీ క్వార్టర్లు ఉన్నాయి. వీటిని సింగరేణి ప్రభుత్వానికి అప్పగించింది. ప్రస్తుతం ఎస్ఆర్‌టీ క్వార్టర్ల ఫైల్ సీఎస్ నుంచి ఆర్థిక శాఖకు చేరింది. క్వార్టర్లు నిర్మించి ఉండడంతో నివాసముంటున్న వారికి ఎలా కేటాయించాలన్న దానిపై అధికారులు తర్జనభర్జన పడుతున్నారు. గతంలో హైదరాబాద్‌లోని సింగరేణి కాలనీలో క్వార్టర్లను కొలతల ప్రకారం ధరలు నిర్ణయించి వారికి అప్పగించారు. బెల్లంపల్లిలోనూ అదే పద్ధతి పాటించాలన్న అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరో రెండు నెలల్లో ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ప్రైవేటు వ్యక్తులు కొలతలు చేస్తే చర్యలు

కుమారస్వామి, తహసీల్దార్

ప్రజలంతా జీఓ నంబరు 76 కింద దరఖాస్తులు చేసుకున్నారు. ఎమ్మెల్యే చొరవతో దరఖాస్తులకు అవకాశం కల్పించారు. అయితే కొన్ని వార్డుల్లో ప్రజలను మభ్యపెడుతూ ప్రైవేటు వ్యక్తులు ఇంటి స్థలాలను కొలతలు చేస్తున్నారనే ఫిర్యాదులు వచ్చాయని ఇలా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుల తర్వాతనే అధికారికంగా సర్వేయర్ కొలతలు తీసుకున్నాక ప్రభుత్వానికి డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని ప్రజలు గమనించాలని సూచించారు.

## ఓటరు జాబితా నవీకరణ షురూ!

హనుమకొండ : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు జిల్లాలో ఓటరు నూతన ఓటరు జాబితా రూపొందించడంతో పాటు నవీకరణకు ఏర్పాట్లు చేశారు. ఓటరు జాబితాలోని వారి ఆధార్ వివరాలు సేకరించి వాటిని ఓటరు కార్డుతో అనుసంధానం చేయనున్నారు. బూత్‌లెవల్ అధికారులు పశ్చిమ, పరకాల నియోజకవర్గాల్లోని 479 పోలింగ్ కేంద్రాల పరిధిలో సర్వే నిర్వహించనున్నారు. కొత్తగా రూపొందించిన ఫారం 6బీలో బూత్ లెవల్ అధికారులు ఆధార్ సంఖ్యను సేకరిస్తారు. ఆధార్ వివరాలు ఇవ్వాలా... వద్దా అనేది ఓటరు ఇష్టంపై ఆధారపడి ఉంటుంది. బలవంతంగా వివరాలు సేకరించవద్దని ఇటీవల న్యాయస్థానం ఆదేశించింది. కేంద్ర ఎన్నికల సంఘం సైతం ఇదే చెప్పింది. బూత్ లెవల్ అధికారులు ఆధార్ వివరాలు గోప్యంగా ఉంచాలని జిల్లా అధికారులు కలెక్టరేట్‌లో ఇటీవల బీఎల్‌వోలకు అవగాహన, శిక్షణ కూడా నిర్వహించారు.

నమోదు, మార్పులు, చేర్పులు ఇలా..

ఓటరు నమోదు, మార్పులు, సవరణలకు ఇదివరకు ఉండే నమూనా దరఖాస్తు ఫారాల్లో పలు మార్పులు చేశారు. ఓటు నమోదు ఫారం.6తో పాటు ఫారం.6బీ పూర్తి చేసి జతచేయాలి. విదేశాల్లో భారతీయులు ఓటు నమోదు చేసుకునేందుకు ఫారం.6ఏ జతచేయాలి. ఓటరు జాబితాలో సవరణ, మార్పులకు ఫారం.8లో దరఖాస్తు చేయాలి. గతంలో దీనికి ఫారం.8బీ ఉండగా ప్రస్తుతం దీన్ని రద్దు చేశారు. జాబితా నుంచి ఓటరు పేరును తొలగించేందుకు గతంలో మాదిరిగానే ఫారం.7 ఉపయోగించాలి. దీనిలో ఎలాంటి మార్పు చేయలేదు.

ఇకనుంచి ఏటా నాలుగు సార్లు..

ఎన్నికల సంఘం ఏటా జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారికి నూతనంగా ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించేది. తరువాత దరఖాస్తు కోసం ఏడాది పాటు ఆగాల్సి వచ్చేది. ఇక ఈ విధానానికి ఎన్నికల సంఘం స్వస్తి పలికింది. ఇప్పటి నుంచి ఏటా నాలుగు సార్లు అంటే జనవరి 1, ఏప్రిల్ 1, జులై 1, అక్టోబర్ 1 తేదీల నాటికి 18 ఏళ్లు నిండినవారు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది.

17 ఏళ్లు దాటితే ముందస్తుగా..ఇక ఓటు నమోదుకు 18 ఏళ్లు నిండాల్సిన అవసరం లేదు. 17 ఏళ్లు నిండిన వారు సైతం ముందస్తుగా దరఖాస్తు చేసుకోవచ్చు. ఓటు మాత్రం 18 ఏళ్లు పూర్తయ్యాకే ఇస్తారు. ఈ ఏడాది నవంబర్ 9 నుంచి ఈ ముందస్తు దరఖాస్తుల స్వీకరణ చేపట్టనుంది.

# "ఆడుదాం ఆంధ్ర".. క్రీడా సంబరాలపై సీఎం జగన్ సమీక్ష..



అమరావతి: "ఆడుదాం ఆంధ్ర" పేరుతో నిర్వహించనున్న క్రీడా సంబరాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా అధికారులు.. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ పోటీల నిర్వహణపై వివరాలను సీఎం జగన్‌కు అందించారు. ఈ క్రమంలో ఈ ఆటలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీయడానికి ఈ క్రీడా సంబరాలు ఉపయోగపడాలని పేర్కొన్నారు.

**ప్రముఖ క్రీడాకారులను భాగం చేయండి..** "చక్కటి స్ఫూర్తిని నింపేలా ఆటల పోటీలు సాగాలి. పోటీలకు వచ్చే క్రీడాకారులకు మంచి భోజనం సహా ఇతర సదుపాయాలు అందేలా చూడాలి. పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలి. రాష్ట్రానికి చెందిన ప్రముఖ క్రీడాకారులు అంతా ఈ పోటీల్లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలి. రాష్ట్రంలో క్రికెట్ సహా ఇతర క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. విశాఖపట్నంలో మరో అత్యాధునిక క్రికెట్ స్టేడియం దిశగా అడుగులు వేయాలి. ఇది సాకారం అయ్యాక ప్రస్తుతం విశాఖపట్నంలో ఉన్న వైయస్సార్ స్టేడియంను.. క్రీడలకు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా తీర్చిదిద్దేదిశగా ముందడుగులు వేయాలి. ఈ ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలి" అని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

**సీఎస్‌కే ముందుకు వచ్చింది :** ఇక రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి చెన్నై సూపర్ కింగ్స్ ముందుకు వచ్చిందన్న ముఖ్యమంత్రి జగన్.. కడప, తిరుపతి, మంగళగిరి, విశాఖపట్నంలలో క్రికెట్ అకాడమీల ఏర్పాటు దిశగా ముందుకు సాగాలంటూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కాగా ఈ సమీక్షా సమావేశంలో సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్‌రెడ్డి, క్రీడలు, యువజన సర్వీసులశాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ జి వాణీమోహన్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, శాప్ వీసీ అండ్ ఎండీ కె.హర్షవర్ధన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్ వాహనం వారాహి కాదు.. 'నారాహి'




కాకినాడ: పవన్ కల్యాణ్ నారాహి వాహనమెక్కి ద్వారంపూడి జపం చేస్తున్నాడని, పవన్‌కు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నుంచే స్క్రిప్టు వస్తుందని, చంద్రబాబు, లోకేష్ ఆదేశాలతోనే కాకినాడకు చెడ్డపేరు తెచ్చేలా పవన్ మాట్లాడుతున్నాడని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ధ్వజమెత్తారు. లేనిపోని మాటలు, నిందలు వేయడం టీడీపీ నేతల్లాగే పవన్‌కు కూడా అలవాటైందన్నారు. పవన్‌కు దమ్ముంటే కాకినాడలో నాపై పోటీ చేయాలని సవాల్ విసిరితే తోకముడిచి వెళ్లిపోయాడన్నారు. కాకినాడలో ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి హబ్, రైస్ అక్రమ రవాణా అంటూ కాకినాడ పట్టణానికి చెడ్డపేరు తీసుకువచ్చేలా పవన్ కల్యాణ్ మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. గతంలో చంద్రబాబు లాంటి కుక్క మొరిగినట్టుగా పవన్ మొరుగుతున్నాడన్నారు. దేశంలోనే బెస్ట్ లివింగ్ సిటీగా కాకినాడకు గతంలో తన హయాంలో తొమ్మిదో స్థానం దక్కిందని, ప్రస్తుతం బెస్ట్ లివింగ్ సిటీగా దేశంలోనే కాకినాడకు నాల్గవ స్థానంలో వచ్చిందన్నారు. దయచేసి కాకినాడ పేరును చెడగొట్టేలా మాట్లాడొద్దని, సౌమ్యులైన కాకినాడ ప్రజలు తిరగబడితే తట్టుకోలేవని పవన్‌ను హెచ్చరించారు. వ్యక్తిగతంగా తనపై కక్ష ఉంటే ఎన్నికల్లో ఫేస్ టు ఫేస్ తేల్చుకుందామని మరోసారి పవన్‌కు ఎమ్మెల్యే ద్వారంపూడి సవాల్ విసిరారు. నిన్న తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్ష అనంతరం వైయస్ఆర్ సీపీ నాయకులంతా తనను ఆశీర్వదించారని ఎమ్మెల్యే ద్వారంపూడి చెప్పారు. పవన్‌కు ఆశీర్వాదాలు చంద్రబాబు పెదనాన్న, లోకేష్ తమ్ముడు ఇవ్వాలని, వారితో మాట్లాడుకొని పర్మిషన్ తీసుకొని కాకినాడలో తనపై పోటీ చేయాలన్నారు. లేనిపోని అభూత కల్పనలు సృష్టించి కాకినాడపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.




అమరావతి: జగన్ సర్కార్ మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రేపటి నుంచి (శుక్రవారం) జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో క్యాంపులు నిర్వహించి సర్టిఫికెట్లు జారీ చేయాలని ఆదేశించింది. మొత్తం 11 రకాల సర్టిఫికెట్‌లు జారీ కోసం నిర్వహించే ఈ క్యాంపుల్లో ఇప్పటి వరకూ తీసుకుంటున్న యూజర్ చార్జ్‌లను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగనన్న సురక్ష కింద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్టిఫికెట్‌లు కోరే వారికి కుల, నివాస, ఆదాయ, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్‌లు.. ఇలా 11 సర్టిఫికెట్లకు ఎటువంటి చార్జీలు లేకుండా అందించాలని ఉత్తర్వుల్లో వెల్లడించింది. అంటే దాదాపు 11 రకాలైన సర్టిఫికెట్లు ఉచితంగానే ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు జీఓఆర్‌టీ నెంబరు 10ని ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది.

# ప్రకాశం జిల్లాలో దగ్ధమైన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు



జరుగుమల్లి: నడిరోడ్డుపై బస్సు దగ్ధం అయిన సంఘటన ప్రకాశం జిల్లా కె.బిట్రగుంట జాతీయ రహదారిపై బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బుధవారం హైదరాబాద్ నుంచి పుదుచ్చేరికి 27 మంది ప్రయాణికులతో బయలుదేరింది. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంటి గంట సమయంలో 16వ నంబర్ జాతీయ జాతీయ రహదారిపై సాంకేతిక సమస్య తలెత్తి బస్సు నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో ప్రయాణికులు గాఢ నిద్రలో ఉన్నారు. విషయన్ని గుర్తించిన డ్రైవర్ అప్రమత్తమై రోడ్డు పక్కన బస్సును నిలిపివేసి.. ప్రయాణికులను నిద్ర నుంచి లేపాడు. ప్రయాణికులు వెంటనే బస్సులో నుంచి దిగిపోయారు. ఈ ప్రమాదంలో ప్రయాణికుల లగేజీ పూర్తిగా కాలిపోయింది. అదే మార్గంలో వెళ్తున్న వ్యక్తి ప్రమాదాన్ని గమనించి అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది మంటలు ఆర్పేశారు.

ప్రమాదం జరిగిన తర్వాత జాతీయ రహదారిపై పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. సీఐ రంగనాథ్, ఎస్సై వెంకటేశ్వర్ రావు ఘటనా స్థలానికి చేరుకొని వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పిల్చుకున్నారు. ప్రయాణికులను ఇతర వాహనాల ద్వారా వారి గమ్యస్థానలకు పంపించారు.

# శ్రీవాణి ట్రస్ట్‌పై శ్వేతపత్రం విడుదల చేస్తాం: తితిదే ఈవో




తిరుమల: శ్రీవాణి ట్రస్ట్‌పై శ్వేతపత్రం విడుదల చేస్తామని తితిదే ఈవో ధర్మారెడ్డి తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో పీఠాధిపతులతో ఆయన సమావేశమయ్యారు. శ్రీవాణి ట్రస్ట్ నిధుల వినియోగంపై వస్తోన్న ఆరోపణలను ఈ సందర్భంగా పీఠాధిపతులు, స్వామీజీలు ఖండించారు. ఆ నిధులు సద్వినియోగమవుతున్నాయని చెప్పారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులతో పలు ఆలయాల నిర్మాణం, పురాతన ఆలయాల పునరుద్ధరణను తితిదే చేపట్టిందన్నారు. అనంతరం ఈవో మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్ట్‌కు ఆన్‌లైన్ ద్వారా రూ.475.57 కోట్లు, ఆఫ్‌లైన్ ద్వారా రూ.350.82 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. అమరావతిలో రూ.150కోట్లతో ఆలయం నిర్మించామని చెప్పారు.

# పోలవరం కాలువ అక్రమ తవ్వకాలపై ఏపీ హైకోర్టులో విచారణ వాయిదా



అమరావతి: పోలవరం కాలువ అక్రమ తవ్వకాలపై ఏపీ హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. విచారణలో భాగంగా ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్, చీఫ్ ఇంజనీర్ నారాయణరెడ్డి కోర్టుకు హాజరయ్యారు. 800 కోట్ల రూపాయల అక్రమ మైనింగ్ జరిగిందంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, చీఫ్ ఇంజనీర్లను వ్యక్తిగతంగా హాజరుకావాలని గతంలో న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్, చీఫ్ ఇంజనీర్ నారాయణరెడ్డి ఈరోజు న్యాయస్థానానికి వచ్చారు. పెద్దఎత్తున అక్రమ మైనింగ్ జరుగుతున్నప్పటికీ సంబంధింత అధికారులు పట్టించుకోవడం లేదని పిటిషనర్ తరుపు న్యాయవాది పాలేటి మహేష్ హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాల్సింది ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను హైకోర్టు మూడు వారాలకు వాయిదా వేసింది.




# కీలక కంపెనీల సీఈవోలతో ప్రధాని మోదీ భేటీ

భారత ప్రధాని నరేంద్ర మో తన అమెరికా ర్యటనలో భాగంగా అక్కడి పారిశ్రామిక వేత్తలతో భేటీ అయ్యారు. ప్రముఖ చిప్‌ల తయారీ కంపెనీ మైక్రాన్ టెక్నాలజీ సీఈవో సంజయ్ మెహ్రోత్రా, జనరల్ ఎలక్ట్రిక్ సీఈవో లారెన్స్ కల్ప్, అప్లైడ్ మెటీరియల్స్ సీఈవో గారీ ఈ డికర్సన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయా సంస్థలు భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని ఆయన ఆహ్వానించారు. ప్రధానితో భేటీ తర్వాత మైక్రాన్ సీఈవో సంజయ్ మాట్లాడుతూ "భారత్‌లో అపార అవకాశాలను చూస్తున్నాం. మెమొరీ, స్టోరేజ్ విభాగంలో మైక్రాన్ గ్లోబల్ లీడర్.

డేటా సెంటర్ల నుంచి స్మార్ట్‌ఫోన్లు, పీసీల వరకు మొత్తానికి మెమొరీ పరికరాలను సరఫరా చేస్తాము. నేడు కృత్రిమ మేధకు కూడా సేవలు అందిస్తున్నాం. ప్రధాని మోదీతో భేటీ అద్భుతంగా జరిగింది. భారత్ కోసం ఆయన దార్శనికత అద్భుతంగా ఉంది" అని పేర్కొన్నారు. "దేశంలో సెమీకండక్టర్ల తయారీని పెంచేందుకు మైక్రాన్ టెక్నాలజీస్‌ను ప్రధాని భారత్‌కు ఆహ్వానించారు" అని విదేశాంగశాఖ పేర్కొంది. భారత వైమానిక, పునరుత్పాదక ఇంధన రంగాల్లో జీఈ కీలక పాత్ర పోషించాలని ప్రధాని మోదీ కోరారు. "ప్రధాని మోదీ, సీఈవో లారెన్స్‌లు భారత్‌లో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు జీఈ అందించాల్సిన సాంకేతిక సహకారంపై చర్చించారు'' అని విదేశాంగశాఖ వెల్లడించింది. మోదీతో సమావేశం తర్వాత అప్లైడ్ మెటీరియల్స్ సీఈవో గారీ ఈ డికర్సన్ మాట్లాడుతూ భారత్ అద్భుతమైన అభివృద్ధివైపు పయనించే సమయం ఆసన్నమైందన్నారు. "మేము ప్రధాని మోదీ, భారత్‌లోని ప్రతి ఒక్కరితో కలిసి పనిచేసి అద్భుతమైన విజయం సాధించడానికి ఎదురు చూస్తున్నాం" అని అన్నారు. ప్రాసెస్డ్ టెక్నాలజీ, అత్యాధునిక ప్యాకేజింగ్ సామర్థ్యాలను పెంచేందుకు అప్లైడ్ మెటీరియల్స్ సంస్థ భారత్‌కు రావాలని ప్రధాని మోదీ ఆహ్వానించారు. భారత్‌లోని విద్యాసంస్థలతో కలిసి ఆ కంపెనీ పనిచేసే అంశంపై ఇరువురు చర్చించారు.

# విజయవాడలో ఈనెల 24న ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర




విజయవాడ: నగరంలో ఈనెల 24న ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర ప్రారంభంకానున్నట్లు ఇస్కాన్ మందిర అధ్యక్షులు చక్రధారి దాస్ తెలిపారు. ఈ రథయాత్రకి గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా విచ్చేస్తారన్నారు. 24న మధ్యాహ్నం ఒంటిగంటకు బందర్ రోడ్డులోని డి అడ్రస్ మాల్ నుంచి ఈ రథయాత్ర మొదలవుతుందని.. సుమారు 8 కిలోమీటర్ల మేరకు సాగనుందని చెప్పారు. మూడు రోజుల పాటు ఈ రథయాత్ర మేళా జరుగుతుందన్నారు. దేశం నలుములలో ఉన్న కళాకారులందరూ ఈ రథయాత్రలో పాల్గొని వారి కళలను ప్రదర్శిస్తారన్నారు. కాలేజీ విద్యార్థులు వెయ్యి మంది వరకు ఈ రథయాత్రలో పాల్గొంటున్నారన్నారు. ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర అత్యంత ప్రాచీన ఉత్సవమని పేర్కొన్నారు. కుంభమేళా తర్వాత అత్యంత ప్రాముఖ్యత ఉత్సవమని.. 70 దేశంలో 400 ఇస్కాన్ దేవాలయాలలో ఈ రథయాత్ర జరుగుతుందని ఆయన చెప్పారు. దక్షిణ భారతదేశంలోనే రథయాత్ర ఎంతో విశిష్ట కలిగిందని అన్నారు. అందరూ కలిసిమెలిసి అన్నదమ్ముల్లా ఉండాలనేదే ఈ రథయాత్ర ముఖ్య ఉద్దేశ్యమని.. అందుకే ఈ యాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. రష్యా, అమెరికా, ఉక్రెయిన్ నుంచి పెద్ద ఎత్తున భక్తులు రథయాత్రకు తరలివస్తున్నారని తెలిపారు. ప్రతిరోజు 50 వేల మంది భక్తులకు అన్నదాన సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. సకల సదుపాయాలు కల్పిస్తూ పార్కింగ్ సౌకర్యంతో ఈ రథయాత్రని ఘనంగా మూడు రోజులు పాటు నిర్వహిస్తామన్నాని అన్నారు. మూడు రోజులపాటు కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని చక్రధారి దాస్ వెల్లడించారు.

# అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టు పనులు నాణ్యతతో ఉండాలి

## విగ్రహం నిర్మాణ పనులు పరిశీలించిన మంత్రి మేరుగు నాగార్జున



విజయవాడ: అంబేద్కర్ స్మృతివనం ప్రాజెక్టు శాశ్వతమైన ప్రాజెక్టు అని, పనులు కూడా అంతే నాణ్యతతో ఉండాలని మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. విజయవాడలో అంబేద్కర్ భారీ విగ్రహం, స్మృతివనం పనులను మంత్రి మేరుగు నాగార్జున గురువారం పరిశీలించారు. స్మృతివనంతో పాటు విగ్రహం నిర్మాణ పనులపై అధికారులతో చర్చించారు. స్మృతివనం ప్రాంగణంలో పనులు చురుగ్గా జరుగుతున్నాయన్న అధికారులు.. అన్ని స్లాబ్ వర్కులు అనుకున్న సమయానికి పూర్తవుతాయని తెలిపారు. ప్రాంగణంలో ఒక కన్వెన్షన్ సెంటర్ కూడా వస్తుందని, విగ్రహ విడిభాగాలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని, ఒక్కొక్కటిగా అమర్చుకుంటూ మొత్తం 13 దశల్లో విగ్రహ నిర్మాణాన్ని పూర్తిచేస్తామని అధికారులు వివరించారు. విగ్రహ నిర్మాణంలో 352 మెట్రిక్ టన్నుల ఉక్కు, 112 మెట్రిక్ టన్నుల ఇత్తడిని వినియోగిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. విగ్రహం తయారీతో పాటు దాని చుట్టూ సివిల్ వర్క్స్, సుందరీకరణ, మైదానాన్ని ప్రధాన రహదారితో అనుసంధానం చేసే పనులను అధికారులు.. మంత్రి కి వివరించారు. విజయవాడకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చేలా నిర్మాణాలు ఉండాలని మంత్రి సూచించారు. స్మృతివనంలో ఏర్పాటవుతున్న కన్వెన్షన్ సెంటర్‌కూడా అత్యంత ప్రధానమైనది. నిర్మాణంలో నాణ్యతతో పాటు, సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అధికారులు పనులను సమన్వయం చేసుకుని ముందుకు సాగాలి. పనుల పర్యవేక్షణకోసం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తుందని మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు.

# మీరు తిన్న ఉప్మాకూ డబ్బులు పంపుతున్నాం.. ముద్రగడకు జనసేన నేతల ఝలక్




కాకినాడ: కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంకు జనసేన నేతలు ఝలక్ ఇచ్చారు. జనసేన కార్యకర్తలు, అభిమానులు ముద్రగడకు వెయ్యి రూపాయిల చొప్పున మనియార్డర్ పంపుతున్నారు. ఇందు కోసం యువకులు వందల్లో పోస్ట్ ఆఫీస్‌ల వద్ద క్యూ కట్టారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తూ ఇటీవల ముద్రగడ లేఖ రాసిన విషయం తెలిసిందే.
కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి గతంలో కాపు ఉద్యమానికి సహకరించారని లేఖలో ముద్రగడ కొనియాడారు. దీంతో కాపు ఉద్యమంలో ముద్రగడతో ప్రయాణించినప్పుడు తెలియక ఆయనతో ఉప్మా తిన్నామని జనసేన నేతలు వ్యాఖ్యలు చేశారు. ఆ ఉప్మా పంపిన ద్వారంపూడికి డబ్బులు తిరిగి పంపాలంటూ ముద్రగడకు వేలాదిగా మనియార్డర్లు పంపుతున్నారు. ఉద్యమాన్ని ద్వారంపూడికి తాకట్టు పెట్టిన ముద్రగడ తిరిగి డబ్బులు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. "మీరు తిన్న ఉప్మాకూ డబ్బులు పంపుతున్నాం" అంటూ జనసేన పీఏసీ సభ్యుడు పంతం నానాజీ వ్యాఖ్యలు చేశారు.

## పసుపువర్ణం.. 'వెన్నెల' అరవిందం..!

చంకీల అంగీలేసి అంటూ దసరా సినిమాలో వెన్నెల పాత్రలో ఇది నా స్టామినా అంటూ మరోసారి తన అభినయంతో మెప్పించింది కీర్తి సురేష్. మహానటి తర్వాత ఆ రేంజ్ నటనకు స్కోప్ ఉన్న పాత్ర పడలేదు. తమిళ్ లో ఒకటి రెండు సినిమాలు అలాంటివి పడినా లాభం చేకూరలేదు. ఫైనల్ గా దసరాతో మరోసారి కీర్తి అంటే ఏంటో చూపించింది. బరాత్ లో ఆమె చేసిన డ్యాన్స్ కి రీల్స్ అయితే లక్షల్లో చేస్తున్నారు. కొత్త దర్శకుడు కాబట్టి ఏదో నాని చెప్పాడని ఇష్టం లేకుండానే దసరా సినిమా చేసింది కీర్తి సురేష్. ఇక సినిమా రిజల్ట్ చూశాక సర్ ప్రైజ్ అయ్యింది. ఈమధ్య తన గ్లామర్ సైడ్ చూపించేందుకు ఆరాటపడుతున్న కీర్తి మరోసారి మహానటి లాంటి అభినయంతో మెప్పించడం ఆమె ఫ్యాన్స్ ని అలరించింది. దసరా



ఇచ్చిన జోష్ తో కీర్తి సురేష్ ఇలాంటి ఛాలెంజింగ్ రోల్స్ మరెన్నో చేయాలని ఆశిస్తున్నారు. సినిమాలతో పాటుగా సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో కూడా మంచి ట్రీట్ అందిస్తుంది కీర్తి సురేష్. లేటెస్ట్ గా అమ్మడు పసుపు రంగు డ్రెస్ లో క్యూట్ లుక్స్ తో అదరగొడుతుంది. పసుపు వర్ణంలో వెన్నెల అరవిందం అంటూ కీర్తి లుక్స్ పై క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. తెలుగులో ఆమెకు క్రేజీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండగా సెలెక్టెడ్ సినిమాలను మాత్రమే చేస్తుంది. పోటీగా ఎంతమంది భామలు ఉన్నా నటిగా తన స్పెషాలిటీ చాటుకుంటూ వస్తుంది కీర్తి సురేష్. ఫోటో షూట్స్ తొ కూడా అంతే క్రేజ్ తెచ్చుకుంటుంది. లేటెస్ట్ గా యెల్లో కలర్ డ్రెస్ తో తన ఫ్యాన్స్ ని అలరించింది కీర్తి సురేష్. చిరుతో భోళా శంకర్ లో సిస్టర్ రోల్ లో నటిస్తుంది కీర్తి. మెగాస్టార్ కి చెల్లెలిగా అంటే కెరీర్ పరంగా రిస్క్ అని అనుకున్నారు కానీ హీరోయిన్ అన్న తర్వాత ఎలాంటి పాత్ర అయినా చేయాలి అందుకే చిరు సినిమాకు ఆయన సోదరిగా ఓకే చెప్పింది. మెహర్ రమేష్ డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా ఈ ఏడాది సెకండ్ హాఫ్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.

## మళ్లీ మొత్తం బటన్స్ విప్పేసి చూపిస్తోంది

నందమూరి బాలకృష్ణ సూపర్ హిట్ చిత్రం లెజెండ్ లో హీరోయిన్ గా నటించిన సోనాల్ చౌహాన్ కి మంచి గుర్తింపు దక్కింది. అయితే ఆమెకి అదృష్టం కలిసి రాకపోవడం వల్ల ఆ తర్వాత చేసిన సినిమాలు నిరాశ పరిచి.. తక్కువ సమయంలోనే అవకాశాలు తగ్గాయి. టాలీవుడ్ లో ఆఫర్లు రాకున్నా కూడా హిందీ మరియు ఇతర భాషల్లో సినిమాలు చేస్తూ కెరీర్ ను నెట్టుకు వస్తుంది. చిన్న గ్యాప్ తర్వాత తెలుగు లో ఎఫ్ 3 సినిమాని చేసిన విషయం తెల్సిందే. ఆ తర్వాత ది ఘోస్ట్ సినిమాను కూడా సోనాల్ చౌహాన్ చేసింది. ఆ రెండు సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. దాంతో సోనాల్ చౌహాన్ కి మళ్లీ అవకాశాల కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఈ సమయంలోనే



ఈ అమ్మడు సోషల్ మీడియాలో చేస్తున్న రచ్చ అంతా ఇంత కాదు. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతూనే ఉన్నాయి. ఇటీవలే షర్ట్ బటన్స్ విప్పి క్లీ వేజ్ అందాలని చూపిస్తూ నడుము నాభి అందాలను తెగ ఎక్స్ పోజ్ చేసిన విషయం తెల్సిందే. ఏమాత్రం గ్యాప్ ఇవ్వకుండా వెంటనే అదే విధంగా షర్ట్ బటన్ విప్పి క్లీ వేజ్ షో తో మతి పోగొట్టింది. బ్లాక్ షేడ్స్ ను ధరించి.. జీన్స్ టాప్ ధరించి.. ఆ టాప్ యొక్క అన్ని బటన్స్ ను విప్పేసి క్లీ వేజ్ షో తో పాటు ఎద అందాలను చూపిస్తూ మతి పోగొడుతోంది. ఈ స్థాయి లో అందాల ఆరబోత చేసినా కూడా పాపం ఈమెను పట్టించుకోవడం లేదు అంటూ చాలా మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక ముందు అయినా సీనియర్ హీరోలు ఈమెను కాస్త పట్టించుకోవాలని ఈమె అభిమానులు కోరుకుంటున్నారు.




## క్లీవేజ్ లుక్ లో అదరగొట్టిన రెడ్ పిల్ల..!



సినిమాల్లో హీరోయిన్ గా అవకాశం రావడానికి అందంగా ఉంటే సరిపోతుంది. కానీ ఆ తర్వాత హిట్లు పడాలి అంటే కాస్తయినా లక్ ఉండాల్సిందే. ఈ హాట్ బ్యూటీ మాళవిక శర్మ విషయంలోనూ అదే జరుగుతోంది. నిండు చందమామ లాంటి అందం ఆమె సొంతమైనా అవకాశాలు హిట్లు మాత్రం పడటం లేదు. వరసగా కొన్ని అవకాశాలు వచ్చినా అవి విజయం సాధించకపోవడంతో డీలా పడిపోతోంది. తనకు అందం టాలెంట్ ఉన్నా అదృష్టం కలిసిరాక ఇబ్బందిపడుతుంది. సరైన హిట్ ఒక్కటి పడితే టాలీవుడ్ కి మంచి హీరోయిన్ దొరికినట్లే. అలాంటి అదృష్టం కోసం ఎదురుచూస్తున్న కథానాయికల జాబితాలో మాళవిక శర్మ పేరు కూడా ముందువరుసలోనే ఉంటుంది. మాళవిక చూడటానికి ఇప్పుడే విరబూజిన లేత గులాబి పువ్వులా ఉంటుంది. చూడగానే ఆకర్షించే రూపుతో ఇట్టే కట్టిపడేస్తుంది. సినిమాలు రాకపోతేనేం ఈ బ్యూటీ సోషల్ మీడియాను మాత్రం వదిలిపెట్టడం లేదు. అక్కడ తన అంద చందాలను ఎరగా వేస్తూ కుర్రాళ్ల మతి చెడగొడుతోంది. తాజాగా నో మేకప్ లుక్ తో మరోసారి ఆకట్టుకుంది. మేకప్ లేకుండా ఎలాంటి ఫిల్టర్స్ లేకుండా క్లీవేజ్ లుక్ లో ఈ బ్యూటీ ఇచ్చిన ఫోజులకు ఎవరైనా ఫిదా అయిపోవాల్సిందే. మేకప్ లేకుండానే ఇంత అందమా అంటూ అందరూ ఆశ్చర్యపోతున్నారు. తెలుగులో మాస్ మహారాజా రవితేజతో నేల టికెట్ సినిమాలో హీరోయిన్గా ఎంట్రీ ఇచ్చింది మాళవిక శర్మ. కానీ ఆ సినిమా రవితేజ కెరీర్ లో అట్టర్ ఫ్లాప్ అయ్యింది. ఆ ఎఫెక్ట్ మాళవికపై కూడా పడింది. అయినా తర్వాత రామ్ పోతినేని రెడ్ సినిమాలలో అవకాశం దక్కించుకుంది. అది కూడా ఆశించని ఫలితం ఇవ్వలేదు. ఆ సినిమా కనుక హిట్ అయ్యి ఉంటే ఇప్పుడు మాళవిక కెరీర్ మరోలా ఉండేది. తాజాగా సల్మాన్ ఖాన్ కిసీ కా భాయ్ కీసీకీ జాన్ లో నటించింది. అది కూడా పెద్దగా ఆకట్టుకున్నది లేదు. అంతక ముందు కాఫీ విత్ కాదల్ అనే సినిమాలో నటించింది. కానీ ఆ సినిమా కూడా జనాలకు రీచ్ అవ్వలేదు. మరి ఈ ముద్దుగుమ్మ అందాలు చూసైనా దర్శకనిర్మాతలు మరొక్క ఛాన్స్ ఇస్తే తానేంటో నిరూపించుకుంటుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మరి ఆ అవకాశం ఎప్పుడు వస్తుందో చూడాలి.

## దివి అందాల విందు..తట్టుకోవడం కష్టమే..!



యువనటి దివి.. ఈ కాలం యువతకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఎప్పుడైతే బిగ్ బాస్ లో అడుగుపెట్టిందో ఆమె అందం చూసి కుర్రాళ్లు మెస్మరైజ్ అయ్యారు. ఆ షోలో దివి పొట్టి దుస్తులు చీరలు ధరించి కుర్రాళ్లను ఆకర్షించేసింది. అంతేనా అక్కడి నుంచి వచ్చిన తర్వాత ఆఫర్లు కూడా ఆమెకు క్యూ కడుతున్నాయి. నిజానికి అంతక ముందు కూడా పలు సినిమాల్లో నటించినప్పటికీ పెద్దగా గుర్తింపు రాలేదు. కానీ ఎప్పుడైతే బిగ్ బాస్ కి వెళ్లిందో ఆమె అందానికి ప్రేక్షకులు ముగ్ధులైపోయారు. అప్పటి నుంచి ఆమెకు సోషల్ మీడియాలో క్రేజ్ మరింత పెరిగిపోయింది. ఆ తర్వాత పాపకు సినిమా ఛాన్స్ లు కూడా పెరిగాయనే చెప్పొచ్చు. ఇక అసలు విషయానికి వస్తే దివి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫోటోలకు ఫోజులిచ్చి వాటిని షేర్ చేస్తూ ఉంటుంది. ఇటీవల తన పుట్టినరోజు నాడు సాగరకన్యలా ముస్తాబై దర్శనమిచ్చి అందరినీ ఆకట్టుకుంటుంది. తాజాగా లంగా జాకెట్ వేసుకొని ఫోజులు లేటెస్ట్ ఫోటో షూట్ లో చీర లేకుండా నడుము వంపులు చూపించింది. నేలపై పడుకొని రెచ్చగొట్టే కామెంట్స్ పెట్టింది. చూసి మొదటి నిమిషంలోనే ప్రేమ అవ్వకపోతే అది ప్రేమ ఎలా అవుతుంది? అని నెటిజెన్స్ ని ప్రశ్నించింది. ఈ ఫోజులకు నెటిజన్లు ఫిదా అయిపోయారు. ఇంత అందం తట్టుకోవడం తమ వల్ల అవుతుందా అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. కొందరు నెగిటివ్ గా కూడా కామెంట్స్ చేయడం గమనార్హం. అందం అంటే.. ఎక్స్ ఫోజింగ్ కాదు చూడగానే అందంగా ఉన్నారు అనిపించే భావన కలగాలి అంటూ నెగిటివ్ కామెంట్స్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా దివి కి ఈ మధ్య సిల్వర్ స్క్రీన్ మీద ఆఫర్స్ పెరిగాయి. అలాగే డిజిటల్ సిరీస్లలో సందడి చేస్తున్నారు. ఇటీవల ఆమె కీలక రోల్ చేసిన ఏటిఎం అనే వెబ్ సిరీస్ విడుదలైంది. అలాగే కొన్ని డిజిటల్ ప్రాజెక్ట్స్ ఆమె చేతిలో ఉన్నాయి. గత ఏడాది విడుదలైన జిన్నా మూవీలో దివి ప్రాధాన్యత ఉన్న పాత్ర చేశారు. మూగ అమ్మాయి అయిన హీరో ఫ్రెండ్ పాత్రలో మెప్పించారు. స్టార్ హీరోలో సినిమాల్లో చిన్న చిన్న రోల్స్ చేస్తోంది. ఇటీవల చిరంజీవి గాడ్ ఫాదర్ సినిమాలో దివికి మంచి పాత్రే దక్కిందని చెప్పాలి. ఇటీవల పుష్ప2 లోనూ రిపోర్ట్ గా కనిపించనుంది. ఇటీవల రిలీజ్ చేసిన టీజర్ లో అలా తళుక్కున మెరిసింది. ఇలా పలు సినిమాల్లో ఛాన్స్ లు దక్కించుకుంటూ క్రేజ్ పెంచుకుంటోంది. ఈ అమ్మడుకి సినిమాల్లో కంటే సోషల్ మీడియాలోనే క్రేజ్ ఎక్కువ అని చెప్పాలి.

## అనుష్క.. ఈ క్రేజ్ ని ఎలా మిస్ అవ్వాలనిపిస్తుంది..?

స్వీటీ అనుష్కకి తెలుగులో ఎంత ఫాలోయింగ్ ఉంది అన్నది అందరికీ తెలిసిందే. సూపర్ సినిమాతో పరిచయమైన బ్యూటీ 18 ఏళ్ల తన సినీ ప్రయాణంలో వెనక్కి తిరిగి చూసుకున్నది లేదని చెప్పొచ్చు. అప్పటివరకు స్టార్ సినిమాల్లో నటిస్తూ స్టార్ ఇమేజ్ తెచ్చుకున్న అనుష్క అరుంధతి సినిమాతో ఫీమేల్ సెంట్రిక్ సినిమాలకు సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. అనుష్క అసలు స్టామినా ఏంటి అన్నది అరుంధతి నుంచి అర్థమైంది. అప్పటి నుంచి లేడీ ఓరియెంటెడ్ సినిమాలంటే అనుష్క అనేలా పేరు తెచ్చుకుంది. రుద్రమదేవితో కూడా ఆమె సూపర్ అనిపించుకుంది. బాహుబలి తర్వాత చాలా గ్యాప్ ఇచ్చి నిశ్శబ్ధం చేసిన అనుష్క ఆ సినిమా తో అపజయాన్ని మూట



కట్టుకుంది. అయితే మళ్లీ మూడేళ్లు గ్యాప్ ఇచ్చిన ఈ అమ్మడు ఫైనల్ గా మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాలో కనిపించింది. ఏజెంట్ ఆత్రేయ జాతిరత్నాలు రెండు సినిమాలతో సూపర్ హిట్ అందుకున్న నవీన్ పొలిశెట్టి ఏకంగా అనుష్క తో జత కట్టే సినిమా చేస్తున్నాడు. బ్యాక్ టు బ్యాక్ హిట్లు పడటంతో అతని మీద మరింత అంచనాలు ఏర్పడ్డాయి. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి తో నవీన్ పొలిశెట్టి కామెడీ ఇంప్రెస్ చేసేలా ఉంది. లేటెస్ట్ గా ఈ సినిమా నుంచి ఒక టీజర్ వదలగా కొద్ది గంటల్లోనే మిలియన్ల కొద్దీ వ్యూస్ రాబట్టింది. అనుష్కకి ఆడియన్స్ లో ఉన్న క్రేజ్ అలాంటిది. తనకు ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసి.. తను సినిమా చేయాలని ఫ్యాన్స్ కోరుతున్నారని తెలిసి కూడా ఇన్నాళ్లు సినిమాలకు ఎందుకు దూరంగా ఎలా ఉండగలిగింది అంటూ మాట్లాడుకుంటున్నారు. ఇంత మంది అభిమానుల ప్రేమను.. ఈ క్రేజ్ ని అనుష్క ఎలా మిస్ అవ్వాలనిపిస్తుంది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అనుష్క సినిమాలో ఉంది అంటే కంటెంట్ కాస్త బాగుంది అంటే సినిమా పక్కా హిట్ అన్నట్టే లెక్క. బాహుబలిలో డీ గ్లామర్ రోల్ చేసినా అనుష్క కాబట్టే యాక్సెప్ట్ చేశారని చెప్పొచ్చు. మరి మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి తర్వాత అయినా అనుష్క వరుస సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.

## ముక్కుకు ముక్కెరతో ఎద అందాలను ఎరవేస్తున్న నభ..!

నభానటేష్..అందం నటన కలబోసినట్లుగా ఉంటుంది. ఈ అమ్మాయి చాలా యాక్టివ్ గా ఉంటుంది. అందం రాసులు పోసినట్లుగా ఉంటుంది. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఈ పిల్లను చూసి అందరికీ ముచ్చటపడ్డారు. మంచి భవిష్యత్తు ఉందని అనుకున్నారు. వరస అవకాశాలతో టాలీవుడ్ ని ఏలేస్తుంది అనుకున్నారు. కానీ పాపం లక్ కలిసిరాలేదు. దీంతో అవకాశాలు కరువయ్యాయి. నిజానికి నభా కేరీర్ లో ఇస్మార్ట్ శంకర్ మాస్ట్రో సోలో బతుకే సో బెటర్ లాంటి బ్లాక్ బస్టర్ హిట్లు ఉన్నాయి. వీటితోపాటు మరి కొన్ని మంచి సినిమాల్లోనూ నటించింది. కానీ ఎందుకో స్టార్ హీరోల సరసన నటించే అవకాశం రాలేదు. దానికి కూడా కారణం లేకపోలేదు. అనుకోకుండా ఓ రోడ్డు ప్రమాదానికి గురవ్వడం ఆమెకు అవకాశాలు చేజారేలా చేసింది. అందుకే ఇప్పుడు పెద్దగా కనిపించడం లేదు. అయినా ఈ బ్యూటీ ఫ్యాన్స్ ని మాత్రం



ఏ మాత్రం నిరుత్సాహపరచడం లేదు. సినిమాల్లో కనిపించకుంటే ఏంటి? సోషల్ మీడియాని తన ఫోటోషూట్ లతో షేక్ చేస్తోంది. కొంతకాలం సోషల్ మీడియాకు కూడా దూరమైన ఆ బ్యూటీ ఇప్పుడు మళ్లీ తన అందంతో యుద్ధం ప్రకటిస్తోంది. నిజానికి నభా నడుము కొలతలకు ఆమె ఓరచూపులకు యూత్ లో చాలా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అందుకే అలా సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేస్తే ఇలా వైరల్ అయిపోతాయి. తాజాగా ఈ హాట్ బ్యూటీ లెహంగాలో మెరిసింది. ముక్కుకు ముక్కర ఆమెకు మరింత అందాన్ని తీసుకువచ్చింది. కొద్దిగా లైట్ కలర్ లెహంగా కి రెడ్ కలర్ చోళీ కాంబినేషన్ అదే రంగు ఓణి మ్యాచ్ చేసింది. ఈ దుస్తుల్లో నభా ని చూడటానికి రెండు కళ్లు సరిపోవు అనడంలో ఏమాత్రం అతిశయోక్తి కాదు. అక్కడితో ఆగలేదు. ఆ డ్రెస్ లో తన నడము అందాలతో పాటు తన ఎద అందాలను కూడా ఎర వేసింది. ఆ చూపులకు సోకులకు ఎవరైనా ఫిదా అయిపోవాల్సిందే. మీరు కూడా ఆ ఫోటోలపై ఓ లుక్కేయండి. కాగా నభా నటేష్ నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ప్రస్తుతం .. ఎన్టీఆర్ కొరటాల శివ సినిమాలో రెండో హీరోయిన్గా నటించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. వాటితో పాటు ప్రభాస్ 'రాజా డీలక్స్' .. రామ్ చరణ్ నెక్ట్స్ ప్రాజెక్ట్లోఈ భామను తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారట. దీనిపై అదికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## ఆసియాలోనే అతిపెద్ద గృహ సముదాయం
# ప్రారంభించిన కేసీఆర్

కొల్లూరు: ఆసియాలోనే అతిపెద్ద ప్రభుత్వ సామాజిక గృహ సముదాయం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. సంగారెడ్డి జిల్లా జిల్లా కొల్లూరులో 145 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన 15,660 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఈ గృహాల సముదాయానికి 'కేసీఆర్ నగర్ 2బీకే డిగ్నిటీ హౌసింగ్ కాలనీ'గా నామకరణం చేశారు. ఇళ్ల ప్రారంభోత్సవం సందర్భంగా ఆరుగురు లబ్ధిదారులకు కేటాయింపు పత్రాలను సీఎం అందజేశారు. అనంతరం అక్కడి గృహాలను కేసీఆర్, మంత్రులు కేటీఆర్, ఇతర ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ గృహ సముదాయంలో ఒక్కో ఇంటిని 560 చదరపు అడుగుల విస్తీర్ణంలో కట్టారు. 117 బ్లాకులుగా విభజన చేశారు. జీ౦9, జీ౦10, జీ౦11 అంతస్తుల చొప్పున కట్టారు. 37శాతం భూమిలో ఇళ్లు నిర్మించారు. మిగిలిన 63శాతం భూమిలో మౌలిక సదుపాయాలు కల్పించారు.



# భూముల ధరలు ఏపీలోనే తగ్గాయి

పటాన్‌చెరు: సంగారెడ్డి జిల్లాలోని ఒక్కో మున్సిపాలిటీకి రూ.30 కోట్లు, ప్రతి డివిజన్‌కు రూ.10 కోట్లు ఇస్తామని తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రకటించారు. రెవెన్యూ డివిజన్ కావాలని అడుగుతున్నారని.. తప్పకుండా నెరవేరుస్తామని చెప్పారు. పటాన్‌చెరులో రూ.183 కోట్లతో 2000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి సీఎం కేసీఆర్ గురువారం భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. "పటాన్‌చెరు వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇక్కడి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి బాగా పనిచేస్తున్నారు. గతంలో పటాన్‌చెరులో కరెంట్ కోసం సమ్మెలు చేసేవారు. కానీ, ఇప్పుడు 24 గంటల విద్యుత్ వల్ల ఇక్కడి పరిశ్రమలు నిరంతరం 3 షిఫ్టుల్లో నడుస్తున్నాయి. పరిశ్రమలకు 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. ఇక్కడ కాలుష్యం పెరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పటాన్‌చెరులో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి రావడంలో రాజీవ్‌శర్మ కృషి ఉంది. హరీశ్‌రావు వచ్చాక వైద్యరంగం పరుగులు పెడుతోంది. హైదరాబాద్ నలువైపులా 5 పెద్ద ఆస్పత్రులు వస్తున్నాయి. **భూముల ధరలు ఏపీలోనే తగ్గాయి..** వచ్చే ఐదేళ్లలో పటాన్‌చెరు నుంచి హయత్‌నగర్ వరకు మెట్రో వస్తుంది. పటాన్‌చెరులో కాలనీలు బాగా పెరుగుతున్నాయి. ఇక్కడికి ఐటీ కంపెనీలు వచ్చేలా ప్రయత్నిస్తాం. రామసముద్రం చెరువును త్వరలోనే సుందరీకరిస్తాం. గతంలో ఏపీలో ఎకరం అమ్మితే తెలంగాణలో 10 ఎకరాలు కొనొచ్చని చంద్రబాబు అనేవారు. ఇప్పుడు భూముల ధరల విషయంలో ఏపీ, తెలంగాణలో పరిస్థితి తారుమారైంది.

తెలంగాణలో భూముల ధరలు బాగా పెరిగాయి. ఏపీలో తగ్గాయి. తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితి తారుమారైందని ఇటీవల చంద్రబాబే స్వయంగా చెప్పారు. మంచి ప్రభుత్వం, అభివృద్ధి పనులతో భూముల ధరలు పెరుగుతాయి" అని కేసీఆర్ తెలిపారు.

# త్యాగధనులను ఎప్పుడూ గుండెల్లో పెట్టుకుంటాం: కేటీఆర్



హైదరాబాద్: భారతదేశానికి దారిచూపే ఒక దీపస్తంభంగా తెలంగాణను నిలుపుతామని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున కొలువుదీరిన అమరుల స్మారకం.. జ్వలించే దీపం సాక్షిగా త్యాగధనులను ఎప్పుడూ గుండెల్లో పెట్టుకుంటామన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సేవలో పునరంకితం అవుతామన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన నేడు అమరుల సంస్మరణ దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీన్ని పురస్కరించుకొని కేటీఆర్ ట్వీట్ చేశారు.

"ప్రపంచ ప్రజాఉద్యమాల చరిత్రలోనే సమున్నతం.. ప్రజాస్వామిక పోరాటాలకు తలమానికం.. తెలంగాణ సాధనోద్యమం.. మన అమరుల ఆశయం.. కేవలం స్వపరిపాలన మాత్రమే కాదు... సుపరిపాలన ఫలాలను సమస్త ప్రజలకు అందించడం..దశాబ్దాలుగా పట్టిపీడించిన.. సకల దరిద్రాలను శాశ్వతంగా దూరంచేసి... తెలంగాణ సమాజాన్ని కష్టాల కడలి నుంచి గట్టెక్కించడం.. అమరుల ఆశయాలే స్ఫూర్తిగా... ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలే ఊపిరిగా.. తెలంగాణ ఉద్యమ నినాదాలే మైలురాళ్లుగా.. దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దే.. మహాయజ్ఞం మహోద్యమంగా సాగిందనడానికి తొమ్మిదేళ్ల ప్రగతి ప్రస్థానమే నిలువెత్తు నిదర్శనం. భారత స్వాతంత్ర్య పోరాటయోధుల కలలు 75 ఏళ్లు దాటినా నెరవేరని సందర్భమిది.. కానీ.. తొమ్మిదేళ్ల స్వల్పకాలంలోనే తెలంగాణ అమరుల ఆకాంక్షలు నెరవేర్చి వచ్చే వందేళ్లకు బలమైన పునాది వేసిన సంకల్పమే యావత్ దేశానికి.. తెలంగాణ నేర్పుతున్న పరిపాలనా పాఠం ప్రతిజ్ఞచేస్తున్నం... హైదరాబాద్ నడిబొడ్డున కొలువుదీరిన అమరుల స్మారకస్థూపం – జ్వలించే దీపం సాక్షిగా త్యాగధనులను ఎప్పుడూ మా గుండెల్లో పెట్టుకుంటాం నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల సేవలో పునరంకితం అవుతాం.. మాటిస్తున్నం... లక్ష్యం కోల్పోయిన భారత దేశానికి దారిచూపే ఒక దీపస్తంభంగా తెలంగాణను నిలుపుతాం జోహార్.. తెలంగాణ అమరవీరులకు.. జై తెలంగాణ.. జై భారత్" అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఎవరితో పొత్తు పెట్టుకోం.. ఒంటరిగానే వెళ్తాం



కరీంనగర్: తెలంగాణలో బీజేపీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోదని... ఒంటరిగా పోటీ చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ స్పష్టం చేశారు. "ఇంటింటికీ బీజేపీ" కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం జిల్లాలోని 57వ డివిజన్‌లో బండి సంజయ్ పర్యటించారు. 9 ఏళ్ల మోదీ పాలనను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ మేరకు నెరవేర్చారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ జిమ్మిక్కులు చేస్తున్నారన్నారు. "నువ్వు కట్టిన ఇళ్ళు ముడితే కూలిపోతున్నాయి" అని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే.. బీఆర్ఎస్‌కు వేసినట్లే అని అన్నారు. "నేను బీఆర్ఎస్ సపోర్ట్‌తో గెలిస్తే.. మరి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ ఎలా గెలిచారు" అంటూ ప్రశ్నించారు. పొన్నం ప్రభాకర్ కు అసలు డిపాజిట్ వచ్చిందా అని అడిగారు. కాంగ్రెస్ మునిగిపోయే నావా అని బండి సంజయ్ పేర్కొన్నారు.

**'ఇంటింటికీ బీజేపీ'...** మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు "ఇంటింటికీ బీజేపీ" కార్యక్రమానికి కమలం పార్టీ శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఒకేరోజు 35 లక్షల కుటుంబాలను బీజేపీ నేతలు, కార్యకర్తలు కలవనున్నారు. అధ్యక్షుడు బండి సంజయ్ మొదలు పోలింగ్ బూత్ అధ్యక్షుల వరకు ప్రతి ఒక్క కార్యకర్త "ఇంటింటికీ బీజేపీ" పేరుతో జనంలోకి వెళ్లనున్నారు. ఒక్కో కార్యకర్త తమ పరిధిలోని పోలింగ్ బూత్‌లో కనీసం వంద కుటుంబాల వద్దకు వెళ్లి నరేంద్రమోదీ 9 ఏళ్ల పాలనను వివరిస్తూ కరపత్రాల పంపిణీ చేయాలని నిర్ణయించారు. కరీంనగర్ లోని 57వ డివిజన్, 173వ పోలింగ్ బూత్‌లోని ప్రజలను బండి సంజయ్ కలవనున్నారు.

అంబర్‌పేట, నాంపల్లి, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల్లో మోదీ తొమ్మిదేళ్ళ పాలనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రజలను కలవనున్నారు. ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఇంటింటికీ కార్యక్రమంలో ఎంపీ లక్ష్మణ్ పాల్గొననున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు"ఇంటింటికీ బీజేపీ" కార్యక్రమం కొనసాగనుంది.

# అమరవీరుల త్యాగాలను మరువలేం : మంత్రి ఎర్రబెల్లి

దశాబ్ది ఉత్సవాల్లో చివరి రోజైన గురువారం తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హనుమకొండలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేశ్, పెద్ది సుదర్శన్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, సీపీ రంగనాథ్‌తో కలిసి అదాలత్ సెంటర్‌లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. తెలంగాణ గర్వించదగ్గ మహనీయులు కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో హనుమకొండ, వరంగల్ జిల్లాల అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎంతోమంది అమరవీరుల త్యాగాలతో ఏర్పడిందన్నారు. అసువులు బాసిన అమరవీరులను మనం మరచిపోలేమని, ఇప్పటికీ ఉద్యమ రోజులు గుర్తు వస్తే బాధగా అనిపిస్తుందన్నారు. తాము నష్టపోయిన తర్వాతి తరాలు తెలంగాణ రాష్ట్రంలో బాగుపడాలి అని వీరమరణం పొందారని, వారికి మనం ఏమి చేసినా తక్కువేనన్నారు.

కానీ, వారికి అన్ని విధాలా రాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి ఉద్యమ సారథి, నేటి సీఎం కేసీఆర్ అండగా నిలబడ్డారన్నారు. అమరవీరులను, అమరవీరుల కుటుంబాలను సీఎం కేసీఆర్ గుర్తించారని, తెలంగాణ అమరవీరుల పథకం 576 మందికి ఉద్యోగాలు కల్పించారన్నారు. వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారన్నారు. వారికి కష్టం వస్తే ప్రభుత్వం తరపున సహాయం చేస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల స్మృతికి ఘనంగా నివాళులు అర్పించేందుకు, అమరుల త్యాగాలను స్మరించేందుకు హైదరాబాద్‌లో మహాస్మృతి కేంద్రాన్ని, స్మృతివనాన్ని ఏర్పాటు చేయాలని కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు.



# హైదరాబాద్ అవుటర్ చుట్టూ లింకులు

హైదరాబాద్: మహానగరం అవుటర్ రింగ్ రోడ్డు దాటి నలుదిశలా విస్తరిస్తున్న దరిమిలా భవిష్యత్తులో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటికే కీలక ప్రాంతాల్లో పైవంతెనలు నిర్మించి ట్రాఫిక్‌కు ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటోంది. తాజాగా అవుటర్‌తో వివిధ ప్రాంతాలను మరింత అనుసంధానం చేసేందుకు సర్వీసు రోడ్ల విస్తరణ, ఇంటర్‌ఛేంజ్‌ల నిర్మాణంతోపాటు లింకు రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం కల్పిస్తోంది. 150 కిలోమీటర్ల పొడవున్న అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా 19 ఇంటర్‌ఛేంజ్‌లు ఉన్నాయి. కొత్తగా మరో మూడు ప్రాంతాల్లో నిర్మిస్తున్నారు. అవుటర్ చుట్టూ రెండు వైపులా దాదాపు 70 వేల ఎకరాలు అందుబాటులో ఉంది. ఈ రోడ్ల నిర్మాణంతో భారీ భూబ్యాంకు ఏర్పడనుంది. ఈ క్రమంలో తొలుత రద్దీ ప్రాంతాల్లో ఈ లింకు రోడ్ల నిర్మాణానికి హెచ్ఎండీఏ చర్యలు తీసుకుంటోంది. నియో పోలీస్ లేఅవుట్ నుంచి వాహనాలు ప్రధాన రహదారులకు వెళ్లేందుకు వీలుగా లింకు రోడ్లు ప్రతిపాదించారు. లేఅవుట్‌కు ఒక వైపు అవుటర్ రింగ్‌రోడ్డు, మరో వైపు మెహిదీపట్నం–శంకర్‌పల్లి ప్రధాన రహదారి ఉంది. దాంతో ఈ లేఅవుట్‌ను ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డుకు ఆరు ప్రాంతాల్లో, శంకర్‌పల్లి ప్రధాన రహదారికి నాలుగు ప్రాంతాల్లో అనుసంధానం చేయనున్నారు. ఇవేకాక ఈ లేఅవుట్ నుంచి నేరుగా అవుటర్‌రింగ్ రోడ్డుపైకి వెళ్లేందుకు ట్రంపెట్(ఒక రింగు లాంటి నిర్మాణం) చేపడుతున్నారు. ప్రస్తుతం ఈ పనులు 70 శాతం వరకు పూర్తవగా... భూవివాదం కారణంగా జాప్యం జరుగుతోంది. గచ్చిబౌలి, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ తదితర ప్రాంతాల్లో సర్వీసు రోడ్డు 4 వరుసలు విస్తరించేందుకు పనులు జరుగుతున్నాయి. శంషాబాద్, పెద్దఅంబర్‌పేట, ఘట్‌కేసర్, పటాన్‌చెరువు రోడ్ల వ్యవస్థను తీర్చిదిద్దాల్సి ఉంది. కోకాపేట వద్ద 529 ఎకరాల్లో అతి పెద్ద లేఅవుట్‌ను హెచ్ఎండీఏ సిద్ధం చేసింది. ఇప్పటికే ఇక్కడ కొన్ని సంస్థలు బహుళ అంతస్తుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టాయి. ఇలాంటి ప్రాంతాల అనుసంధానం కోసం 100 అడుగుల వెడల్పయిన లింకు రోడ్లకు ప్రాధాన్యం ఇస్తోంది.

# భట్టి విక్రమార్కతో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భేటీ



నకిరేకల్: సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కతో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భేటీ అయ్యారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో వీరిద్దరూ సమావేశమయ్యారు. వడదెబ్బ కారణంగా రెండురోజులుగా అస్వస్థతకు గురైన భట్టిని పొంగులేటి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇద్దరు నేతలు ఏకాంతంగా చర్చలు జరిపారు. త్వరలో పొంగులేటి కాంగ్రెస్‌లో చేరనున్నారనే ప్రచారం నేపథ్యంలో వీరిద్దరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. మరోవైపు ఖమ్మంలో భట్టి పాదయాత్ర ముగింపు సభ, పార్టీలో చేరికల అంశంపై నేతలిద్దరూ చర్చించినట్లు తెలుస్తోంది.

# ఇంటింటికీ భాజపా కార్యక్రమం.. సీనియర్ నేతలు ఈటల, కోమటిరెడ్డి దూరం



హైదరాబాద్: ఇంటింటికీ భాజపా కార్యక్రమానికి పార్టీ సీనియర్లు దూరంగా ఉన్నారు. పార్టీ కీలక నేతలైన ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇంటింటికీ భాజపా కార్యక్రమంలో పాల్గొనలేదు. ప్రధాని నరేంద్రమోదీ తొమ్మిదేళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొనకపోవడంపై పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది.

అధిష్ఠానం వైఖరిపట్ల ఆగ్రహంతో ఉన్న ఈ ఇద్దరు నేతలు గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాల్లో అంటి ముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈటలకు ప్రచార కమిటీ ఛైర్మన్ పదవి అంటూ జోరుగా ప్రచారం జరగడంపై ముఖ్యనేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈటలకు వ్యతిరేకంగా సమావేశమై అసలు పార్టీలో ఆ పదవే ఉండదని, జాతీయ నాయకత్వం రాష్ట్ర నేతలతో చర్చించాకే ప్రకటిస్తుంది తప్పితే లీక్‌లు ఇవ్వొద్దని స్పష్టం చేశారు. అప్పటి నుంచి ఈటల రాజేందర్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా మౌనంగా ఉన్నారు.

## అమరుల త్యాగం.. అజరామరం.. వారి స్ఫూర్తి.. ప్రజ్వలిత దీప్తి: మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్: తెలంగాణ ప్రగతిలో అమరుల త్యాగనిరతి ప్రకాశిస్తున్నదని మంత్రి హరీశ్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరులకు మంత్రి వినమ్రంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు తెలిపారు. అమరుల త్యాగం అజరామరమని, వారి స్ఫూర్తి ప్రజ్వలిత దీప్తి అని చెప్పారు. ఉద్యమ ధ్రువ తారలకు ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.

# ఇది ఖచ్చితంగా దశాబ్ది దగా నే..



హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నేతల అరెస్టులపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకుల అరెస్టులు అప్రజాస్వామికమన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... దశాబ్ది ఉత్సవాల పేరుతో కేసీఆర్ పార్టీ ప్రచారం చేసుకుంటూ ప్రజాధనాన్ని దుర్వినియాగం చేస్తున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇది ఖచ్చితంగా దశాబ్ది దగా నే అంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఒక హామీ అయినా పూర్తిగా అమలు చేసారా అని నిలదీశారు. కేసీఆర్ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసిన హామీలనే తాము ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలపై పోరాడే హక్కు ఉందన్నారు. ముందస్తు అరెస్టులు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి ఉద్యమాన్ని ఆపలేరన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కాగా.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దశాబ్ది దగా పేరుతో కార్యక్రమాలు చేపట్టింది. ఈక్రమంలో అప్రమత్తమైన పోలీసులు కాంగ్రెస్ నేతలను నిరసనలు చేపట్టకుండా అడ్డుకుంటున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేస్తున్నారు. కార్యక్రమాలకు హాజరవ్వకుండా కాంగ్రెస్ నాయకులను గృహనిర్బంధం చేస్తున్నారు. అటు సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌లకు తరలిస్తున్నారు.

# తెలంగాణ వ్యాప్తంగా 20 ప్రాంతాల్లో కొనసాగుతున్న ఈడీ సోదాలు




హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా 20 ప్రాంతాల్లో ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. మెడికల్ కళాశాలలపై ఈడీ సోదాలు ఇంకా జరుగుతున్నాయి. పీజీ మెడికల్ సీట్లు అక్రమంగా బ్లాక్ చేశారన్న అభియోగంపై ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. కాళోజీ యూనివర్సిటీ ఫిర్యాదు మేరకు గతేడాది ఏప్రిల్‌లో వరంగల్‌లో కేసు నమోదు అయ్యింది. వరంగల్ పోలీసుల కేసు ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ దర్యాప్తు చేస్తోంది. రాష్ట్రంలో పది ప్రైవేట్ మెడికల్ కాలేజీలు 45 సీట్లు బ్లాక్ చేసి తర్వాత అమ్ముకున్నారని అభియోగాలు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో రాష్ట్రంలోని తొమ్మిది ప్రైవేట్ మెడికల్ కాలేజీలు, కార్యాలయాల్లో ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. 20 ప్రత్యేక బృందాలతో సోదాలు నిర్వహిస్తున్నారు. మేడ్చల్, మహబూబ్ నగర్, కరీంనగర్, నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డిలలో ఈడీ సోదాలు చేపట్టింది. ఓవైసీ హాస్పటల్‌లో సోదాలు జరుగుతున్నాయి. అలాగే పలు మెడికల్ కాలేజీలలో సోదాలు ముగియగా.. మరికొన్ని చోట్ల రెండవ రోజు ఈడీ దాడులు కొనసాగుతున్నాయి.

Printed, Published and owned by VISHWANATH V, Printed at Ratan Graphics D.No. 2-3-703/7, Ameerpet, Hyderabad - 500013 Telangana State and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State. Editor : V. VISHWANATH, M.A. Journalism
Rni Title Code No. TELTEL02115, Phone No. 8977598262, Email Id : garudavartha@gmail.com